07-06Pg1exHMNWJQE:Layout 1 6/7/23 12:24 AM Page 1


ఆదివారం
నీతి నెలకోల్పుపై విలువ్యల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

7-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 127, పేజీలు : 10+6 వెల : 6.50


**సచిన్ పైలట్ కొత్తపార్టీకి సిద్ధం?**

**ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ స్థావరాలపై ఎన్ఐఎ దాడులు**

13లో



సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ నుంచి అవార్డు అందుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

### అత్యున్నత 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ది చైన్ ఆఫ్‌ది ఎల్లోస్టార్'ను ప్రదానం చేసిన ఆ దేశ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్

**పరామరిబో,జూన్ 6:** మూడురోజులపర్యటనకుగాను సూరినేమ్ దేశంలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించారు. ఆదేశ అత్యుతన్న పురస్కారం 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్‌ది చెయిన్ ఆఫ్‌ది ఎల్లో స్టార్' పురస్కారం ప్రకటించారు. రాష్ట్రపతి ముర్ము ఈ అవార్డు తనకు లభించడం తనకు లభించిన గొప్ప గౌరవమని, సురినామ్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం కేవలం నాకు మాత్రమే కాదని భారత్‌లోని 140 కోట్ల ప్రజలకు లభించిన గౌరవమని ఆమె అన్నారు. భారతీయ సునినామీలకు ఈ అవార్డును అంకితంచేస్తున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య ఉన్నతస్థాయి సంబంధాలు నెలకొల్పేందుకు ఈ వర్గం పౌరులు విశేష కృషి ≫2

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'



మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్. చిత్రంలో మంత్రులు అంబటి,వేణుగోపాలకృష్ణ తదితరులు

### పోలవరం సత్వరపూర్తికి చర్యలు
### ప్రాజెక్టు తొలిదశ నిధుల విడుదలకు కేంద్రం అంగీకారం
### 48 గేట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు
### నిర్వాసితుల తరలింపునకు చర్యలు
### ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్

**పోలవరం, జూన్ 6 ప్రభాతవార్త:** దెబ్బతిన్న డయాఫ్రం వాల్ త్వరతగతిన పూర్తిచేయడం వలన మెయిన్ డ్యాం పనులు చురుగ్గా కొనసాగించడానికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పోలవరం భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ఉదయం 10.30గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అక్కడ నుండి స్పిల్ వే, స్పిల్ ఛానల్,ఎగువ, దిగువ కాపర్ డ్యాం, ఢయాఫ్రమ్ వాల్‌కు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కార్యలయంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్ని పూర్తిస్థాయిలో రాబట్టుకోవడంతో పాటు వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సీజన్లో డయాఫ్రమ్ వాల్ పనులు డిసెంబర్ నాటికి పూర్తి చెయ్యడానికి కార్యాచరణతో ముందుకు వెళ్లామని ముఖ్యమంత్రికి చెప్పారు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని అధికారులు అయనకు తెలిపారు. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ఆర్థిక శాఖమెమోరాండం కేంద్రజలవనురులశాఖ వెల్లడించిందని చెప్పారు. ముఖ్యమంత్రి కేద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా సంప్రదింపులు చర్చలు జరపడంవలన ఇది సాధ్యమైందన్నారు. గైడ్‌వాల్‌లో చిన్న సమస్యను విపత్తుమాదిరిగా చూపిస్తున్నారని, ప్రాజెక్టులో ఇలాంటివి సహజంగా వస్తాయన్నారు. వాటిని గమనించుకుంటూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు సాగుతాం అన్నారు. ప్రాజెక్టులో ఇలాంటి ఒక చిన్న సమస్యను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా మన రాష్ట్రంలో ఉందన్నారు. ఎర్త్‌కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణానికి కీలకమైన డయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతింది. దీని వల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదా, దీని వల్ల 2000 వేల కోట్లు ఖర్చు అవ్వడంలేదా ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌వే కాంక్రీట్ పూర్తి, 48 గేట్లు పూర్తి స్థాయిలో పెట్టారు. రివర్ సూయిజ్ గేట్లు ఎగువ, దిగువ కాపర్ డ్యాం, పవర్ హౌస్‌లో సొరంగాలు తవ్వకం, ఆప్రోచ్ ఛానల్ దాదాపు పూర్తి, ఈసీ ఆర్‌ఎఫ్ డ్యాంలో దెబ్బతిన్న గ్యాప్ 1 ప్రాంతంలో ఇసుక నింపు కార్యక్రమం పూర్తి, ఆప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్, ఈసీ ఆర్ ఎఫ్ గ్యాప్ 2 ప్రాంతంలో ఇసుక రవణా పూర్తిగా జరిగాయని తెలిపారు. నిర్వాసిత కుటుంబాల్లో 1258 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు సీఎంకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్వాసిత కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో సామాజిక సౌకర్యాల ≫2

# సంక్షేమం అందరి సొంతం

### ఆయా పథకాల అమలుపై కలెక్టర్లు, ఆర్డీఓల పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్లు. ఆర్డీవోలు. తహసీల్దార్, గ్రామ సచివాలయ సిబ్బంది కచ్చితంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. క్షేత్రస్దాయిలో పథకాలు లబ్దిదారులకు అందుతున్నది, లేదనే అంశంపై ఎప్పటికప్పుడు తనకు నివేదికలు ఉండాలంటున్నారు. పథకాలు ప్రయోజనం ఎంత వరకు లబ్దిదారులకు లభిస్తోందనే దానిపై సమాచారం అందివ్వాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులతో సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారు. అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. కేంద్రం నుంచి వచ్చిన డబ్బుకన్నా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి అధికంగా ఖర్చు చేసామన్నారు. నిధులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైన కుడా దృష్టి పెడుతున్నామన్నారు. కలెక్టర్లు ఈ పనులపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు. సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలుచేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. గ్రామ సచివాలయాలు రైతుభరోసా కేంద్రాలు, విలేజీ క్లి నిక్కులు, బీఎంసీయూలు, డిజిటల్ లైబ్రరీలు పనులు చురుగ్గా సాగాలన్నారు. ఈ నిరా ్మణ పనులు ఉపాధి హామీ పరిధిలో జరగాలన్నారు. గత ప్రభుత్వం ఉపాధి పథకం పరిధిలో బిల్లులు బకాయిలు పెట్టిందన్నారు. వాటిని మన ప్రభుత్వం ఇవాల్సి వస్తోందన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత ్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ. క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర ్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్దితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్దను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు, రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్ల ్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్దాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాధమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. థర్డ్‌వేవ్ వచ్చినా రాకున్నా వస్తుందనుకునే మందులను ముందే తెచ్చుకోవాలన్నారు. అప్పటికప్పుడు మందులు కావాలంటే దొరకవన్నారు. ముందుగానే కావాల్సిన నాణ్యమైన మందులను తెచ్చుకోవాలన్నారు. డాక్టర్లను గుర్తించాలన్నారు, అవసరమైతే వారిని రిక్రూట్ చేయించాలన్నారు. జిల్లా కలెక్టర్లు, సంబంధిత జాయింట్ కలెక్టర్లు పూర్తి స్దాయిలో పర్యవేక్షణను కలిగివుండాలన్నారు. ఇవన్నీ సక్రమంగా చేసుకుని ముందుకు వెళ్ళే ్త, మనం ఎలాంటి పరిస్దితులు వచ్చినా ఎదుర్కో గలమన్నారు. అందుకు సన్నద్ధంగా ఉంటామనే దీమా, ఆత్మవిశ్వాసంతో ఉండాలనా ్నరు. పిల్ల లకు వైద్యం అందించాల్సిన ఆస్పత్రులను ముందుగానే ఎంపానల్ కోసం గుర్తించాల న్నారు. ప్రైవేటు టీచింగ్ ఆస్పత్రులకు కుడా థర్డ్‌వేవ్‌పై సమాచారం ఇచ్చి సన ్నద్ధం చేయా లన్నారు. ఆస్పత్రుల వారిగా ఏర్పాటు చేయ దలిచిన ఆక్సీజన జనరేషన్ ప్లాంట్లుపై కుడా దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. వీటికి సంబంధించి జరుగుతున్న పనులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు. ప్రతి నెల చివరి శుక్ర, శనివారాలు ≫2



నుజ్జు నుజ్జు అయిన తుఫాన్ వ్యాను

## కర్ణాటకలో ఘోర ప్రమాదం

### ఐదుగురు నంద్యాల వాసుల దుర్మరణం

**వెలుగోడు,జూన్ 6,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వాసులు అయిదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 13 మందికి తీవ్రగాయాలు కాగా అందులో ఇద్దరి పరిస్థితి విష మంగా ఉంది. నంద్యాల జిల్లా వెలుగోడు, బండిఆత్మకూరు మండలాలకు చెందిన రెండు కుటుంబాల వారు కర్ణాటక రాష్ట్రంలోని కలుబుగిరి దర్గాలో జరిగే ఉరుసుకు సోమవారం సాయంత్రం తుఫాన్‌జీపులో బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున నిలబడి ఉన్న లారీని ఢీకొనడడంతో జీపులో ఉన్న మునీం (40), న్యాయమతున్(40), రమిజాబీ ≫2

## ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

### రైలు ప్రమాదం వెనుక కుట్ర కోణంపై దర్యాప్తు



ఒడిశాలోని బాలాసోర్ ప్రాంతంలో జరిగిన ప్రమాద ఘటన దృశ్యం(ఫైల్)

**భువనేశ్వర్, జూన్ 6:** యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ మొదలుపెట్టింది. మంగళవారం ఉదయం 10 మంది సిబిఐ అధికారుల బృందం బాలాసోర్‌లోని ప్రమాదస్థలికి చేరుకుంది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాలను సిబిఐ పరిశీలించింది. రైలు దుర్ఘటనపై ఒడిశా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు వ్యక్తమైన విషయం విదితమే. రైళ్లు సురక్షితంగా నడవడంలో అత్యంత కీలకమైన 'ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ'లో మార్పులు చేయడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. అయితే ఇది ఉద్దేశపూర్వకమేనా? ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. విధ్వంసక చర్యకు పాల్పడేందుకే కొందరు వ్యక్తులు ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పు చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఎవరో వ్యవస్థలో జోక్యం చేసుకోనిదే మెయిన్‌లైన్‌కు ఖాయం ≫2

## పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

### వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గద్దె దించుతాం: నాదెండ్ల



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ పార్టీ కనుమరుగు కావడం తథ్యమని జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారాహిపై యాత్ర ప్రారంభిస్తున్నారంటేనే వైకాంగ్రెస్ నేతల్లో కలవరం ప్రారంభమైందన్నారు. డబ్బుల కోసం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగి ్గంచారని ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లా ్లడుతూ పవన్ కల్యాణ్ వారాహి యాత్రను జూన్14వ తేదిన కత్తిపూడి జంక్షన్ నుంచి ప్రారంభిస్తా ్తరని స్పష్టం చేసారు. అన్నవరం సత్యదేవుని సన్నిదిలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పత్తిపాడు నుంచి పర్యటన మొదలుపెడతామని చెప్పారు. ఇప్పటికే తాము కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించామన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ అన్ని వర్గాల ప్రజలను కలిసేలా ప్రణాళిక రచించినటు ్లవెల్లడించారు. ఒక్కో నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పవన్ వారాహి యాత్ర కొనసాగనుందన్నారు. ప్రతి రోజు ఉదయం బస చేసిన ప్రాంతంలో స్దానిక సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. వీటి పరిష్కా రానికి అక్కడి నుంచే ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తారన్నారు. ప్రతి నియోజకవర్గంలోను జనవాణి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో రెండు వేలు అర్జీలను తాము అధికా రులకు పంపామన్నారు. మేధావి వర్గంతో సమా వేశాలు ఉంటాయన్నారు. ఈ యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్, వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను, ప్రజలకు జరిగిన నష్టాలను తెలియచేస్తారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు జగనన్న పాపం పథకంగా మారిందని ఆరోపించారు. కేంద్రం రూ.17,140 కోట్లు నిధులను ఎత్తుతగ్గింపు ప్రతిపాదికన మాత్రమే విడుదల చేసిందని తెలిపారు. సీఎం జగన్ ఇప్పుడే హడావిడిగా పోలవరం పర్యటనకు ఎందుకు వెళ్తున్నారో చెప్పాలనే డిమాండ్ చే సారు. 14 వేల మంది నిర్వాసితులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రిటైనింగ్ వాల్ డ్యామేజీకి కారణం ఏమిటని అన్నారు. అవినీతా, నాణ్యతాలోపమా? అని నాదెం ≫2

## నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

### బెజవాడలో ఆందోళన చేపట్టిన విద్యార్థినులు
### కేసు నమోదు చేసిన టు టౌన్ పోలీసులు

**విజయవాడ క్రైం,జూన్ 6,ప్రభాతవార్త:** కళాశాల ప్రిన్సిపాల్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ నర్సింగ్ విద్యార్థినులు తమకుఎన్యాయం చేయాలని డిమాండుతో రోడ్డుపై బైఠాయించారు. నిందితునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీంతో టు టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారి నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ అండ్ అలైడ్ హెల్త్ సైన్సెన్ ≫2

## 'నైరుతి' మరింత జాప్యం

### 15 తర్వాతే రుతు పవనాల రాక

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక మరింత జాప్యం కానుంది. వాతావరణ మార్పుల కారణంగా జూన్ మొదటి వారం అయినా రుతుపవనాలు ఇంత వరకూ కేరళను తాక లేదు. అండమాన్ సమీపంలోనే సముద్రంపై నిలకడగా నిలిచిపోయాయి. అండమాన్ నికోబార్ దీవులను దాటి ప్రస్తుతం బంగాళాఖాతంలో కొంత మేర ముందుకు వచ్చిన నైరుతి రుతుపవాలు అక్కడే ఆగిపోయాయి. అరేబియా సముద్రంలో లక్షల దీవులను తాకిన అవి ముందుకు జరగడం లేదు. గత సంవత్సరం జూన్ 1వ తేదీన కేరళను తాకి వర్షాలు మొదలైనా ఈ ఏడాది ఆ తేదీకి కనీసం శ్రీలంకను కూడా దాటలేదని చెబుతుననఖనరు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం అవుతోందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరో మూడు రోజుల తర్వాతే కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో తెలంగాణలోకి ఈ నెల 15వ తేదీ తర్వాతే నైరుతి పలుకరించనుందని, అప్పటి వరకూ వర్షాలు పడే అవకాశాలు కన్పించడం లేదని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా రుతుపవనాల ఆలస్యంతో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సంవత్సరం వానాకాలంలో వర్షపాతం 5 శాతం వరకూ తగ్గే అవవకాశాలు కన్పిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల మదగమనానికి ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని అంచనా వేస్తోంది. పసిఫిక్ మహాసముద్రంలోని పెరు, ఈక్వెడార్‌ల సముద్ర జలాలు సాధారనం కన్నా 7 డిగ్రీలు అదనంగా వేడెక్కి వీచే గాలుల్లో ఒత్తిడి అత్యధికమైందని తెలిపింది. దీని ప్రభావం భారత్ సమీపసముద్రజలాలపైనా పడుతోందని ≫2

## రాష్ట్ర ప్రభుత్వానికి మరో రూ.3 వేల కోట్ల అప్పు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో సారి అప్పును తీసుకుని వచ్చింది. తాజాగా రూ.3వేల కోట్లు రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఈ మొత్తాన్ని వచ్చే 20 యేళ్ళ పాటు వివిధ వడ్డీ శాతాలతో చెల్లించనుంది. ఎఫ్‌బిఆర్‌బీఎం పరిమితిలో కేవలం 65 రోజుల వ్యవధిలోనే రూ.18,500కోట్లునే ఏపీ ప్రభుత్వం అప్పుగా తీసుకోవడం గమనించదగిన అంశంగా గుర్తించాలి. ప్రభుత్వం తాజాగా తీసుకుని వచ్చిన రూ.3వేల కోట్లతో రూ.1000 కోట్లును 14 సంవత్సరాలకు 7.36శాతం వడ్డీతో, మరో రూ.500కోట్లను 19 సంవత్సరాలకు 7.33 శాతం వడ్డీతో చెల్లించనున్నది. మరో వైపు రాష్ట్రంలో నేటికి ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు పూర్తి స్దాయిలో పడని పరిస్దితి. ఈ రూ.3వేల కోట్లు ఖజనాలో జమ అయితే పూర్తి స్దాయిలో వేతనాలు, పెన్షన్లు చెల్లించే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇటీవల రెవెన్యూలోటు బకాయిలను రూ.10వేల కోట్లు కేటాయించింది. ఈ విషయంలో సిఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అమిత్‌షాలను కలుసుకుని, నిధుల విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## 'ఆదిపురుష్' ప్రిరిలీజ్‌లో గందరగోళం

3లో



మంగళవారం పోలవరం ప్రాజెక్టు వద్ద ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సిఎం జగన్

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'

≫ న్నీ కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్వాసితులను తరలించాలని తగిన చర్యలు తీసుకోవాలని అదికారులకు ఆదేశాలిచ్చారు. పోలవరం మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. పోలవరంలో మంచి బ్రిడ్జిని నిర్మించాలన్నారు. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హోటళ్లను ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జలవనురులశాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మూరి నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, ఆళ్లనాని, తలారి వెంకట్రావు, రాకడా ఎలిజా, నాగులపల్లి ధనలక్ష్మి, వాసుదేవరావు, కోటగిరి శ్రీధర్, మర్గాని భరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

≫ చేసారన్నారు. సురినామ్ దేశానికి భారత్ ఓవర్సీస్ సిటిజెన్‌షిప్ ఆఫ్ ఇండియా అర్హత నిబంధనలను సడలించిందని, ఒసిఐ కార్డును నాల్గవతరం నుంచి ఆరో తరం వరకూ కార్డును పొందేవిధంగా పొడిగించిందని రాష్ట్రపతి అన్నారు. సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ సంతోఖిని కలిసి చర్చలు జరిపారు. రెండువైపులా ప్రతినిధిబృందం చర్చలు కూడా నడిచాయి. భారత్ సురినేమ్ దేశాలమధ్య భావసారూప్యత ఎక్కువ ఉందని, ఈదేశ పర్యటన తాను స్వస్థలంలో ఉన్నట్లుగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈసందర్భంగా సురినామ్ ప్రధాని చంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాలేఉన్న సురినామ్‌లో రాష్ట్రపతి పర్యటనను వేడుకగా నిర్వహించుకుంటున్నామన్నారు. రెండుదేశాలమధ్య ఒకే తరహా సంస్కృతి సాంప్రదాయాలుండటమే ఇందుకు కారణమని సంతోఖి చెప్పారు.

# ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

≫ చేసిన రూటును లాప్ లైనుకు మార్చడం సాధ్యంకాదని రైల్వే అధికారి ఒకరు తేల్చి చెప్పారు. అం దుకే సిబిఐ దర్యాప్తునకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. సిబిఐ దర్యాప్తు తర్వాతే అసలు వాస్తవాలు బయటకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 278కి పెరిగినట్లు ఒడిశా ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో సగానికి పైగా మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించగా, ఇంకా 101 మృతదేహాలు ఎవరివనేది తెలియరాలేదు. ఈ మృతదేహాలను గుర్తించేందుకు వారి బంధువులెవరూ రావట్లేదు. దీంతో మృతదేహాలను భద్రపరచడం అధికారులకు, ఆసుపత్రి వర్గాలకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించేందుకు ఒడిశా ప్రభుత్వంతో కలిసి భారతీయ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మృతుల ఫొటోలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ వెబ్‌సైట్‌ల ద్వారా తమ వారి ఆచూకీ గుర్తించవచ్చని భారతీయ రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# సంక్షేమం అందరి సొంతం

≫ సిటిజన్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరుగుతుందన్నారు, అధికారులు క్షేత్ర స్ధాయి పర్యటన విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు పేదల ఇళ్ళ నిరా ్మణ పురోగతితో సహా ఆయా పథకాలకు సంబంధించి గత నివేదికలతో ఆయన తాజా నివేదికలను బేరీజు వేస్తున్నారు. పనులు వేగవంతంగా జరగాలని ఆదేశిస్తున్నారు, ఇళ్ళకోసం, నివేశన స్ధలాల కోసం దాఖలయ్యే ప్రతి అర్జీని పరిష్కరించేందుకు అధికారులు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించే క్రమంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. గ్రామసచివాలయ వ్యవస్ధ మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్ధాయి పరిస్ధితులపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఇళ్ళ నిర్మాణం వేగవంగా జరిపించాలన్నారు. ఇప్పటికి బిలో బేస్‌మెంట్ లెవల్ ఇళ్ళను ఆ పై స్ధాయికి తీసుకుని వచ్చే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారానికి ఒక పర్యాయం ఇళ్ళ నిర్మాణంపై సమీక్ష చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్ధాయి పర్యటనలు చేస్తే_నే అక్కడ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు., దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో్ వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ ్ళ కేటాయిస్తామన్నారు. ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్ధలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు. ఎంఐజీ-2లో 200గజాలు, ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్లు ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. ఇళ్ళ స్ధలాల కేటాయింపు, ఇళ్ళ నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. నాడు, నేడు పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు..

# 'నైరుతి' మరింత జాప్యం

≫ పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా భారత దేశంలోకి రుతుపవనాలు నిర్ణీత తేదీల్లో జూన్ తొలి వారంలోనే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో రుతుపవనాలు విస్తరణతో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుంటాయి. అయితే ఈ ఏడాది రెండు రాష్ట్రాల్లో ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాల పరిస్థితి ఈ ఏడాది సమస్యాత్మకం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

తెలంగాణలో జూన్ మొదటి వారంలో ఇలా వడగాలులు వీయడం అత్యంత అరుదని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వానాకాలం ఒకింత జాప్యం అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని అంచనా వేసింది.



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన జర్మన్ మంత్రి బోరిస్ పిస్టోరియస్

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

≫ ఉంది. సదరు కళాశాలకు వైఎస్ఆర్ జిల్లా బద్వేలుకు చెందిన బసిరెడ్డి రవీంద్రరెడ్డి ప్రిన్సిపాల్-చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో భద్రాచలం, తిరువూరు, విస్సన్నపేట, నూజివీడుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 80కి పైగా విద్యార్థినులు నర్సింగ్ కోర్సు చదువుకుంటున్నారు. వీరంతా అక్కడే హాస్టల్ ఉంటూ చదవుకుంటున్నారు. వీరిలో ఫస్ట్ ఇయర్ చదివే పలువురు విద్యార్థినులు ప్రిన్సిపాల్‌పై లైంగిక ఆరోపణలు చేస్తూ నిరసన తెలియచేశారు. రవీంద్రరెడ్డి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ఈ ఆందోళనకు పిఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ నాయకులు మద్దతు తెలుపుతూ ఆందోళనలో పాల్గొనడంతో వాతావరణం వేడెక్కింది. నిందితునిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాత్రి 11 గంటల సమయంలో క్లాసులు ఉన్నాయని ప్రిన్సిపాల్ తమను పిల్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తమను అసభ్యకరంగా మాట్లాడటమే కాక, తమ శరీర అవయాలను తాకుతున్నాడని ఆరోపించారు. తాము అనారోగ్యానికి గురైనా తమ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైనా కూడా వారితో మాట్లాడే అవకాశం ఇచ్చేవాడు కాదని వాపోయారు. ఫిర్యాదు తీసుకున్న టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబు ఇంటి జప్తు కేసు 16కు వాయిదా

**విజయవాడ, జూన్6, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నేత చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు అంశంలో ఏపీసీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 16వ తేదీకి ఏసీబీ వాయిదా వేసింది. ఈ కేసులో జప్తుకు అనుమతినిస్తూ ఈ దశలో నిర్ణయం తీసుకోలేమని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. అటాచ్‌మెంట్‌కు అనుమతించాలంటే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా, లేదా అనే విషయాన్ని అందుకోసం అభ్యర్థించిన అధికారిని విచారించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. మే18న నోటీసు జారీ చేసినందున లింగమనేని రమేష్‌కు కేసు దస్త్రాలు ఇవ్వాలని సీఐడీని ఏసీబీ కోర్టు ఆదేశించింది. కేసు తదపరి విచారణ ఈ నెల 16కి వాయిదా పడింది, అటాచ్‌మెంట్ వ్యవహారంలో విచారణ జరిపే అధికారి ఏసీబీ కోర్టుకు ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. నిజానికి ఈ కేసులో కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని భావించారు. కేసులో వాద, ప్రతివాదనల అనంతరం కోర్టు ఇందుకు సంబంధించ జప్తు కోసం పిటిషన్ చేసిన అధికారిని తాము విచారించాల్సిన అవసరముందని స్పష్టతను ఇచ్చారు.

# పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

≫ డ్ల అడిగారు. ఎట్టిపరిస్థితుల్లో తమ పార్టీ విపక్షాల నడుమ ఐక్య తను కుదుర్చి, వచ్చే ఎన్నికల్లో పొత్తులతో కలసి పోటీకి సిద్దం చేస్తుందన్నారు. జగన్‌ను సీఎంను గద్దె నుంచి దించుతామన్నారు.

# కర్ణాటకలో ఘోర ప్రమాదం

≫ (50), ముద్దత్‌షీర్(12), సుమ్మియా (13) అక్కడికక్కడే మృతి చెందారు. సోహెల్, అనాస్, అనీఫాల పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా వైద్యులు తెలిపారు. మరో 15మందికి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు నిర్వహిసు_న్నారు. వెలుగోడు, బండి ఆత్మకూరు గ్రామాలలో మృతుల కుటుంబాలు బాధలు వర్ణణాతీతం. సంఘటన ప్రాంతంలో సైదాపూర్ పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు,

## వారం - వర్జ్యం

7-6-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి

చవితి రా.01-18; ఉత్తరాషాఢ రా.12-30

వర్జ్యం ఉ.09-31 ల 11-00

తిరిగి వర్జ్యం తె.04-13 ల

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కన్య:** అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ధార్మిక చింతన అలవడుతుంది.

**మీనం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/06/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
| 1st Prize Rs.100000/- 259195 | 1st Prize Rs.100000/- 279567 |
| 2nd Prize Rs.7000/- 17117 | 2nd Prize Rs.7000/- 12507 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06058 18144 26338 29540 43625 | 03095 05348 13649 25004 30224 |
| 46306 54259 59867 77106 97288 | 50005 57724 61465 86484 98198 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0016 0194 1547 2564 5195 5927 6496 | 0188 0191 0939 1739 2113 3712 4966 |
| 6626 7695 7949 | 6212 6524 9031 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1392 1826 2778 5881 6030 6429 6843 | 0134 1143 2359 2450 2988 4378 4474 |
| 7400 8786 9201 | 5080 6019 6070 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1876 2772 4414 6367 7738 9001 | 0048 2000 3562 4817 6386 7523 9174 |
| 0064 1883 3033 4461 6406 7853 9021 | 0182 2342 3673 4831 6478 7737 9209 |
| 0115 1917 3148 4822 6460 7974 9273 | 0226 2437 3742 4852 6553 7828 9249 |
| 0272 1935 3266 5090 6467 7994 9364 | 0251 2448 3977 5109 6608 7922 9259 |
| 0434 2055 3283 5166 6516 8108 9718 | 0462 2456 4108 5210 6698 7992 9264 |
| 0483 2078 3311 5308 6654 8171 9791 | 0745 2527 4124 5312 7011 8047 9563 |
| 0671 2214 3435 5580 6709 8252 9833 | 0762 2722 4192 5365 7013 8086 9600 |
| 1215 2222 3599 5607 7019 8267 9836 | 1118 2763 4210 5440 7018 8173 9690 |
| 1277 2245 3642 5671 7034 8288 9848 | 1198 2791 4256 5560 7069 8347 9800 |
| 1432 2287 3648 5752 7056 8320 9937 | 1359 2792 4278 5610 7097 8455 9912 |
| 1473 2318 3749 5754 7186 8388 | 1381 3175 4375 5671 7102 8584 |
| 1523 2341 3772 5936 7334 8489 | 1464 3224 4449 5775 7143 8745 |
| 1636 2533 3942 6128 7382 8703 | 1530 3251 4484 5811 7224 8817 |
| 1744 2622 3953 6174 7562 8743 | 1752 3469 4498 6020 7245 8898 |
| 1782 2651 4256 6213 7609 8773 | 1999 3540 4549 6044 7471 8982 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:06/06/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
| 1st Prize Rs.100000/- 697548 | 1st Prize Rs.100000/- 788411 |
| 2nd Prize Rs.7000/- 30752 | 2nd Prize Rs.7000/- 02153 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03070 07368 22302 31747 32836 | 20664 26836 34285 43414 57809 |
| 60447 62246 70653 73354 92568 | 62727 70734 72245 86133 92746 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0478 3338 5130 5336 5393 5731 8021 | 2123 2175 2773 3033 4161 4988 7340 |
| 8270 8291 9289 | 7520 7810 7875 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0629 3501 3571 4142 4806 6186 6613 | 0982 2428 2616 2766 4606 6402 7501 |
| 7722 8332 8560 | 7571 7913 8564 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1603 3063 4123 5266 7225 8948 | 0030 1408 2539 3890 6021 7841 9636 |
| 0152 1718 3077 4131 5637 7306 8961 | 0210 1452 2585 4003 6025 7898 9642 |
| 0188 1752 3225 4229 5968 7577 9336 | 0245 1699 2593 4147 6107 8296 9706 |
| 0215 2274 3234 4246 5969 7623 9442 | 0344 1755 2803 4248 6248 8360 9717 |
| 0262 2276 3259 4300 6045 7893 9570 | 0570 1801 2833 4280 6349 8409 9778 |
| 0319 2330 3282 4340 6222 7896 9600 | 0598 1869 2876 4413 6573 8559 9930 |
| 0387 2413 3469 4567 6238 7929 9635 | 0603 1911 2898 4466 6613 8569 9962 |
| 0621 2453 3814 4596 6618 7947 9651 | 0689 2107 2927 4471 6651 8585 9979 |
| 0788 2622 3825 4710 6622 7999 9809 | 0752 2190 3125 4670 6668 8633 9994 |
| 0846 2708 3845 4847 6828 8541 9980 | 0785 2191 3324 4919 7061 8683 9996 |
| 1046 2758 3897 5031 6860 8634 | 0804 2257 3404 5010 7165 8990 |
| 1103 2811 3923 5061 6956 8799 | 0870 2374 3524 5093 7223 9109 |
| 1354 2987 3993 5092 7196 8818 | 0970 2500 3653 5227 7506 9386 |
| 1361 3018 3994 5170 7203 8841 | 1093 2503 3690 5359 7662 9511 |
| 1375 3021 4018 5181 7214 8919 | 1191 2521 3884 5759 7791 9607 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/06/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
| 1st Prize Rs.100000/- 359182 | 1st Prize Rs.50000/- 175826 |
| 2nd Prize Rs.7000/- 90456 | 2nd Prize Rs.7000/- 39741 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11159 13631 30931 33521 56060 | 04000 12332 28463 33538 40420 |
| 75698 77774 77835 92508 93357 | 48146 54393 55729 95719 96830 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0266 1048 2768 3305 6796 7759 7830 | 0350 1042 1938 4508 4753 5076 6181 |
| 7983 9248 9943 | 6561 7269 9200 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0798 3289 4159 4920 5773 6216 6218 | 2781 3045 4455 4607 5179 5364 6674 |
| 6419 8903 9114 | 6973 7730 7742 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1497 2805 4246 5691 7065 8892 | 0094 1937 2946 5079 6149 7088 8919 |
| 0215 1519 2885 4422 5693 7129 9075 | 0106 1939 3294 5143 6154 7259 8934 |
| 0277 1597 2970 4443 5708 7202 9103 | 0189 2000 3403 5189 6169 7328 8946 |
| 0286 1673 3002 4738 5761 7308 9265 | 0304 2084 3521 5393 6217 7359 9090 |
| 0322 1952 3010 4757 6285 7442 9626 | 0400 2113 3671 5470 6242 7539 9181 |
| 0335 1990 3251 4832 6387 7445 9654 | 0447 2175 3794 5493 6322 7626 9241 |
| 0487 1999 3257 5051 6440 7453 9735 | 0768 2321 3854 5695 6386 7709 9602 |
| 0714 2119 3312 5252 6470 7527 9852 | 0898 2385 3996 5709 6469 7934 9679 |
| 0849 2149 3391 5301 6563 7741 9907 | 0983 2406 4061 5748 6474 7981 9737 |
| 0964 2187 3490 5392 6590 8273 9995 | 1443 2468 4509 5841 6642 8003 9838 |
| 0979 2198 3786 5397 6832 8576 | 1579 2607 4544 5846 6800 8234 |
| 1019 2213 3866 5399 6849 8589 | 1594 2619 4557 5924 6805 8298 |
| 1110 2224 4040 5485 6887 8690 | 1743 2623 4576 5931 6999 8472 |
| 1214 2647 4190 5581 6951 8709 | 1889 2719 4651 5993 7043 8674 |
| 1349 2665 4193 5587 6974 8746 | 1933 2735 4939 6111 7047 8682 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/06/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
| 1st Prize Rs.50000/- 431411 | 1st Prize Rs.50000/- 985137 |
| 2nd Prize Rs.7000/- 91370 | 2nd Prize Rs.7000/- 72222 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03045 04303 18518 27948 28150 | 09580 43941 67185 68124 73146 |
| 56984 61156 64723 74927 92976 | 75414 83068 87843 91599 98521 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0713 2087 2560 2802 4203 4952 6575 | 1946 2647 3491 4465 4874 6259 7533 |
| 7947 8227 9611 | 7832 8427 9803 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0069 1249 4973 5159 5668 6145 7361 | 2115 3152 3159 4314 5106 6304 6921 |
| 7667 7687 8038 | 6962 7254 9497 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1018 2426 3689 6429 7491 8979 | 0024 1738 3568 4830 6629 7932 8907 |
| 0120 1051 2444 3731 6466 7496 9069 | 0098 1940 3610 5186 6658 7967 8909 |
| 0123 1306 2731 3866 6470 7810 9138 | 0117 1993 3728 5212 6751 7996 9056 |
| 0175 1330 2762 4181 6567 7878 9341 | 0204 2028 3933 5415 6836 8083 9283 |
| 0239 1386 2808 4349 6594 7907 9356 | 0205 2053 3946 5435 6953 8186 9312 |
| 0242 1450 2834 4387 6597 7945 9363 | 0254 2195 3954 5624 7016 8202 9376 |
| 0244 1522 2874 4407 6701 8011 9448 | 0296 2284 4160 5627 7122 8242 9475 |
| 0266 1598 2974 4448 6745 8059 9569 | 0538 2308 4217 5813 7285 8248 9566 |
| 0283 1636 3069 4985 6779 8157 9698 | 0541 2481 4254 6035 7409 8292 9660 |
| 0485 1671 3100 5422 6944 8221 9744 | 0753 2773 4419 6240 7473 8296 9784 |
| 0603 1775 3322 5528 7091 8328 | 0954 2791 4515 6287 7585 8604 |
| 0664 1794 3364 5733 7156 8395 | 0999 3154 4564 6337 7606 8667 |
| 0791 1915 3410 5750 7175 8567 | 1232 3256 4604 6370 7758 8730 |
| 0949 2229 3416 5816 7437 8623 | 1243 3262 4794 6460 7810 8785 |
| 1017 2376 3466 6077 7444 8942 | 1575 3333 4827 6504 7824 8819 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/06/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
| 1st Prize Rs.50000/- 873373 | 1st Prize Rs.50000/- 737212 |
| 2nd Prize Rs.7000/- 65168 | 2nd Prize Rs.7000/- 35440 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00800 17364 41946 44992 47050 | 03208 09147 18012 33260 40440 |
| 51305 52502 53759 53781 89740 | 44070 46160 49933 59948 60806 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1196 1269 1717 2258 3280 5005 5723 | 0091 0687 1251 1710 1898 3158 4138 |
| 6862 8884 8933 | 4149 4605 5820 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1072 3223 4424 4501 5738 6251 6347 | 0338 0513 1603 2079 2253 4193 5144 |
| 6462 9135 9250 | 6468 8939 9259 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1318 2645 4802 6377 7692 9007 | 0211 2002 3261 4089 5656 8041 9532 |
| 0331 1471 2903 4994 6521 7737 9009 | 0314 2044 3270 4168 5789 8083 9541 |
| 0351 1491 3014 5079 6806 7948 9206 | 0444 2060 3272 4441 6210 8129 9573 |
| 0407 1492 3072 5117 6979 7964 9288 | 0542 2145 3377 4675 6296 8147 9658 |
| 0412 1703 3264 5286 7089 8077 9444 | 0593 2195 3425 4709 6442 8177 9742 |
| 0586 1819 3267 5455 7215 8184 9526 | 0646 2433 3429 4790 6937 8206 9751 |
| 0597 1942 3306 5513 7222 8186 9625 | 0919 2828 3492 4874 6962 8291 9801 |
| 0670 2006 3353 5558 7249 8240 9643 | 0968 2833 3503 4954 6988 8689 9824 |
| 0775 2045 3470 5651 7272 8448 9733 | 1436 2850 3632 5312 7348 8779 9915 |
| 0874 2088 3697 5741 7290 8527 9983 | 1437 3014 3717 5531 7427 8971 9961 |
| 0963 2094 3844 5826 7340 8543 | 1474 3193 3720 5551 7664 9025 |
| 0990 2102 4215 5996 7402 8663 | 1609 3198 3848 5569 7741 9319 |
| 1056 2143 4230 6032 7470 8664 | 1745 3228 3885 5572 7813 9415 |
| 1189 2364 4414 6206 7595 8823 | 1786 3233 3954 5577 7898 9455 |
| 1254 2589 4709 6255 7597 8958 | 1967 3258 3966 5617 8040 9514 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/06/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
| 1st Prize Rs.50000/- 258818 | 1st Prize Rs.50000/- 357154 |
| 2nd Prize Rs.7000/- 71135 | 2nd Prize Rs.7000/- 92472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14104 25214 36303 47636 58402 | 13347 13970 24676 24879 35604 |
| 69502 69739 71981 82822 93602 | 46206 57531 68490 79796 81769 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1469 1775 2032 3502 3732 4633 5031 | 0111 1048 2498 2623 2855 2862 3928 |
| 5191 6563 8942 | 4829 6472 6904 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1022 1370 1708 2242 3293 3853 7796 | 0058 0376 2378 2630 5852 6128 6345 |
| 7918 9485 9844 | 6388 6462 9889 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0170 1108 1984 3906 5779 7655 8985 | 0102 1853 3095 4252 5966 8259 9652 |
| 0249 1148 2047 4040 6408 7720 8993 | 0187 1972 3156 4254 5973 8362 9657 |
| 0264 1152 2060 4128 6530 7877 9346 | 0259 2054 3227 4271 6387 8387 9667 |
| 0274 1156 2141 4508 6533 8121 9549 | 0267 2191 3252 4390 6629 8456 9688 |
| 0451 1305 2609 4618 6554 8150 9564 | 0319 2312 3375 4645 6658 8522 9739 |
| 0524 1324 3265 4902 6610 8301 9587 | 0388 2365 3425 4735 6814 8571 9808 |
| 0559 1351 3304 5043 6692 8314 9693 | 0549 2411 3503 5073 6958 8725 9818 |
| 0676 1467 3323 5276 6700 8414 9734 | 1239 2432 3516 5075 7394 8754 9824 |
| 0689 1495 3549 5379 6737 8597 9763 | 1254 2693 3536 5143 7604 8894 9920 |
| 0743 1539 3597 5381 7334 8603 9983 | 1349 2892 3680 5196 7744 8949 9964 |
| 0783 1653 3669 5385 7356 8687 | 1367 2896 3878 5415 7807 8976 |
| 0891 1666 3671 5426 7571 8697 | 1377 2902 3906 5456 7955 9280 |
| 0970 1758 3679 5478 7630 8736 | 1436 2905 3966 5617 7980 9295 |
| 1059 1808 3720 5536 7631 8763 | 1608 2930 4018 5762 8025 9405 |
| 1099 1820 3886 5766 7637 8968 | 1720 3073 4221 5763 8164 9549 |



మంగళవారం న్యూఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీసెస్ ట్రైనీ అధికారులతో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# త్వరలో తెలంగాణకు ప్రధాని
# 15న అమిత్ షా, 25న నడ్డా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్6:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి అగ్రనేతలు వరుస పర్యటనలు చేయనున్నారు. ప్రధాని మోడీ పాలనకు 9 ఏళ్ల పూర్తియిన నేపథ్యంలో చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ ద్వారా తెలంగాణలో విస్తృతంగా ప్రజల చెంతకు పార్టీని చేర్చేందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం ప్రణాళికను ఖరారు చేసింది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్వహించే సభలో పాల్గొని తొమ్మిది సంవత్సరాల మోడి నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నారు. ఇక ఈనెల 25వ తేదిన నాగర్ కర్నూల్‌లో నిర్వహించే సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా రానున్నారు. ఇద్దరు నేతల్లో ఒకరు ఉత్తర తెలంగాణ, మరొకరు దక్షిణ తెలంగాణలో పాల్గొననున్నారు. కాగా, త్వరలోనే ప్రధాని మోడీ కూడా తెలంగాణలో పర్యటించనున్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈనెలలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహించే రోడ్ షోలో మోడీ పాల్గొననున్నారు. కర్ణాటక తరహాలో హైదరాబాద్‌లోనూ ప్రధాని రోడ్ షో ఉంటుందని బిజెపి వర్గాలు తెలిపాయి. మల్కాజిగిరి పరిధిలో నిర్వహించే రోడ్‌షోతో పాటు సికింద్రాబాద్ లలేదా హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే భారీ బహిరంగ సభలోనూ ప్రధాని పాల్గొంటారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.



మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ టిడిపి నేతల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

## మాజీమంత్రి వివేకా హత్య కేసు..

# భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. 9న తీర్పు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి సిబిఐ కోర్టులో మంగ ళవారం నాడు వాదనలు ముగిశాయి. భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు వాదనలు మొదలవడం తెలిసిందే. సిబిఐ తరపున వాదనలు వినిపించిన ఆ విభాగం న్యాయవాది బెయిల్‌ను వ్యతిరేకించగా భాస్కర్ రెడ్డి తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ దీనిని తోసిపుచ్చారు. ఇదే సమయంలో ఇదే కేసులో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను కూడా సిబిఐ కోర్టు అనుమతించింది. అయితే దీనిపై లిఃత పూర్వకమైన వాదనలు సమర్పించాలని సిబిఐ కోర్టు సునితారెడ్డి తరపు న్యాయ వాదిని ఆదేశించింది. అనంతరం భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఈ నెల తొమ్మిదవ తేదీన తీర్పును వెలువరిస్తామని, అదే రోజు దీనిపై తదుపరి విచారణ వుంటుందని కోర్టు పేర్కొంది.

# 'ఆదిపురుష్' ప్రీరిలీజ్‌లో గందరగోళం

## అభిమానులను కట్టడిచేయలేక పోలీసులు ప్రేక్షకపాత్ర , పాసులిచ్చినా చొచ్చుకురావడంతో మహిళల అవస్థలు





**తిరుపతి,జూన్ 6(ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ వేడుకలు మంగళవారం రాత్రి తిరుపతిలోని ఎస్వీయూ తారకరామాస్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల రాకతో గందరగోళంగామారింది. అభిమానులు తెలుగురాష్ట్రాల నుంచేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుంచి పెద్దసంఖ్యలో తరలిరావడంతో వారిని కట్టడిచేయలేక ఓ దశలో తిరుపతి జిల్లా పోలీసులు చేతులెత్తేశారు. తొలినుంచి ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని చిత్ర బృందం ,సినీ ప్రముఖులు కూడా వివిధ పేరుతో అయోధ్యగ్యాలరీ(గేట్ 1),పంచవటి గ్యాలరీ(గేట్ 2),గేట్ కిష్కింద గ్యాలరీ(గేట్3),సాధారణ అభిమానులకు గేట్4 అనే విధానంలో పాసులు జారీచేశారు.

చిత్ర నిర్మాతలు ఈ పాసులను మీడియా దరికి కూడా అందజేయలేదు. వీటిని కూడా అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు, రాజకీయనేతలకు, పోలీసు అధికారులకు అప్పగించేయడంతో సామాన్యజనం వేడుకలకు హాజరైనా గ్యాలరీలు పూర్తిగా జనాలతో నిండి పోయాయి. ఓ దశలో అభిమానులు బారెకేడ్లు దాటుకుని వచ్చేయడంతో వివిపి పాసులున్న వాళ్ళు భయభ్రాంతులకు గురయ్యారు. వేడుకలు ప్రారంభమయ్యే సమయానికి ఈ గ్యాలరీల్లోనికి అభిమానులు గోడలు దూకి జొరబడ్డారు. గ్యాలరీల్లోని వారితో కలసిపోవడంతో కిక్కిరిసిపోయి పూర్తిగా పరిస్థితి అదుపుతప్పింది. అయోధ్యగ్యాలరీ పాసులు ఉన్న వారిని కూడా లోపలకు పంపడంలో పోలీసులు చేతులెత్తేశారు.

రాత్రివేళ జరిగిన ప్రీరిలీజ్ వేడుకలు పూర్తిగా అస్తవ్యస్తంగా తయారవగా మహిళలు అవస్థలు పడ్డారని ఆవేదన చెందారు. సినిమాచరిత్రలోనే తిరుపతిలో తొలిసారి జరిగిన ఈ చిత్రం గుర్తుండిపోయే రీతిలో జరిపేందుకు చిత్రం నిర్మాతలు తొలినుంచి ఊహించినా చివరకు తిరుపతి జిల్లా ఎస్పి ,ఇతర అధికారులు కూడా ప్రణాళికాబద్దంగా ఏర్పాట్లుచేసినా చివరిక్షణంలో ఎవరికి వారే అన్నట్లు ఉండిపోవడంతో వేడుకలు గందరగోళంగా మారాయి.

అభిమానులను కట్ట డిచేయడంలో ఓ దశలో పోలీసులు లాఠీలకు పని చెప్పాలనే విమర్శలు లేకపోలేదు.

గతంలో తిరుపతిలో పలు చిత్రాల విజయోత్సవాలు, ప్రీరిలీజ్ వేడుకలు ఇదే మైదానంలో జరిపినా ఇంత దారుణంగా ఏర్పాట్లు లేవనేది తిరుపతి జనంనోట చర్చనీయాంశంగా మారింది. చిత్రం ప్రీరిలీజ్ తొలినుంచి ఇబ్బందులుగానే తయారయ్యాయనేది సమాచారం.



## జమ్మూలోని వెంకన్న ఆలయంలో మహాసంప్రోక్షణకు ఏర్పాట్లు

# శాస్త్రోక్తంగా బింబస్థాపన

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణంపూర్తిచేసుకుని, మహాసంప్రోక్షణ కార్యక్రమాలకు సిద్ధమైన ఆలయంలో శాస్త్రోక్తంగా మంగళవారం వైదిక కార్యక్రమాలు జరిపించారు. మంగళవారం ఉదయం ఆలయంలోని యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ట) వేదోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. మహాసంప్రోక్షణ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగో పాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణదీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఇఇ ఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు. కాగా రేపు 8వతేదీ గురువారం ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంమవుతుంది .అదేరోజు సాయంత్రం 5గంటలకు దేవదేవుని కల్యాణోత్సవం వేడుకగా నిర్వహిస్తారు.

# రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ముగింపు దశ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 8 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 09 తేది వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్,మహబూబ్‌నగర్,వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్),గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 10 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 11 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. వీటితోపాటు కాచిగూడ నుంచి నర్సాపూర్‌కు వెళ్లే నెంబర్ 07653 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8 నుంచి 29 వరకు ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07654 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9 నుంచి 30 వరకు ప్రతి శుక్రవారం నర్సాపూర్ నుంచి బయల్దేరుతుంది. మార్గ మధ్యంలో మల్కాజ్‌గిరి, నల్గొండ, మిరియాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గూడూరు, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాలకొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు

## కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**ఎ కొండూరు, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలానికి కిడ్నీ ప్రభావిత21 గ్రామ పంచాయతీలకు కృష్ణాజలాల సరఫరాకు జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు దానికి రాష్ట్ర ప్రభుత్వం 20శాతం వాటాను వెంటనే విడుదల చేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ కోరారు. ఎ కొండూరు మండలం చైతన్యసాగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణ వద్ద కిడ్నీ బాధితులను కేంద్ర మంత్రి మంగళవారం పరామర్శించి వారిలో ముఖాముఃః చర్చించి ప్రభుత్వపరంగా అందుతున్న వైద్య సేవలు, ఇంకా ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ డయాలసిస్ పేషెంట్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ప్రస్తుతం తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న కృష్ణావాటర్ ప్రతి రోజు సరఫరా చేయడంలేదని గిరిజన బాధితులు మంత్రి దృష్టికి తీసుకొనివెళ్లగా ఆమె ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఎ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఇటీవల ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి భారతీప్రవీణ్ సందర్శించి నిర్వాహణ తీరు అందుతున్న సేవలను పరిశీలించి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ సౌకర్యం, వైద్య సౌకర్యం తదితర అసౌకర్యాలకు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాధి నిరోధ టీకాల నోడల్ అధికారి డాక్టర్ దేవి,



కిడ్నీ బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

ఎన్‌టిఆర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో ఎం సుహాసిని, ఎన్‌సిడి, సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్ దివిజ, డాక్టర్ స్వాతి పర్యవేక్షకులు ఎం బాలమురళీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిఎ ఎన్‌ఎంలు ఆశావర్కర్లు, బిజెపి నాయకులు బబ్బూరి శ్రీరామ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బి.గోపిరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన తిరువూరు ఆర్‌డివో ప్రసన్నలక్ష్మి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా ఒకే తేదీల్లో గోవిందుని దర్శన కోటా క్యాలెండర్ విడుదల

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు,దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు,అంగప్రదక్షిణ టోకెన్లు,శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా



టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ,అర్చన, అష్టదళపాదప ద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్యక్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయో వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్‌ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తుం చుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

# ఆన్‌లైన్ గేమ్‌కి యువకుడు బలి

## డబ్బులు కోల్పోవడంతో ఆత్మహత్య




**కొత్తపేట, జూన్ 6,ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బులు పొగొట్టుకున్న ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం గంటిపల్లిపాలెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చికురుమెల్లి సాధ్విక్ (19) ఆన్‌లైన్ గేమ్ ఆడి సుమారు రూ.78వేలు పొగొట్టుకున్నాడు. తాతకు ఆపరేషన్ చేసేందుకు దుబాయ్ నుంచి మేనత్త పంపిన ఈ డబ్బుతో అతను ఆన్ లైన్ గేమ్ ఆడాడు. అయితే డబ్బు మొత్తం కోల్పోవడంతో మనస్థాపానికి గుర య్యాడు. ఇంట్లో తెలిస్తే మందలిస్తారని భయపడి మంగళవారం ఇంట్లో ఉరివేసు కుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో స్నేహ పూర్వకంగా మెలిగే సాధ్విక్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద చాయలు అలము కున్నాయి. ఈ సంఘటనపై కొత్తపేట ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతే అసలైన శాస్త్రవేత్త: మంత్రి కాకాణి

## టీడీపీ కామెంట్లను పట్టించుకోనవసరం లేదు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతే అసలైన శాస్త్రవేత్త అని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వా ఖ్యానించారు.ఎటువంటి ప్రయోగాలు చేయడానికి రైతే అర్హుడన్నారు.వ యవసాయం, ఉద్యానం, ఆహారశుద్ధి,ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీకి అవకాశాలు కల్పించడంపై విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా రైతుకు లాభం చేకూర్చడానికి ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ వర్క్ షాప్‌ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రైతుకు ఎలా తీసుకుని రావాలనే లక్ష్యంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం రైతుకు లాభసాటిగా మార్చాలని సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.భగవంతుడికి ప్రసాదం పెట్టాలన్నా, రైతు పండించే పెట్టాలన్నారు. రైతులకు మరింత వెసులుబాటు కలిగించేలా కార్యక్రమాలను చేయాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. బహుళ ప్రయోజనాల గిడ్డంగులు వస్తున్నాయని చెప్పారు.సహకార సంఘాలు, మార్కెట్ యార్డులు రాజకీయ పునరావాసాలుగా మారిపోకుండా డిజిటల్ విధానం



తీసుకొచ్చామన్నారు.వంద దేశాలకు పైగా మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసే అవకాశం ఉం దన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన యూనివర్శల్‌గా మారడానికి కారణం మన ఆంధ్ర రాష్ట్రమేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి అను సరణగా మీడియాతో కాకాణి పొలిటికల్ కామెంట్లు కూడా చేసారన్నారు.ఆనం వెంకట రమణారెడ్డిపై ఎవరు దాడి చేసారనేది పోలీసులు తెలుస్తారన్నారు.ఈ లోపే టీడీపీ వాళ్ళే తనతో పాటు సజ్జల పేర్లు,ఇంకా ఎవరికి తోచిన వాళ్ళు రకరకాల పేర్లు చెప్తున్నారని మండి పడ్డారు.టీడీపీ కామెంట్లును అస్సలు పట్టించుకోవాల్సిన పట్టించుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. కోర్టులో దస్త్రాల చోరీ అంశంలో సీబీఐ విచారణను స్వాగతిస్తున్నామని అన్నారు. కోర్టు చోరీ విషయంలో ఏం జరిగిందో త్వరలో తేలుతుందన్నారు,అప్పుడే తాను కోర్టులో చోరీ అంశంపై వ్యాఖ్యానిస్తానన్నారు.





# రూ. వందకోట్లతో గోవిందుని ఆలయం నేడు నవీముంబైలో భూమిపూజకు సిద్ధం

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్రలోని నవీముంబై ప్రాంత భక్తులకు చేరువగా తీసుకెళ్ళడంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగనుంది. సుమారు 600కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. ఈ స్థలంలో దాదాపు ఆరునెలలక్రిందటే టిటిడి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నవీముంబైలోని ఉల్వే ప్రాంతంలో కేటాయించిన స్థలానికి అనుమతులు రాలేదు. దీంతో ఎట్టకేలకు నవీముంబైలోని ఉల్వేప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి బుధవారం(నేడు) ముహూర్తం నిర్ణయించారు. నేటి ఉదయం 6.30గంటల నుండి 7.30గంటల మధ్య జరిగే భూమిపూజకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారు. వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయ అర్చకులు భూమిపూజ నిర్వహించనున్నారు. సుమారు 100కోట్ల రూపాయలతో రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్‌సింఘానియా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. బుధవారం ఉదయం భూమిపూజ అనంతరం వీలైనంత త్వరగా మహారాష్ట్ర భక్తులకు గోవిందుని ఆలయం నిర్మించి నిత్యసేవలు, పూజలను నిర్వహించేందుకు చూడనున్నారు.

# కర్ణాటకలో త్వరలోనే ఎమర్జెన్సీ: బొమ్మై షాకింగ్ కామెంట్స్

**బెంగళూరు, జూన్6:** ఇటీవల జరిగిన కర్ణాకట ఎన్నికల్లో విజయం సాధించి, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బస్మరాజ్ బొమ్మైదాడి తీవ్రతరం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొంటారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంపై జిల్లా స్థాయిలో బిజెపి నాయకులు, ఎమ్మెల్యేలతో జరిగిన అంతర్మథన సమావేశం అనంతరం బొమ్మై మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే గోహత్య నిరోధక చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పాఠ్యపుస్తకాలను సవరించాలని, హిందూకార్యకర్తలనుజైలు పంపాలని కాంగ్రెస్‌వారు మాట్లాడటం మొదలుపెట్టారు. వారిని వ్యతిరేకించే ప్రతి గొంతును అణచివేసేందుకు ప్రయత్నిస్తూ వాక్ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. నేను చెబుతున్నాను ప్రజలు త్వరలో ఎమర్జెన్సీ వంటి పరిస్థితిని చూస్తారు అని బొమ్మై జోస్యం చెప్పారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు.

# మీరు ఢిల్లీ వెళ్లి చూడండి.. భారత్ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం: అమెరికా

**వాషింగ్టన్, జూన్ 6:** భారత్‌లోని ప్రజాస్వామ్యానికి అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం నుంచి అద్భుతమైన ప్రశంస లభించింది. భారత్ చైతన్యవంతమై ప్రజాస్వామ్య దేశమని, ఎవరైనా సరే న్యూఢిల్లీ వెళ్లి ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకోవచ్చని శ్వేతసౌధం జాతీయ భద్రతా సలహామండలి సమన్వయకర్త జాన్ కెర్బీ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన చర్చలోనే ప్రజాస్వామ్య సంస్థల బలం ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కెర్బీ మాట్లాడుతూ, చూడండి..ప్రపంచంలోనే ఎవరితోనైనా సరే ఆందోళనకరమైన విషయాలు ఉంటే వెల్లడించడానికి మేము ఎప్పుడూ సిగ్గుపడం. త్వరలో జరగబోయే పర్యటన ఇరు దేశాల సంబంధాలను మరింత లోతుగా, బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించింది. మీరు చూశారుగా..ఆస్టిన్ ఇప్పటికే షంగ్రిలా సదస్సులో భారత్‌తో అమెరికా అదనపు రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలను ప్రకటించారు. ఇరుదేశాల వాణిజ్యంలో చాలా ఇబ్బందులున్నాయి. కానీ భారత్ క్వాడ్‌లో సభ్య దేశం.ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ చాలా కీలకమైన భాగస్వామి. భారత్ ఎందుకు చాలాముఖ్యమేన నేను ఇలా చాలా ఉదాహరణలు చెప్పుకొంటూ పోగలను.ఈ సంబంధాలు మా ఇరు దేశాలకు మాత్రమే ముఖ్యమైనవి కాదు, బహుముఖంగా చాలా దశల్లో కీలకమైనవి. అందుకే ప్రధాని మోడీతో ఈ అంశాలు మొత్తం చర్చించి, బంధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధ్యక్షుడు బైడెన్ ఎదురుచూస్తున్నారు అని వివరించారు. మరోవైపు రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా భారత్, అమెరికా తాజాగా ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకున్నాయి.

ఈ ప్రణాళికలో భాగంగా పలు మిలిటరీ ప్లాట్ ఫాంలు, హార్డ్‌వేర్‌లను సంయుక్తంగా అభివృద్ధి చేసే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.



# దేవదేవుని చెంత ఆదిపురుష్


## 16న చిత్రం విడుదలై విజయవంతంకావాలని వేడుకున్నా: నటుడు ప్రభాస్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ తొలిసారి రాముడి పాత్రలో నటించిన ఆదిపురుష్ చిత్రం 3డి మోషన్ టెక్నాలజీతో తెరకెక్కించడంతో ఈ చిత్రం ఈనెల 16వతేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుందని దర్శకుడు ఓంరౌత్, నటుడు ప్రభాస్ తెలిపారు. తెలుగు, తమిళం,కన్నడ, హిందీ భాషల్లో చిత్రం విడుదలవుతోంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ షో మంగళవారం సాయంత్రం తిరుపతిలో జరిగింది. తిరుపతిలోని తారకరామ స్టేడియంలో అంగరంగ వైభవంగా ఆదిపురుష్ ప్రీరిలీజ్‌ఈవెంట్ లో పాల్గొనేందుకు చిత్ర బృందం తొలుత తిరుమలకు చేరుకున్నారు. వేకువజామున వెంకన్న సుప్రభాతసేవలో చిత్రబృందం మొత్తం పాల్గొన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ దర్శకుడు ప్రశాంతవర్మ, చిత్ర బృందం తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 200మంది డ్యాన్సర్స్, సింగర్‌ఈ చిత్రంలో జైశ్రీరామ్ పాటను ఫెర్ఫామ్ చేస్తారన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ప్రభాస్‌ను చూసేందుకు భక్తులు,అభిమానులు పెద్దసంఖ్యలో ఆలయం ముందుకు వచ్చారు. నటుడుని చుట్టుముట్టి చూసేందుకు ఎగబడ్డారు. భద్రత సిబ్బంది, పోలీసులు అభిమానులను అదుపుచేయలేకపోయారు.చివరకు భద్రత నడుమ ప్రభాస్‌ను వాహనంలో పంపారు.

# సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భక్తి భావం వెల్లి విరుస్తుంది.పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలిసాయి.అలాగే కుమార స్వామి కొండను విజ్ఞానగిరి అని పిలుస్తారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు



మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలనుపూజారులు ప్రసాద్,మురళిలు నిర్వహిస్తున్నారు.

# సీమ జిల్లాల్లో పలురైళ్లకు స్టాపింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల మీదుగా తిరిగే వివిధ ప్రత్యేక పాసింజర్ రైళ్లకు సంబధించిన స్టాపింగ్‌లను ఈ నెల 09 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 ప్రత్యేకపాసింజర్ రైలు సర్వీసుకు ప్రసన్నాయనపల్లి, చిగిచెర్ల, తాటిచెర్ల, మలకవేముల, నల్లచెరువు, మంగళంపేట రైల్వేస్టేషన్లలో స్టాపింగ్‌లను పునరుద్ధరించారు. అలాగే గుంతకల్లు నుంచి చిక్‌జాజూరు వెళ్లే నెంబర్07586 ప్రత్యేక పాసింజర్ రైలుకు శంకర గుమ్మనూరు లోను, గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లుమధ్య తిరిగే నెంబర్ 07799/07800 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు నగరూరు రైల్వే స్టేషన్ లోను, రేణిగుంట-గూడూరు-రేణిగుంటల మధ్య తిరిగే నెంబర్ 07667/66 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు యల్లకారు రైల్వే స్టేషన్‌లోనూ, బిజాపూర్-రాయచూరు-బిజాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్07663/64 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు లింగేరీ, యడ్లాపూర్ రైల్వే స్టేషన్లలో ఉన్న స్టాంపింగ్‌లను పునరుద్ధరించారు.


**MUNICIPAL CORPORATION::TIRUAPTI**

TheCommissioner,MunicipalCorporation,TirupatiinvitesTenderon e-Procurement platform from the "eligible contractors" for the following Works,

| IFB No | Name of the work | No of Works | ECV amount In Rupees in lakhs |
|---|---|---|---|
| IFB No.IFB.No 135 to 145/GGMP/GEN/ 23-24/To, Date:-05-2023 | Replacement of Damaged CC Drain CC Road, Providing GI Line and Replacement of Existing damaged UGD Sewer Pipeline,Drilling of Bore well | 11 Works | 101.93 |
| Total | | 11 Works | 101.93 |

* For particulars please contact Municipal Engineer during office working hours(or) see e-Procurement market place : https : // tender.apeprocurement.gov.in

Sd/-
Commissioner
Municipal Corporation, Tirupati.

7-6Pg4 :Layout 1 6/7/23 12:19 AM Page 1



వార్త

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.

-పతంజలి

# చట్టం చుట్టమైతే అరాచకమే!

కుల, మత, వర్గ, లింగ విభేదాల్లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు. ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చిసుదీర్ఘ చర్చలు, అధ్యయనాల అనంతరం రూపొందించిన మన రాజ్యాంగాన్ని నిష్పక్షపాతంగా అమలుచేస్తారనిఆశించారు. కానీ దురదృష్టవశాత్తు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయాల్సిన కొందరు అధికారులు, రాజకీయనేతలు ఒత్తిడికి లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది మంది కరుడుగట్టిన నేరస్తులు, ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్ కాలర్ నేరస్తులు మద్యం సేవించి పగలురాత్రి అనకుండా రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతూ అమాయకులను బలి తీసుకుంటున్న కిరాతకులు ఎందరో శిక్షలనుండి తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తుజరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల్లో నేరాలను రుజువుచేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినతర్వాత కొంతమేరకుశిక్షల శాతం పెరిగినా ఇంకా ఆశించిన స్థాయిలో నేరస్తులకు శిక్షలు పడడంలేదు. ఎందరో కరుడుగట్టిన నేరస్తులు సైతం స్వేచ్ఛగా బయటకు రాగలుగుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కొందరు అధికారులు కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు నేరాన్నిరుజువు చేసేందుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా కేసులను ఉపసంహరిస్తున్నారు. న్యాయస్థానాల వరకుపోకుండా మోకాలొడ్డుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చట్టాలకు ఎన్నోసవరణలు చేశాం, చేసుకుంటూనే ఉన్నాం. కానీ ఐపిసి, సిఆర్‌పిసి చట్టాల విషయంలో సమగ్రంగా అధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దలేకపోతున్నారు. అప్పుడప్పుడు సమీక్షలు, చర్యలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఉన్న చట్టాలను, నిబంధనలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద అని తేడాలేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించ గలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆర్థిక, అంగ, రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాల నుంచి అయినా తప్పించుకోవచ్చనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడం దురదృష్టకరం. అందుకే పట్టపగలు వందలాది మంది ప్రజలు చూస్తుండగా హత్యలు చేయడానికి వెనుకాడడంలేదు. దేశవ్యాప్తంగా ఇలాంటి నేరాలకు అదుపు లేకుండాపోతున్నది. మరొకపక్క మాదకద్రవ్యాల వ్యాపారం ఊహించని విధంగా విస్తరించిపోతున్నది. ఈ మాదకద్రవ్యాల వినియోగంలో ముఖ్యంగా యువతలో నేరస్వభావం పెరిగిపోతున్నది. హత్యలకు, అత్యాచారాలకు అంతే లేకుండాపోతున్నది. అసలు ఆ మత్తులోవారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కేసులు పెడుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవి ఆగడం లేదు. జైళ్లకు వెళ్లినవారు తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారం చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ మాదకద్రవ్యాలు, గంజాయి పట్టుబడుతున్నదంటే ఏస్థాయిలో జరుగుతున్నదో అర్థంచేసుకోవచ్చు. ఇక గంజాయి సాగు యేడాదియేడాదికి విస్తరించిపోతున్నది. అసలు గంజాయి సాగుచేయకూడదనే విషయం తమకు తెలియదని, ఈ ఒక్కసారి తాముచేసిన గంజాయి పంటను ధ్వంసం చేయవద్దని ఎక్సైజ్ అధికారులపై గిరిజనులు తిరగబడుతున్న సంఘటనలు విస్మయం కలిగిస్తున్నాయి. ఆ అమాయకగిరిజనులు పాత్రధారులే. వారి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు లాగలేకపోతున్నారు. చట్టంలో ఉన్న లోపాలే ఉపయోగ పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం. ఇక దేశంలో అనేక భోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్‌లుపెట్టి కోట్లాది రూపాయలు అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయంచేసేవారు లేక బాధితులవేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడాఉన్నాయి. దేశవ్యాప్తంగా గతపదేళ్లలో ఎన్నివేలకోట్లరూపాయలు ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నాయో లెక్కకు అందదు. ఇందులో రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతంమందిపై కూడా చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలరూపాయల నుండి ఐదారు వందల కోట్లరూపాయలవరకు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమాన్యాలపై చర్యలుతీసుకోవడంలో, నిందితులను పట్టుకొని న్యాయస్థానాలముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేసి బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారు. నేరాలు పెరుగుతున్నా ఆస్థాయిలో నేరస్తులకు శిక్షలుపడడం లేదనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. నేరాలకు పాల్పడితే ఎంతటిపెద్దవారైనా శిక్షలనుంచి తప్పించుకోలేని పరిస్థితులను కల్పించాలి. అటు డబ్బుకానీ, ఇటు పలుకుబడికానీ, రాజకీయ అండకానీ తమను రక్షించలేవనే భయం కలిగిన నాడే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే, పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.



హెర్బర్ట్ హూవర్

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం. అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి.



బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

## ప్రజావాక్కు



### ఆర్‌టిసి పరిస్థితి ఆగమేనా?

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ మనుగడ ప్రశ్నార్థకమేనా. పదేళ్ల సొంత రాష్ట్రంలో సంస్థకి ఒరిగింది ఏమిటి? ఆర్‌టిసి కార్మికుల పాత్ర లేనిదే తెలంగాణ కల సాకారం అయ్యేదా అంటే ఉద్యమంలో పాల్గొన్న గడ్డిపోసని అడిగినా నిజం నిప్పులా చెప్తుంది. ఆర్‌టిసి కార్మికుల సమ్మెతోనే కదా ప్రజాజీవనం స్తంభించింది, కేంద్రానికి కనువిప్పు కలిగింది. ఉద్యమం తారాస్థాయికి చేరుకుంది. మరి ప్రభుత్వానికి ఎందుకు కనువిప్పు కలగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాఅన్నమాట మర్చిపోయినట్టున్నారు అధికారులు. 2015లో ఇచ్చిన 44 శాతం ఫిట్మెంట్‌ను ఇంకెన్ని రోజులు సాకుగా చూపిస్తారు. నాలుగేళ్లకు ఒకసారి జరగాల్సిన వేతన సవరణ ఎందుకు అమల్లోకి రావట్లేదు. రెండు పిఆర్‌సిలు బాకీపడి ఉన్నాయి. వాటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న కార్మికులగోడుప్రభుత్వాలకు అర్థమయ్యేదెలా? యూనియన్లను నిర్వీర్యం చేసి వెల్ఫేర్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేసిందన్నది వాస్తవమనే చెప్పాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, తిరుపతి

### బిజెపితో ప్యాకేజీ అనగలరా?

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని తెలుగుదేశం పార్టీతో పొత్తుకు సిద్ధపడుతున్న జనసేనఅధినేత చంద్రబాబుకు అమ్ముడుపోయారని, ప్యాకేజీ స్టార్ అని వైకాపా నేతలు వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు. మరి జనసేన ఇప్పటికే బిజెపితో కలిసి ప్రయాణం చేస్తున్నవైనం అందరికీతెలుసు. ఈ వైకాపా నేతలు పవన్‌కళ్యాణ్ బిజెపికి అమ్ముడుపోయాడని వ్యాఖ్యానించగలరా? ముఖ్యమంత్రి గారు తరచూ కేంద్రహోంమంత్రిగారిని కలవడం ఎందుకో ప్రజలకు తెలియదా? విపక్షాలు ఏకమైతే తమకు ఓటమి తప్పదన్న భయంతో వైకాపా దిగజారుడు విమర్శలకు తెరతీసింది. ప్రజాబలం లేనప్పుడు సర్దుబాట్లు తప్పవు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మహా విషాదం మళ్లీ జరగరాదు

ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొనడం పెను ప్రమాదంలో 275 మందిమృతి చెందడం, 900మంది గాయాలపాలవ్వడం తీవ్ర విషాదకరం. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న పెద్ద వ్యవస్థలో ఇలాంటిఘోరం చోటు చేసుకోవడం అనూహ్యం. ఈ దశాబ్దకాలంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇదే తీవ్రమైనది. ఈ దుర్ఘటన వెనుక మానవ తప్పిదమా, కుట్రఫలితమా అన్నది తేల్చడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ వేసింది. కారణమేదైనా ఒక భద్రతా వైఫల్యం ఖరీదు 275 మంది ప్రాణాలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### టోల్ పన్నుల పెంపు!

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈ జులై నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాలరుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగా వుంది. ఇందువలన అన్ని వాహన సర్వీసుల ధరలుపెరిగి పేద, మధ్య తరగతిప్రజలపై ఆర్థికభారం పడుతుంది. వాస్తవానికి రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతిలీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ.2 అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ ఛార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్‌పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు. అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం. ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం ప్రజల అభిప్రాయం కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు అధిష్టానం ఆశీర్వాదం కోసం పేర్లుపంపడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహారలోపం వ్యాధులకు మూలం!

**పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.**



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని మొట్టమొదటి సారిగా 2019లో ఘనంగా జరుపుకున్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ సెఫ్టీ' అనే నినాదంతో జెనీవాలో అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహార భద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ యేడాది కూడా ఈ దినోత్సవాన్ని సరికొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలివరకు ప్రతిఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కొనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషంచాలు. కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. దీనికి సంబంధించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బుసంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటి విద్యలు కూటి కొరకే అని మనపెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటిస్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండిలేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదుర్కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే వ్యాధులబారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే.



ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు, వాడకాన్ని చాలా తక్కువ వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న ,గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారం లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం. ఇలా ఎన్నోకారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 70 శాతం దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంటభూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహారధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, ఎన్నో పంచవర్షప్రణాళికలు ప్రవేశపెట్టినా ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయాదాయం చూపిచంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతోపాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలోవిఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచవేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.●

# రైల్వేలో టెక్నాలజీ సరే.. భద్రత కూడా ముఖ్యమే

డి.రాంబాబు

రోడ్డు, రైలు, ఆకాశమార్గం ఈ మూడింటిలో ఏది సేఫ్ జర్నీ అంటే అందరూ రైలు ప్రయాణమే సురక్షితమని చెబుతారు. బొగ్గుతో నడిచే స్థాయి నుంచి బుల్లెట్ వేగంతో దూసుకుపోయే వేగంతో మన దేశ రైల్వేరంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంది. టెక్నాలజీలో ఇతర దేశాలతోపాటు సమానంగా ఎదిగినా, ఇదే సమయంలో ప్రయాణికుల భద్రత (సేఫ్టీ)కి ఉన్న ప్రాధాన్యతపై ఇప్పుడు సర్వత్రా సందేహాలు, అనుమానాలు, ఆందోళనలు మొదలవుతున్నాయి. ఎందుకంటే జూన్ 2 శుక్రవారం సాయంత్రం ఒడిశాలో (బాలాసోర్)లో జరిగిన రైలు ప్రమాదం మనదేశ చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమని, తీవ్ర విషాద సంఘటనని తెలుస్తోంది. చిన్న ప్రమాదం జరిగితేనే దాని వెనుక ఉన్న కోణాల గురించి ఆలోచనలు, అభిప్రాయాలు రేకెత్తుతాయి. కానీ ఒడిశా రైలు దుర్ఘటనలో మృతుల సంఖ్య 300పైనే ఉండటం కలవరపాటుకు గురిచేస్తోంది. సంఘటనపై రైల్వేశాఖ సమగ్ర దర్యాప్తుజరిపి నివేదికలు తప్పక అందచేస్తోంది. కానీ ఎవరూ తీర్చలేని, పూడ్చలేని భారీ ప్రమాదమనే చెప్పాలి. ఏదేమైనా ఒక చిన్న తప్పిదంవల్లే భారీ ప్రమాదం జరిగిందని చెప్పాలి. టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందిన తరుణంలో ఇటువంటి భారీ నష్టం సంభవించడం ఎవరికీ మింగుడుపడడం లేదు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మెయిన్ లైన్‌లో సిగ్నల్ ఉండగా, లూప్‌లైన్‌లోకి దూసుకుపోయి ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ సమయంలో గూడ్స్ రైలు అక్కడ ఎందుకు ఉంది? గతంలో రైల్వేశాఖ చేసిన ప్రకటనకు ఈ ప్రమాదానికి పొంతనలేదనే చెప్పాలి. ఎందుకంటే ఒకే లైన్‌లో కొంత పరిధిలో పొరపాటును రెండు రైళ్లువస్తే వాటికవే ఆగిపోతాయని గతంలో రైల్వేశాఖా మంత్రి కూడా ప్రకటించారు. కానీ గూడ్స్



ట్రైన్ ఆగివున్న లూప్ లైన్‌లోకి అతివేగంగా వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఎందుకు వెళ్లింది? ఈ ప్రమాదంలో పక్క ట్రాక్‌పై కోరమండల్ రైలు భోగీలు పడినప్పుడు ఆ ట్రాక్‌పై వస్తున్న బెంగళూరు, హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురికావడం వల్ల మరింత నష్టం చేకూరింది. కనీసం హౌరా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ రాకుండా నిరోధించడంలో కూడా వ్యవస్థ విఫలమైందా? అనే సందేహాలు వినబడుతున్నాయి. రూ.వందల కోట్ల వ్యయంతో టెక్నాలజీని అభివృద్ధి చేస్తే ఈ ప్రమాదంలో కూడా మృతులు, గాయపడిన వారి సంఖ్య వందల్లోనే ఉండడం విచారకరం. ఏదేమైనా టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ప్రయాణీకుల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. రైలు ప్రయాణీకుల్లో మరింత ఆత్మస్థైర్యం పెరిగేలా, భవిష్యత్‌లో ఇటువంటి దురదృష్టకమైన సంఘటనలు జరగకుండా టెక్నాలజీని వినియోగించుకోవాలని విజ్ఞులు సూచిస్తున్నారు. ఒడిశా ప్రమాదం మానవ తప్పిదమా? కాదా అనేది విచారణలో తేలుతుంది. ఘటన జరిగిన 24 గంటల్లో ప్రధాని మోడీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడం వల్ల క్షతగాత్రులకు మరింత మేలైన వైద్యసేవలు జరుగుతాయనే చెప్పాలి. ఇందులో ప్రభుత్వాలు ఎంత పరిహారం బాధిత కుటుంబాలకు ఇచ్చినా పోయిన ప్రాణాలను వెలకట్ట లేం. కాకపోతే రైలు ప్రయాణం సురక్షితమే అనే నమ్మకాన్ని తీసుకువచ్చే టెక్నాలజీ వినియోగంలో ఉండాలన్నది ప్రయాణికుడి అభిప్రాయం. భారతదేశాన్నే కాదు యావత్ ప్రపంచాన్ని కూడా కదిలించిన ఈ సంఘటనలో గాయపడిన బాధితులను ఆదుకోవాలి. ఈ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వాలే కాదు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన వారందరికి వైద్యఖర్చులను ప్రభుత్వమే భరించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రాల మృతుల బాధితుల కుటుంబాలను ఆదుకోవాలి. ●

# రాజకీయాల్లో చేనేతవర్గాలకు చోటులేదా?



శిరందాసు నాగార్జున రావు

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత వర్గాల ఐక్యతకు తోడు రాజకీయ మార్పుల నేపథ్యంలో ఆ వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో పద్మశాలీయులతోపాటు 19 చేనేత కులాలకు చెందిన వారు 75 లక్షలకుపైగా ఉన్నారు. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. అయినా వారికి చట్టసభలలో తగిన స్థానం కరువైంది. జనాభా ప్రాతిపదికన వారికి కనీసం 20 శాసన సభస్థానాలు దక్కాలి. రాష్ట్రంలోని 175 మంది శాసన సభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరు కూడా లేరు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలవారే పోటీపడడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. శతాబ్దాలుగా చేనేతకు, చేనేత కులాలకు ప్రసిద్ధి చెందిన మంగళగిరి శాసనసభా స్థానం నుంచి కూడా గత ఎన్నికల్లో ఆ రెండు కులాలవారే పోటీపడ్డారు. కర్నూలు నుంచి డాక్టర్ శింగరి సంజీవ్‌కుమార్ ఒక్కరే లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అంటే చేనేత వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. దానికి ప్రధాన కారణం చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపం. ఈ కులాల నుంచి ముఖ్యంగా చేనేత వృత్తికి చెందినవారు ఎమ్మెల్యేలుగా లేకపోవడంతో చేనేతపై అవగాహనలేని ఇతర కులాల వారు చేనేతశాఖా మంత్రులు అవుతున్నారు. అందువల్ల చేనేత రంగం అభివృద్ధి కుంటుపడుతోంది. చేనేత కులాల వారు, చేనేత కార్మికులు ఆర్థికంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండాపోయింది. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టేవారులేరు. వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ద్వారా పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరి సమస్యల పరిష్కారం పట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు చాలా తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్ రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, సౌకర్యాలు, వంటి సమస్యలు తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈకారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వం లోపం కొట్టొచ్చినట్లు కనిస్తోంది. అతి కొద్దిమంది మాత్రమే ఈ రంగం నుంచి రాజకీయంగా ఎదిగారు. రాజకీయ, అధికార భాగస్వామ్యం కోసం చేనేత వర్గాల బలం ఇంకా పెరగవలసి ఉంది. ఆ విషయాన్ని చేనేత కులాలు గుర్తించాయి. అందరినీ ఏకం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడానికి చేనేత సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో పద్మశాలి, దేవాంగ, జాంద్ర, పట్టుశాలి, సాలి, స్వకులశాలి, కురిమిసెట్టిశాలి, సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, తొగలశలీలు,



తొగుల వీరక్షత్రియ, కరికాల భక్తులు, సాధనాసూరులు, అచ్చుకట్లవాళ్లు, దూదేకుల , కైనాల, కుర్ని, ఖత్రి, నీలి, నీలకంఠి, కోష్ఠి, నక్కల, పట్కార్, కైకోలన్, సెంగుండం, సెంగుంతర్, సాలివన్, నెస్సి మొదలైన దాదాపు 19కులాల వారు ఉన్నారు. ఈ కులాల్లో అధిక కులాలు అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో ఉన్నాయి. కొన్నికులాల వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. రాజకీయ నాయకులు పెద్దగా వారిపట్ల దయచూపరు. కొంత మంది ఉన్నతాధికారులు వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటారు. చేనేత నేతలు ప్రగడ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కొండాలక్ష్మణ్ బాపూజీ, పుచ్చల సత్యనారాయణ, గోలి వీరాంజనేయులు వంట వారి తర్వాత ఈ రంగం కోసం పోరాడే నేతలు తగ్గిపోయారు. ఎపిలో ప్రస్తుతం ఉన్న నేతలలో కొందరికి చేనేత రంగంతో నేరుగా సంబంధం లేదు. ముఖ్యంగా చేనేత వృత్తి, కార్మికుల సమస్యల పట్ల అవగాహన కలిగిన, పోరాట సామర్థ్యం కలిగినవారు తక్కువ మంది ఉన్నారు. చేనేత వర్గాల తరపున బలంగా పోరాడే వారిసంఖ్య ఇంకా పెరగవలసి అవసరం ఉంది. చేనేత వర్గాల నుంచి ఒక్కరు కూడా ప్రజాప్రతినిధిగా గెలవకపోతే ఏ ప్రభుత్వంలో కూడా మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా చేయగలిగింది ఏమీలేదు. చేనేత కులాల వారికి పరిస్థితి పూర్తిగా అర్థమైంది. తమ కులాల నుంచి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని వారు గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాలు పునరేకీకరణ అవసరాన్ని గుర్తించాయి. గతంలో క్రియాశీలకంగా ఉన్న వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్‌తోపాటు ఇతర చేనేత కుల సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేయాలని తీర్మానించారు. అన్నిచేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ అధికారంలో భాగం చేజిక్కించుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు 35 చేనేత సంఘాలను కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి తోడు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు వైసీపీ, టిడిపి కూడా చేనేత వర్గాలను, వారి ఓట్ల శాతాన్ని గుర్తించాయి. దాంతో గత ఎన్నికల్లో వైసిపి టికెట్ కేటాయించడంతో డాక్టర్ శింగరి సంజీవ్ కుమార్ కర్నూలు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. మురుగుడు హనుమంతరావు, పోతుల సునీతలను వైసీపీ శాసనమండలి సభ్యులుగా చేసింది. అలాగే చిల్లపల్లి మోహనరావుని, ఆ తర్వాత గంజి చిరంజీవిని ఆప్కో ఛైర్మన్లుగా చేసింది. మరోపక్క పంచుమర్తి అనురాధను శాసనమండలి సభ్యురాలిగా టిడిపి గెలిపించుకుంది. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములు నిర్ణయించగల స్థితిలో చేనేత కులాల వారు ఉన్నారు. ఈ పరిస్థితులను గమనించి 2024 ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటీపడి మరీ చేనేత వర్గాలకు టికెట్లు ఇచ్చే అవకాశంఉంది. ఎవరికి వారు చేనేత వర్గాలను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలన్న ప్రయత్నంలో చేనేత కులాలవారు ఉన్నారు. కాగా 15 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని వారు రాజకీయపార్టీలను డిమాండ్ చేయాలని నిర్ణయించుకుంటున్నట్లు తెలుస్తోంది. చేనేత వర్గాలు, కులాలు, సంఘాల ఐక్యతను కొనసాగిస్తూ, ఎన్నికలలో పోటీ చేసే చేనేత కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా సంపూర్ణ మద్దతు పలకడానికి, ఆర్థికసహాయం అందించడానికి కూడా ఆయా సంఘాలు సిద్ధంగా ఉన్నాయి. ●





# ఎంపి విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పద్మావతి

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి వి.విజయసాయిరెడ్డిని తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్సార్సీపీ మహిళా జోనల్ ఇన్‌చార్జి బెందాళం పద్మావతి కలిశారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్ర

- 1500 కి.మీ. మైలురాయిని చేరుకున్న నేపథ్యంలో...
: ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపిన గంటా





7లో

# విజయసాయిరెడ్డి అధ్యక్షతన వైఎస్‌ఆర్‌సిపి అనుబంధ విభాగాల సమావేశం

నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చ






7లో

# 20 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి.రోడ్డు ప్రారంభం



విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అనకాపల్లి జిల్లాలోని దేవారాపల్లిలో గల ఎంపిపి స్కూల్ నుంచి దేవరాపల్లి తెనుగుపూడి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు 20 లక్షల రూపాయలతో సి.సి రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును ఆ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జెడ్పిటీసీ కర్రీ సత్యం మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాది సచేతన చలనశీల ప్రజాస్వామ్య వ్యవస్థ

- ప్రశంసించిన అగ్రరాజ్యం అమెరికా : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

ఇండియాలో ఉన్నది సచేతన ప్రజాస్వామ్య వ్యవస్థను న్యూఢిల్లీ వెళ్లే ఎవరైనా ఈ వాస్తవం స్వయంగా చూడవచ్చు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ వ్యూహాత్మక కమ్యూనికేషన్ విభాగం సమన్వయకర్త జాన్ కర్బీ వ్యాఖ్యానించారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. భారతదేశంలో గత 75 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్న విషయంపై అగ్రరాజ్యం అధికారి ప్రస్తుతం లేనే లేదు. కాని దేశంలో రోజు రోజుకూ పరిణతి పరిపక్వత సాధిస్తున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థపై కొందరు ప్రపంచ లేదా పాశ్చాత్య మేధావులు తరచు అభాండాలు వేస్తూ అనుమానుల వ్యక్తం చేయడం ఈ మధ్య అలవాటుగా మారిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో పైన చెప్పిన వైట్ హౌస్ అధికారి భారత ప్రజాస్వామ్యం నాణ్యతపై వెలిబుచ్చిన అభిప్రాయ్యం ప్రాధాన్యం సంతరించుకుందని విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం వైట్ హౌస్ విలేకరుల సమావేశంలో ప్రఖ్యాత అమెరికా మీడియా సంస్థ నేషనల్ పబ్లిక్ రేడియో ప్రతినిధి అస్మా ఖాలిద్ అడిగిన ప్రశ్నకు జవాబుగా కర్బీ ఈ మాటలు అన్నారని ఇండియాలో ప్రజా స్వామ్యం ఆరోగ్యంపై అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం ఏమాత్రమైనా పట్టించుకుంటోందా? అని అస్మా ప్రశ్నించడంతో అమెరికా ఉన్నతాధికారి నిక్కచ్చిగా సమాధానమిచ్చారని అన్నారు. భారత ప్రజాస్వామ్యం సచేతనమేకాదు. చలనశీలం కూడా అని కేంద్రంలో రాష్ట్రాల్లో ఎన్నికల ద్వారానే అధికార బదిలీ జరుగుతుందని భిన్న జీవనశైలులకు భావ ప్రకటనా స్వేచ్ఛకు దేశంలో పరిమితులు లేవని విజయసాయిరెడ్డి అన్నారు. 21వ శతాబ్ధం ఆరంభం నుంచి ఇండియాలో ఆర్ధికాభివృద్ధి శరవేగంతో సాగుతున్న విషయం తెలిసిందే ఒక్క ఆర్ధికరంగంలోనే గాక అన్ని రంగాల్లో భారతదేశం వివిధ పారిశ్రామిక, ధనిక దేశాల్లో భారతీయులు విశేష ప్రగతి సాధిస్తున్న విషయం కూడా అందరూ అంగీకరించే సత్యమే అయితే భారత్ మిగతా 7లో



# చంద్రబాబుపై అభిమానాన్ని చాటుకున్న హార్డ్‌కోర్ ఫాన్




విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

మామూలుగా సినిమా హీరోలకు రాజకీయ నాయకులకు అభిమానులు ఉండడం సర్వసాధారణమైన విషయమే తమ అభిమాననాయకుని కోసం అభిమాన్ని ఎన్నో రకాలుగా చూపుతుంటారు. కొంతమంది తమ అభిమానాన్ని పాలాభిషేకాలు, గజమాలలు, ఫ్లెక్సీలు లాంటి ఎన్నో పద్దతుల్లో నేతలపై తమ ఇష్టాన్ని ప్రకటించుకుంటారు. ఇంకొంతమంది వారిని ప్రసన్నం చేసుకోనే ఉద్ధేశంతో కూడా ఇవన్నీ చేయొచ్చు.. మన నిజజీవితంలో హార్డ్‌కోర్ ఫాన్ అనే పదం వినే ఉంటాము. కానీ ఇక్కడ టాటూ ఆన్ చెస్ట్ వేయించుకునే అభిమానులు పొలిటికల్ సెక్టార్‌లో ఒక్క ఎట్ దిరేట్ ఆఫ్ యుసిబికి మాత్రమే ఉంటారు. దటీజ్ చంద్రబాబు నాయుడు

# 98వ వార్డులో గడప గడపకు వైఎస్సార్

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు





7లో

# వాల్తేరు రైల్వే పరిధిలోని ప్రాంతాల్లో మొక్కలు నాటిన డిఆర్‌ఎం అనూప్ సత్‌పతి



7లో




# ఘనంగా ముగిసిన నక్కలపుట్టు మోదకొండమ్మ జాతర



7లో

# అరకులోయలో ఘనంగా ప్రారంభమైన ఆదివాసీ సాంస్కృతిక సంబరాలు



7లో

# అంగన్వాడీ భవన నిర్మాణాలు జాప్యం చేస్తే కఠినచర్యలు

ఐటిడిఏ పిఒ వి.అభిషేక్ హెచ్చరిక



7లో

## నిషేధిత ప్లాస్టిక్ కలిగిన ఉన్న దుకాణాలకు అపరాధ రుసుము వసూలు

- ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో దాడులు 11లో

# భీమిలి ఫుట్‌బాల్ గ్రౌండ్, ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతుల కల్పన

జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



7లో

# ఐటిఐలో జాయిన్ చేయండి

## గ్యారంటీగా ఉద్యోగం లభించే అవకాశం పొందండి
## విజన్ ఐటిఐ కరస్పాండెంట్ జెవి ప్రభాకర్



పాయకరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త

పాయకరావుపేట విజన్ ఐటిఐలో చేరే విద్యార్దులకు పూర్తిగా ఉద్యోగఅవకాశాలు కల్పించే భాద్యత తమదని ఐటిఐ కరస్పాండెంటు జెవిప్రభాకర్, ప్రిన్సిఫాల్ కిషోర్ భరోసా ఇచ్చారు. మంగళవారంఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ ఐటిఐలో మొత్తం 180 వివిధట్రేడుల్లో ఖాళీలు ఉన్నాయని గతేడాది 180 సీట్లు విద్యార్దులతో భర్తీఅయ్యాయని వీరందరికీ ఐటిఐ పూర్తయిన తర్వాత క్యాంఫస్ ఇంటర్వ్యూలలోనే ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తమదని అన్నారు. గతంలో కూడా చాలామంది విద్యార్ధులకు తమ సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ ఏడాది కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమై ందని కౌన్సిలింగ్‌కు వెళ్ళేవిద్యార్దులు తమ విజన్ ఐటిఐ ఎంపికచేసుకుని గ్యారెంటీ ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు. సుమారు 5కోట్ల పెట్టుబడిపెట్టి తమ సంస్థలో అన్ని పరికరాలు ఏర్పాటుచేసి విద్యార్దులకు నైపుణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఇప్పుడు ఆన్‌లైన్‌ద్వారా పరీక్షలు జరుగుతున్న నేఫధ్యంలో ప్రతివిద్యార్ధి కష్టపడి చదివితేగాని పాస్‌అయ్యే అవకాశాలు ఉండవని అన్నారు. తమ సంస్థలో ప్రత్యేక శిక్షణాతరగతులు నిర్వహించి గత ఏడాది 100శాతం ఫలితాలు సాధించామన్నారు. ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్దులకు చదువుకాలం పూర్తయిన వెంటనే ఉద్యోగాలు వస్తున్నాయని అప్రంటీస్ చేసే సమయంలో కూడా వెయ్యి రూపాయల స్టైఫండ్ వస్తున్నట్లు ప్రభాకర్ తెలియచేసారు.

# దోమ కొంచెం.. వ్యాధి తీవ్రం

## పేట పిహెచ్‌సి వైద్యసిబ్బంది ర్యాలీ



పాయకరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త

మలేరియా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట పట్టణ పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం వైద్యసిబ్బంది ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. దోమల వల్లే ప్రబలుతున్న మలేరియావ్యాధి సోకకుండా అంతా తగిన విధంగా జాగ్రత్తలు పాటించాలని వైద్యసిబ్బంది చేపట్టిన ర్యాలీ ద్వారా తెలియజేస్తున్నారు. దోమ కొంచెం.. వ్యాధి తీవ్రం అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మలేరియా వ్యాదిలక్షణాలు ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించి తగిన చికిత్సల ద్వారా నయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ నాగేశ్వరరావు, ఈవోలు వెంకటరమణ, గణేష్, పిహెచ్‌ఎన్ శాంతకుమారి, హెచ్‌వి విజయకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పి, ప్రసాద్, సురేష్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం నుంచి భీమవరం వరకూ వారాహి రాష్ట్రయాత్ర

## విజయవంతం దిశగా నాదెండ్ల దిశానిర్దేశం

### - జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్‌కు యాత్రలో వాలంటీర్ కోర్ కమిటీ సభ్యునిగా చోటు



నక్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త

వారాహి రాష్ట్రయాత్రకు జనసేనపార్టీ రాజకీయవ్యవహారాలకమిటీ చైర్మన్ నాదెండ్లమనోహర్ దిశానిర్దేశం చేసారని ఈకార్యక్రమంలో భాగంగా వాటంటీర్‌కోర్ కమిటీ సభ్యుడుగా తనకు అవకాశం కల్పించినట్లు జనసేనపార్టీరాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ తెలియచేసారు. ఈ సందర్భంగా శివదత్ తెలియచేస్తూ ఈనెల 14వ తేదీనుండి అన్నవరంనుండి భీమవరంవరకూ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న వారాహియాత్ర నిర్వహణకు సంభందించి జనసేనపార్టీ రాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాలమేరకు నాదెండ్లమనోహర్ ప్రత్యేకసమావేశం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వారాహిరాష్ట్రయాత్ర విజయవంతం చేసేదిశగా పలుసూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 14వ తేదీన ముందుగా అన్నవరం శ్రీవీరవెంకటసత్యనారాయణ స్వామిదేవస్థానంలో ప్రత్యేకపూజలు దర్శన ం అనంతరం అదేరోజు సాయంత్రం కత్తిపూడిలో బహిరంగసభ నిర్వహణ ఉంటుందన్నారు. తదుపరి ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడరూరల్, కాకినాడఅర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పిగన్నవరం, రాజోలు, నరసాపురం, పాలకొల్లు, భీమవరంవరకూ యాత్రకొనసాగుతుందన్నారు. వారాహి రాష్ట్రయాత్ర నిర్వహణలో అనేక విభాగాలలో సుమారు 50 కమిటీలవరకూ కీలకపాత్ర పోషించడం ఉంటుందన్నారు. యాత్ర నిర్విఘ్నంగా కొనసాగేవిధంగా పార్టీ శ్రేణులు సుదీర్ఘంగా చేపట్టే ప్రత్యేక ప్రణాళికతో యాత్ర రూపొందించడం జరిగిందన్నారు. వారాహిరాష్ట్రయాత్ర విజయవంతం చేయడంలో తానుశాయశక్తులా క్రమించి తనవంతు పాత్ర పూర్తిస్థాయిలో పోషిస్తానని శివదత్ తెలిపారు. నాదెండ్ల మనోహర్‌కు శాలువాతో శివదత్ సత్కరించారు. వాలంటీర్ కోర్‌కమిటీలో తనను గుర్తించి తనకు మంచిబాధ్యతను అప్పగించిన పవన్‌కళ్యాణ్, నాగేంద్రబాబు, నాదెండ్లమనోహర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు జనసేనపార్టీరాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ ఈసందర్భంగా తెలియచేసారు.

# ఉపాధి హామీ చట్టానికి కేంద్రప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు పెంచాలి

నక్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త



కూలీలను ఆదుకుంటున్న ఉపాధిహామీ చట్టానికి కేంద్రప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరుతూ నక్కపల్లి మండలం నెల్లిపూడిలో ఉపాధి కూలీలతో జరిగిన సమావేశంలో ఏపిరైతుసంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఅప్పలరాజు డిమాండ్‌చేసారు. వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉన్న నేటితరుణంలో కూలీలను పనికల్పించి ఉపాధిహామీ పథకం ఆదుకుంటుందన్నారు. ఈచట్టానికి కేంద్రప్రభుత్వం భారీనిధులు కేటాయింపులు తగ్గించి కూలీల కడుపుకొడుతుందని తెలిపారు. కూలీలంతా ఐక్యంగా పోరాడి ఈచట్టాన్ని కాపాడుకోవాలని ముందుకు రావాలని సంవత్సరానికి 200రోజులు కూలిపనిదినాలు రోజుకు 600రుపాయిలు కూలి ప్రభుత్వం ఇచ్చేవిధంగా పోరాటాలు చేద్దామని పిలుపుచ్చారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు భరణికుమారు, సిఐటియు జిల్లానాయకులు మామిడినాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకమీదట ప్రతి సంఘానికి రూ10 లక్షల నుంచి 20లక్షల వరకూ బ్యాంకు రుణాలు

నక్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త



నక్కపల్లి మండల మహిళా సమైఖ్యనందు అనకాపల్లిజిల్లా డిఆర్‌డిఏ వైఎస్సార్ క్రాంతిపథకం ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీపతిరాజు జరిగిన సమైఖ్య సమావేశానికి హాజరయ్యారు. మహిళా సంఘ ప్రతినిధులతో ఈసమావేశంలో రోడ్డుభద్రత గురించి ట్రాఫిక్ నియమాలు పాటించడంపట్ల అలాగే మహిళల్లో కలిగే రక్తహీనత పోషకాహారం లోపం మిల్లెట్సురాగులు సజ్జలు జొన్నలు మొదలగు మిల్లెట్సులో ఉండే పోషకాహారం విలువలగురించి బాల్యవివాహాలు చిన్నతనం నుండే పిల్లలు మాదకద్రవ్యాలు అలవాటు పడకుండా వాలో చైతన్యం ... శ్రీనిధిఋణాలు బ్యాంకు ద్వారా పొందే రుణాలను సకాలంలో చెల్లించాలని ప్రతిసంఘానికి ఇకమీదట 10లక్షలనుండి 20లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించడం జరుగుతుందని నక్కపల్లి మండలం జిల్లాలోనే మోడల్‌మండలంగా పరిగణించి అన్నిఅంశాల్లోనూ ముందుస్థానం ఉండేవిధంగా పనిచేయాలని ప్రాజెక్టు సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం సునీత, ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణరాజు, సీసీలు ఉషారాణి, ఎస్‌ఎన్ మేనేజర్ కరుణానిధి, సిసిరాజు, ప్రకాష్, గ్రామసంఘం అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు.

# ఆమె పార్టీకిబలం.. ఆమెపై కార్యకర్తలకు నమ్మకం

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి జన్మదిన వేడుకలు

కొయ్యూరు, జూన్ 6, ప్రభాతవార్త



ఆమె టిడిపికి ఒక ఆదనపు బలమని, ఆమెపైనే కార్యకర్తలకు ఎంతోనమ్మకమని టిడిపినియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరిని ఉద్దేశించి మండల టిడిపిఅధ్యక్షుడు గోలిసింగిసత్యనారాయణ అభివర్ణించారు. మంగళవారం మండలంలో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి జన్మదినవేడుకలను టిడిపిశ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోలిసింగి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీకి, కార్యకర్తలకు, ప్రజలకు అందుగా ఉండే మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపిఎస్టిరాష్ట్రకార్యదర్శి కొర్రారామ్మూర్తి, సీనియర్‌నాయకులు సన్యాసిరావుదొర, కొర్రుపల్లుపాపమ్మ, కూసిసెట్టిచంద్రరావు, నవరంగివెంకటరావు, బూదరాళ్లనంద, సదర్ధసత్యనారాయణ తదితరనేతలు పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి

కొయ్యూరు, జూన్ 6, ప్రభాతవార్త



అరకుఎంపి గొడ్డేటిమాధవి బుధవారం సిఎంజగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. బుధవారం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుసమీక్షా సమావేశానికి విచ్చేసిన సిఎం జగన్‌ను పోలవరంలో కలిసిన అరకుఎంపి గొడ్డేటి మాధవి ఈ సంధర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ–పోలవరం ప్రాజెక్టునిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ ప్రాజెక్టుపూర్తయితే రాష్ట్రం సశ్యశ్యామలమవుతుందని అభిప్రాయపడ్డారు.

# మాతృశ్రీ గండిపోచమ్మవారి సన్నిధిలో ఎంపి మాధవి



కొయ్యూరు, జూన్ 6, ప్రభాతవార్త

దేవీపట్నంమండలం, గొందూరు గ్రామంలో కొలువైయున్న మాతృశ్రీ గండిపచమ్మ అమ్మవారిని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మితో కలిసి మంగళవారం అరకుఎంపి గొడ్డేటిమాధవి దర్శించుకున్నారు. ఇరువురు ప్రజాప్రతినిధులు కలిసి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆలయ అధికారులు ఎంపి,ఎమ్మెల్యేలను దుశ్శాలువాలు కప్పి ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఈసారైనా మెయిన్‌రోడ్‌కు మోక్షం లభించేనా..

## పాయకరావుపేట మెయిన్‌రోడ్డును పరిశీలించిన - విఎంఆర్‌డిఈ తాతాజీ
## మెయిన్‌రోడ్ ఎస్టిమేషన్ వేసి నిదుల మంజూరుకు రంగంసిద్ధం

పాయకరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త




అద్వాన్నంగా ఉన్న పాయకరావుపేట మెయిన్‌రోడ్డు ఎప్పుడు వేస్తారా అని ప్రజలు ఎదురుచూసున్న సమయంలో మంజూరైన నిదులు కాలాతాతం వల్ల వెనక్కి వెళ్ళిపోయాయి. దీంతో ప్రజాప్రతినిదులు అధికారులు పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. నిదులు మంజూరై 5ఏళ్లపైబమడినా మెచిన్‌రోడ్ వేయకపోండంపై ఇటు ప్రజాప్రతినిదులు అటు అధికారుల తాత్సారం స్పష్టంగా కనిపించింది. చిల్లరవర్తకులు కోర్టుకెక్కి సుమారు 5ఏళ్ళుపైబడింది. చిల్లరవర్తకులను కాదని రోడ్డువేయడానికి వీలులేదని కోర్టు తీర్పుఇచ్చిన విషయం తెలిసిందే. ఈనేఫద్యంలో ఎట్టకేలకు ఏడాది క్రితం అధికారులు ప్రజాప్రతినిదులు చొరవచూపి మరోకోర్టు తీర్పు తెప్పించారు. చిల్లరవర్తకులకు ప్రత్యామ్నాయంగా చూపి మెయిన్‌రోడ్ వేసుకోవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఏడాదినుంచి చిల్లరవర్తకులకు ప్రత్యామ్నాయం చూపించకపోవడంతో మెయిన్‌రోడ్డుకు మంజూరైన సుమారు 6కోట్ల నిదులు ఇటీవల వెనక్కిపోయిన విషయం తెలిసిందే.



దీంతో పాయకరావుపేట ప్రజల్లో మరింత ఆగ్రహ జ్వాలలు వెదజల్లాయి. ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిదులు గాని అధికారులనుగాని తిట్టని ప్రజలు లేరు. ఈనేఫధ్యంలో దానికి ప్రజాప్రతినిదులు అధికారులు స్పందించి ఉన్నతాధికారులలో ఒత్తిడితీసుకువచ్చినట్లు తెలిసింది. దీంతో మంగళవారం విఎంఆర్‌డిఎ ఇఈ తాతాజీ, డిఈ జెసిపిసింగ్, ఏఈ రవిశంకర్ పాయకరావుపేట తాసిల్దార్ జయప్రకాష్ తదితర అధికారులు వచ్చి మెయిన్‌రోడ్ పరిశీలించారు. గౌతమ్ ధియేటర్ జంక్షన్‌నుంచి వైజంక్షన్ వరకూ మొత్తం 19కిలోమీటర్లు ఉన్న పాయకరావుపేట మెయిన్‌రోడ్డు ప్రస్తుతం మెటీరియల్ ఖర్చులు ఎక్కువ అయిన నేఫద్యంలో ప్రస్తుత కాలానికి రీఎస్టిమేషన్ వేసి నిదులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈనిదులు ఎప్పుడు మంజూరుచేస్తారో లేక ఆలస్యం అవుతుందో వేచిచూడాలి. ఈప్రభుత్వహయాంలో మెయిన్‌రోడ్డు వేయకపోతే వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తంచేసే అవకాశాలు ఉన్నాయి. కాగా తాజాగావేసే మెయిన్‌రోడ్డు ఎలా ఉందో అదేరోడ్డుమీద మరమ్మత్తులు చేసి సుమారు కోటిరుపాయలు ఖర్చుతో రోడ్డువేయనున్నట్లు తెలిసింది. మెయిన్‌రోడ్ విస్తరణకు మంజూరైన నిదులు వెనక్కి వెళ్ళిపోవడంతో అంతమొత్తంలో మళ్ళీ నిదులు మంజూరు కావాలంటే ఎక్కువ సమయం పట్టేఅవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. అందువల్ల ప్రస్తుత వర్షాకాలం సమీపిస్తున్న నేఫద్యంలో ప్రజలకు ఇబ్బందిలేకుండా ఉండేందుకు విస్తరణ లేకున్నా మెయిన్‌రోడ్ వేసేందుకు అధికారులు సిద్ధం చేసినట్లు తెలిసింది. ఏదిఏమైనా మెయిన్‌రోడ్ విస్తరణ జరగకపోతే ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ నేఫద్యంలో ప్రజలకు కష్టాలు తప్పవు. దీనికి తోడు ఇటీవల మెయిన్‌రోడ్ విస్తరణ జరుగుతుందని చెప్పి అనేకమంది మెయిన్‌రోడ్‌కు ఇరువైపులా భారీఎత్తున కార్పోరేట్‌స్థాయిలో షాపులు ఏర్పాటుచేసారు. దీంతో ఈషాపులకు వచ్చే ప్రజల రద్దీతో మెయిన్‌రోడ్ కిక్కిరిసిపోతుంది. రెండు మూడు నెలలు అటూ ఇటూ అయినా మొత్తంమీద మెయిన్‌రోడ్ వేస్తారు. లేకపోతే ప్రజల ఆగ్రహం తప్పదు. చిల్లరవర్తకులకు మద్దత్తుగా నిలుస్తున్న బిజెపినాయకులు తోటనగేష్ చిల్లరవర్తకులకు న్యాయం చేయకపోతే మెయిన్‌రోడ్ విస్తరణ ఎలా జరుగుతుందో చూస్తాం అంటున్నారు. నిభందనలకు విరుద్దంగా మెయిన్‌రోడ్ విస్తరణ చేపడుతున్నందువల్లే చిల్లకరవర్తకులకు తాను అండగా నిలబడినట్లు నగేష్ తెలిపారు. ఇటీవల జరిగిన ఒకసమావేశంలో చిల్లరవర్తకులకు న్యాయం చేయకపోవడంవల్ల చిల్లరవర్తకుల కోసం హైకోర్టున్యాయవాది ద్వారా మెయినరోడ్ విస్తరణ పనులు అడ్డుకున్నది నేనేనని నాచిన్నతనంనుంచి మెయిన్‌రోడ్ మీద బ్రతికే చిల్లరవర్తకుల కష్టాలు తెలిసే తాను వారికి అండగా నిలబడ్డానని ఇటీవల జరిగిన ఒకన్యాయవాది అభినందనసభలో అన్నిపార్టీల ప్రజాప్రతినిదుల సమక్షంలో నగేష్ చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఈనేఫద్యంలో చిల్లరవర్తకులకు న్యాయం చేయకుండా మెయిన్‌రోడ్ విస్తరణ జరగడం అనేది అసాధ్యం. అలాజరిగిఉంటే ఈపాటికి జరిగేదని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు మెయిన్‌రోడ్‌విస్తరణ లేక ఉన్న మెయిన్‌రోడ్‌ను తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి దానిపై రోడ్డువేస్తారా వేచి చూడాలి. మెయిన్‌కోడ్‌ను పరిశీలించిన వారిలో తాసిల్దార్, సత్తిబాబు, వైసిపినాయకులు గారాప్రసాద్, జగతాశ్రీను తదితరులు పాల్గొన్నారు.


# మట్టి అనుమతులు రద్దుచేయాలి

పాయకరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం గుంటపల్లి ఆవట్యాంకులో మట్టిత్రవ్వి అనుమతులు పొందినదానికి విరుద్దంగా రియల్‌ఎస్టేట్‌ప్లాట్లకు ప్రయివేటు అవసరాలకు మట్టిని వినియోగిస్తున్న మట్టిమాఫియాదారులపై చర్యలు తీసుకోవాలని అలాగే వారికి ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని కోరుతూ మంగళవారం పాయకరావుపేట ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందచేసారు. ఈకార్యక్రమంలో ఏపిరైతుసంఘం అనకాపల్లిజిల్లాప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు, బత్తిన నాగేశ్వరరావు ఉన్నారు.

# అచ్చెర్ల శ్రీ తుంపాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ




కశింకోట, జూన్ 6, ప్రభాతవార్త

మంగళవారం కశింకోట మండలం, అచ్చెర్ల గ్రామంలో శ్రీ తుంపాలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పిలా గోవింద సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు విర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నైనంశెట్టి రమణ రావు ఆద్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్ని బాలాజీ, కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాసరావు, సిద్ధి రెడ్డి అప్పుడు, షేక్ దర్గా, వొమ్మి సత్యనారాయణ, నాని బాబు, కలగా సోమేశ్వర రావు, నైనం శెట్టి భూషణ్, దుద్దేటి శ్రీను, వెంకట అప్పారావు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: ఎంపీపీ కలగాని గున్నయ్య నాయుడు

కశింకోట జూన్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట మండల పరిషత్తు అభివృద్ధి కార్యలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్స వ సందర్భంగా మండల ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు ఆధ్వర్యంలో మెక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావర్ణాన్ని రక్షించి భావితరాల ప్రజలకు చక్కని వాతావర్ణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యాక్రమంలో ఎంపీడీవో వివి రవికుమార్ హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ రాజ్యలక్ష్మి సేవలకు గుర్తింపుగా సేవావజ్రంతో సత్కారం

యలమంచిలి, జూన్ 6 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మికంగా నియమించిన గ్రామవాలంటీర్లను ప్రోత్సహించేవిధంగా బాగాపనిచేసిన వాలంటీర్లకు గుర్తింపుగా సన్మానాలు సేవాపురస్కారాలు అందజేశారు. ఇందులో భాగంగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 6వ సచివాలయం 8వవార్డు క్లస్టర్ మారిశెట్టిరాజ్యలక్ష్మి సేవలను గుర్తించి ఎమ్మెల్యే యువిరమణరాజు, మున్సిఫల్‌చైర్పర్సన్ పిల్లారమాకుమారి, ఎంపిపి బొదుపుగోవింద్, వైస్‌చైర్మన్లు బెజవాడనాగేశ్వరరావు, గుప్త అభినందించారు. రాజ్యలక్ష్మి సేవలో గుర్తింపుగా సేవావజ్రంతో పాటు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కౌన్సిలర్ సిరా సాయిప్రసన్న, ఇంచార్జి పిశంకర్, తోటిసచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఆమెను అభినందించారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిగ్విజయంగా 9ఏళ్ల పాలన

## సీనియర్ కార్యకర్త శ్రీహరిరాజుకు సత్కారం



నక్కపల్లి, జూన్ 6 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9ఏళ్ల పాలన దిగ్విజయంగా పూర్తిచేసుకున్న శుభసంధర్భంగా మంగళవారం నక్కపల్లి మండలంలోని సీనియర్ కార్యకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజును బిజెపి కిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జి పాకలపాటి రవిరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధూళి నూకరాజు, మండల బిజెపిఅధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, శ్రీరంగంరమేష్, పోలినాటినానాజి, కామేశ్వరరావు, నున్నజ్యోతిబస్, కొల్నాటిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కోను లాభాల బాటలో నడిపించాలన్నదే లక్ష్యం

## ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి



అరకులోయ, జూన్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఆఫ్కోను బలోపేతం చేసి లాభాల బాటలో నడిపించాలన్నదే తమ లక్ష్యమని ఆఫ్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. అల్లూరి జిల్లా పర్యటనలో బాగంగా అరకులోయ కు విచ్చేసిన ఆయన సోమవారం స్థానిక ఆఫ్కో వస్త్ర దుకాణం ను పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, అనకాపల్లి, అరకు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ సూరిశెట్టి సూరిబాబు, అల్లూరి సీతారామరాజు జిల్లా పద్మశాలి చేనేత విభాగ అధ్యక్షులు గెడ్డం నర్సింగరావు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆఫ్కో వస్త్ర దుకాణాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వ ంలో బలోపేతం చేసి లాభాల బాటలో నడిపించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కాగా అరకులోయ లో ఆఫ్కో వస్త్ర దుకాణంలో సుమారు పది లక్షల వరకు అవకతవకలు జరిగినట్లు తమ దృష్టి కి వచ్చిందన్నారు. దుకాణంలో ఎంత వరకు అవకతవకలు జరిగాయి, దీనికి పాల్పడినది ఎవరు తదితర విషయాలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. అరకులోయ ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిందని, అటువంటి ప్రదేశంలో ఆఫ్కో దుకాణం తెరుచుకోకపోవడం బాదాకరమన్నారు. త్వరలోనే ఇక్కడి ఆఫ్కో దుకాణం ను ఆధునీకరించి, అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఆఫ్కో అనగానే నాణ్యతకు పేరని, అటువంటి ఆఫ్కో ద్వారా అమ్మకాలు ఎక్కువగా జరుపుకోవచ్చునన్నారు. అవకతవకలు జరిగిన దానిని రికవరీ చేస్తామన్నారు. కాగా ఆఫ్కో నిర్వహనకు ఏడాదికి సుమారు గా 18 కోట్లు ఖర్చవుతుందని, అయితే ఆదాయం మాత్రం మూడున్నర కోట్లు మా త్రమే వస్తుందని తెలిపారు. 2024 లో నష్టాన్ని పూర్చుకుని లాభాల్లో నడిచే విదంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేసారు. రాష్ట్రంలో ఉన్న పలు ఆఫ్కో దుకాణాలు ద్వారా రెండు కోట్లు వరకు నష్టం కలిగించదని చెప్పారు. ఇదిలా ఉండగా కార్మికుల రక్షణ కోసం కూడా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా గతంలో సొసైటీలో మృతి చెందిన వ్యక్తికి 12 వేల 500 ఇచ్చేవారని, అయితే గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో చెల్లించలేదని, ఆ బకాయిలును కూడా తాము చెల్లించేదుకు గాను తమ బోర్డు సమావేశంలో చెల్లించేందేకు తీర్మాణం చేసామని, అలాగే మృతి చెందిన వ్యక్తి కి చెల్లిస్తున్న 12 వేల 500 రూపాయిలు ను నేడు 25 వేల రూపాయిలు చెప్పున చెల్లించేందుకు బోర్డు సమావేశంలో తీర్మాణం చేసామని, ఇది 2023 ఏప్రిల్ నెల నుండి అమలవుతున్నట్లు తెలిపారు. మూలబడిన వ స్త్రాలను ప్రత్యేక డిసౌ ్కంట్లు ద్వారా అమ్మకాలకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాగా 2023 - 2024 లో 300 కోట్లు టార్గెట్ ను పెట్టుకున్నట్లు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఆఫ్కో కు గత వైభవం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆఫ్కో చైర్మన్ గంజి చిరంజీవి స్పష్టం చేసారు. కాగా ఆఫ్ ్కో చైర్మన్ అరకు పర్యటన సందర్భంగా జిల్లా చేనేత కుటుంబాలు, వైసీపీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయానికి చేనేత కుటుంబాలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆఫ్కో దుకాణం సందర్శనలో వైసీపీ సీనియర్ నాయకులు, జాతీయ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు సమర్ధి రఘునాథ్, మండల కన్వీనర్ పట్టాసి సంపత్, మండల ఉప ఎంపిపి కిల్లో రామన్న, పెట్టెలి సుంక్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యావికాశానికి విజ్ఞాన శిబిరం

గొలుగొండ జూన్ 6, ప్రభాతవార్త



విజ్ఞాన శిభిరం విద్యా వికాశానికి తోడ్పాటుగా నిలుస్తుదని వక్తలు అన్నారు. గొలుగొండ గ్రందాలయంలో 30రోజు కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిభరంను పలువురు సందర్శించి విధ్యార్ధులకు పుస్తక పఠనంపై అవగాహన కలిగించారు. కంబైండ్ స్టడీలో ఒకరికి ఒకరు తమ సందేహలను వ్యక్తపరచుకోనే అవకాశం ఉంటుదన్నారు. అలాగే మఖ్యంగా గ్రందాలయాల్లో చరిత్రను తెలియజేసే విజ్ఞాన దీపికలు ఉంటాయని వాటిగూర్చి అధికారి తెలియజేయాలన్నారు. చిట్టికథలు, పురాణగాదలే తెలుసుకోవాలన్నారు. అనతరం శిబిరంలో విధ్యార్దులకు బుక్‌రీడింగ్‌తో పాటు, డ్యాన్సు కాంఫిటేషన్ నిర్వహించారు. తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విధ్యను అభ్యసించే విధానం అవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ అధికారి రాజుబాబు, విధ్యార్ధులు పాల్గోన్నారు.

# నిత్యం ప్రజా సమస్యలపై పోరాటమే జనసేన




గొలుగొండ జూన్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తు చేపట్టిన జనంకోసం జనసేన కార్యక్రమం గొలుగొండ పంచాయితీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నర్సీపట్నం నియెజకవర్గ కన్వినర్ రాజాన సూర్యచంద్ర మాట్లాడుతూ గడచిన నాల్గు సంవత్సరాల్లో ఒక్క అభివృద్ధి పనైనా చేపట్టారని ప్రశ్నించారు. అలాగే గ్రామాలు అధ్యానంగా మారాయని, వీధికాల్వలు మురికి కూపాలుగా మారాయని అన్నారు. అరిల్లో రోడ్డు నాల్గు సంవత్సరాలుగా పూర్తి చేస్తామని గాలికబురులు చెబుతూ వస్తున్నారని ఏద్దేవా చేసారు. వారం రోజులు క్రితం అట్టహసంగా సర్వే జరుగుతున్నట్లు అర్బాటం చేసారని పనులు ఏక్కడ ప్రారంభించారో ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్ చూపాలన్నారు. గోప్పలు చేబుతూ అప్పులు చేస్తు బటన్ నోక్కే పనులు అత్ప ఈ ప్రభుత్వం చేసింది లేదన్నారు. గ్రామాల్లోకి రండి ప్రజలు మనసులో మాటలను వినండి అంటూ సూటి ప్రశ్నవేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గండెం దొరబాబు, సీనియర్ నాయుకులు రేగబల్ల సాంభశివ, అద్దేపల్లి గణేష్, వాసం వెంటేష్, సలాదుల ప్రసాద్, నారాయణరావు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి

## ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్



గొలుగొండ జూన్ 6, ప్రభాతవార్త

సంక్షేమ పధకాల సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి అని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. సాలికమల్లవరం పంచాయితీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గోని ప్రజలను కలుస్తు పధకాల మలు తీరును వివరించారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి అశయాలకు పనిచేసి రాభోవు ఏన్నికల్లో గెలుపుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యమాలను ప్రజలవద్దకు చేర్చి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా అర్హులకే సంక్షేయం చేరేలా ప్రభుత్వం కృషి చేసారన్నారు. అలాగే ప్రతీ యాబై కుటుంబాల అర్ధికి స్థితిగతులు మెరుగు పడేలా పాటుపడుతున్నారని అన్నారు. అతక మందు నర్సీపట్నం ఎమ్మెల్యేగా పెట్ల ఉమాశంకరగణేష్ నాల్గు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బ ంగా పంచాయితీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సిపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైసిపి ఎస్‌సి విభాగ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, పిఏసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు, సచివాలయాల కన్వినర్ కోరుప్రోలు ఫణిశాంతారాం, ప్రదాన కార్యదర్శి పత్తి రమణ, ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు మఖ్యనాయుకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## విజయసాయిరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్‌సిపి అనుబంధ విభాగాల సమావేశం

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇంచార్జ్ విజయసాయిరెడ్డి అధ్యక్షతన మంగళవారం అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమావేశం జరిగింది. ముందుగా ఇటీవల ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఈ సమావేశంలో నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చించారు. అనుబంధ విభాగాలలో ఖాళీగా ఉన్న పదవులను త్వరితగతిన భర్తీచేయ్యాలి. అలాగే గతంలో పార్టీ నిర్వహించిన జయహో బీసీ సమావేశం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ సమావేశాలు రాష్ట్ర స్థాయిలో నిర్వహణపై కూడా చర్చ జరిగింది. వివిధ సామాజిక వర్గాలకు, విభాగాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇంటింటికీ ప్రచారం ఎలా చెయ్యాలి అన్న దాని మీద చర్చించారు. అలాగే అనుబంధ విభాగాల అధ్యక్షులకు అదనంగా మరికొంత మందిని నియమించడంపై సాధ్యాసాధ్యాలపై ఈ సమావేశమంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అనుబంధ విభాగాల అధ్యక్షులు విజయసాయిరెడ్డికి ఈ నాలుగు అంశాలతో పాటు వివిధ అంశాలపై సలహాలు, సూచనలను చేశారు. అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2019 ఎన్నికలకు ముందు గెలుపు కోసం అనుబంధ విభాగాలు పార్టీ కోసం ఎలాపని చేశాయో.. అలాగే 2024 గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని పెలుపునిచ్చారు. పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలన్నారు. త్వరితగతిన పార్టీ అనుబంధ విభాగాల జోనల్ ఇంచార్జిలు, జిల్లా ప్రెసిడెంట్స్, మండల ఇంచార్జిల ఖాళీలను ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో సమన్వయం చేసుకుని అనుబంధ విభాగాల అధ్యక్షులు భర్తీ చేయాలి. జయహో బిసి మహాసభ ఎలా అయితే విజయవంతమైందో త్వరలో పార్టీ తలపెట్టిన ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, మహాసభలు విజయవంతం అయ్యేలా అనుబంధ విభాగాల అధ్యక్షులు కృషి చెయాలి.. ఏదైనా సమస్యలుంటే అనుబంధ విభాగాల అధ్యక్షులు తన దృష్టికి తీసుకురావాలని విజయసాయిరెడ్డి కోరారు. ఈ సమావేశానికి పార్టీ కేంద్ర కార్యాలయ ఇంచార్జ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాలలో ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి అన్ని అనుబంధ విభాగాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

కుప్పంలో ఒక్కడిగా మొదలై కొట్లాది మందికి చేరువై సాగిపోతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో మహోజ్వలంగా కడప శివారు అలంఖాన్ పల్లె వద్ద 1500 కి.మీ మైలురాయిని చేరుకున్న సందర్భంగా నారా లోకేష్‌కు శుభాభినందనలు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి కంచుకోటగా చెప్పుకునే కడపలో దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు జన సముద్రానిన తలపించేలా ఆత్మీయ నీరాజనాలతో లోకేష్‌కి స్వాగతం పలుకుతున్నారు. ప్రతీచోట ప్రజలకు భరోసా కల్పిస్తూ అడుగుగునా అన్ని వర్గాల వారినీ కలుస్తూ వారి కష్టాలను అడిగి తెలుసుకుంటున్నారు. వాళ్ళ మద్దతు కూడగట్టుకుంటున్నారు. సాయం కోసం వచ్చిన వారిని నిరాశపరచకుండా అప్పటికప్పుడు సాయం చేస్తూ ముందుకు సాగిపోతున్నారు. రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం యువత ఆలోచనలు అభిప్రాయాలను మీ మనోభావాలను నేరుగా వాట్సాప్ నెంబర్లో తనకు తెలియజేయాలని చెప్పి యువహృదయ నేతగా నిలిచారు. యువత, మహిళలు రైతులు వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, వివిధ సామాజికవర్గాలకు తాము ఏం చేస్తామనేది స్పష్టం చేస్తూ ముందుకెళుతున్నారు. కాళ్లకు బొబ్బలు వచ్చినా వాటిని సైతం లెక్కచేయకుండా ముందుకు సాగిపోతూ 1500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో అతలాకుతలమైన రాష్ట్రాన్ని మళ్ళీ దేశంలో అగ్రగామిగా సస్యశ్యామలంగా రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తేవాలన్న లక్ష్యంతో ప్రారంభమైనా ఈ యువగళంగా మారింది. రాష్ట్ర ప్రజలందరి ఆశ, ఆకాంక్షలతో మీరు ముందుకు సాగిపోవాలని మీ 4000 కిలోమీటర్లు గమ్యం దిగ్విజయంగా పూర్తిచేయాలని మనసారా కోరుకుంటున్నాను.

## వాల్తేరు రైల్వే పరిధిలోని ప్రాంతాల్లో మొక్కలు నాటిన డిఆర్ఎం అనూప్ సత్‌పతి

జ్ఞానాపురం, జూన్ 6 ప్రభాతవార్త

వాల్తేరు రైల్వే పరిధిలోని ప్రాంతాల్లో డిఆర్ఎం అనూప్ సత్‌పతి మొక్కలు నాటడం, వాకర్స్‌పార్కును మంగళవారం ప్రారంభించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా డిఆర్ఎం కాలనీ వెనుక ఉన్న డాల్ఫినోస్ కాలనీతో పాటు మర్రిపాలెం నార్త్ కాలనీలో భారీస్థాయిలో మొక్కల నాటే కార్యక్రమానికి డిఆర్ఎం అనూప్ సత్‌పతి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అనూప్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలన్న నినాదంతో ఆయన పర్యావరణ సమతుల్యతపై కార్యక్రమాలు చేపడుతున్నట్టు ప్రకటించారు. అలాగే రైల్వే కాలనీల్లో భారీగా మొక్కలు నాటే కార్యక్రమానికి పెద్దపీట వేస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే కొత్తగా నిర్మించిన పిల్లల పార్కును కూడా డిఆర్ఎం కార్యాలయం వెనుక ప్రారంభించారు. పార్కు నిర్మించిన ప్రదేశం గతంలో తుప్పలు, పాములు ఇలా అనేక దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉందన్నారు. డిఆర్ఎం అనూప్ ఈ విషయాన్ని గుర్తించి మంచి పార్కుగా తీర్చిదిద్దారు. పార్కులో ఓపెన్ జిమ్‌ను కూడా డిఆర్ఎం ప్రారంభించారు. ఈ పార్కుకు ఆనందోద్యామం అనే నామకరణం చేశారు. అలాగే రైల్వే స్టేడియంలో వాకర్స్ పార్కును ఆయన ప్రారంభించారు. కోవిడ్-19లో ఈ పార్కును మూసివేశారు. అనంతరం తిరిగి తాజాగా డిఆర్ఎం ఈ పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే మహిళా అధ్యక్షురాలు, డిఆర్ఎం సతీమణి పారిజాత సత్‌పతి కూడా పాల్గొని మొక్కలనాటి రైల్వే పర్యావరణ హితం కోరుతుందని పేర్కొన్నారు.

## 98వ వార్డులో గడప గడపకు వైఎస్సార్

పెందుర్తి, ప్రభాతవార్త

98వ వార్డు వైఎస్సాఆర్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు వైఎస్సాఆర్ ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం కాపుదిబ్బ ప్రాంతంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గడప గడపకు వీళ్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అడిగిన వాటికి సమాధానం చెబుతూ జగన్ అన్న ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమం అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎక్కువగా పంచగ్రామాలు భూసమస్య కోసము మరియు ఇల్లు రిపేర్లు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో ఈ సమస్యను జగన్ అన్న ప్రభుత్వం పరిష్కరిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, ఎర్ర వరహానరసింహం, కర్రి అప్పలస్వామి,పీతల అప్పలరాజు, దొంతల సంతోష్, జోనల్ కమిషనర్ గోపాలకృష్ణ సి.ఐ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాది సచేతన చలనశీల ప్రజాస్వామ్య వ్యవస్థ

5వ పేజీ తరువాయి

కొత్త ప్రపంచ ఆర్థికశక్తిగా అవతరించడం గిట్టని అనేకమంది ఇండియాలో ప్రజాస్వామ్యం ఆరోగ్యం లేదా నాణ్యతపై అప్పుడప్పుడూ అనుమానాలు వ్యక్తం చేస్తూ వివాదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. 1950 జనవరిలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక పార్లమెంటుకు 17సార్లు ఎన్నికలు జరిగాయి. కొన్నిసార్లు ఎన్నికల సమయంలో అధికారంలో వున్న పాలకపక్షాలు విజయ సాధించి మళ్ళీ అధికారంలోకి వచ్చాయని అన్నారు. అలాగే 20కి పైగా ఉన్న అనేక రాష్ట్రాల్లోనూ అధికారం ఎన్నికల ద్వారానే వివిధ పార్టీల మధ్య బదిలీ అవుతోందని అన్నారు. ఏడున్నర దశాబ్దాల స్వల్ప చరిత్రలోనే బయటపడిన ప్రజాస్వామ్యమే భారత్ ప్రాణం 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత కొన్ని రాష్ట్రాల్లో కేంద్రంలోనూ ప్రభుత్వాలు సుస్థిరంగా పనిచేస్తూ ముందుకు వెళ్లలేకపోయిన సందర్భాలు కూడా ఉన్నమాట నిజమేనని విజయసాయిరెడ్డి అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఏ పార్టీకి ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ రానప్పుడు భిన్న రాజకీయపక్షాల మధ్య అంగీకారం కుదరకపోవడంతో పదే పదే రాష్ట్రపతి పాలన విధించిన సందర్భాలూ లేకపోలేదు. కానీ ఇంచుమించు గతం ఈ మధ్యకాలంలో రాజకీయ అస్థిరత కారణంగా రాష్ట్రపతి పాలన విధించిన సందర్భాలు దాదాపు లేవనే చెప్పవచ్చు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి అవసరమైన సాధారణ మెజారిటీ రాని పరిస్థితులు చూశాం. 1984 డిసెంబర్ పార్లమెంట్ ఎన్నికల తర్వాత జరిగిన 7ఎన్నికల్లో ఏ పార్టీకి రాకున్నా ప్రభుత్వాలు సాఫీగానే నడిచాయని అన్నారు. పూర్తి పదవీకాలం వరకు ప్రభుత్వాలు నడకపోయినా ఆర్థిక వ్యవస్థను దేశాన్ని కలవరపెట్టే సంక్షోభం ఎప్పుడూ తలెత్తలేదని అన్నారు. 1991 నుంచి 2014 వరకూ కేంద్రంలో మైనారిటీ లేదా సంకీర్ణ ప్రభుత్వాలే కొనసాగినా ప్రజాస్వామ్యం నాణ్యత లేదా ఆరోగ్యం సన్నగిల్ల లేదు. దాదాపు పాతికేళ్ల తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఒకపార్టీకి పూర్తి మెజారిటీ వచ్చిన 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో నేను గుర్తుచేశారు. ఓ పక్క ఇండియా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించిందని అన్నారు. ఈ సానుకూల పరిస్థితుల్లో కూడా భారత ప్రజాస్వామ్యంపై అనుమానాలు రేకెత్తించడం అన్యాయమని అన్నారు. అందుకే ఇండియాలో ప్రజాస్వామ్యం సచేతనంగా ఉందని ఈ వాస్తవం స్వయంగా చూడడానికి న్యూఢిల్లీ వెళ్లి రావాలని అమెరికా అధికారి సలహా ఇవ్వడం శుభసూచకమని విజయసాయిరెడ్డి అన్నారు.

## సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ సూపర్ స్టార్ రన్వీర్‌సింగ్‌తో తన కొత్త లివ్ ఇట్ లార్జ్ క్యాంపెయిన్

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ ఎల్లప్పుడు కలలు కనే వారికి సాధించే మరియు ఘనంగా జీవించటంలో బ్రాండ్ ఒక మార్గదర్శి తన ప్రస్థానాన్ని ప్రారంభించటంతో ఈ ఏడాది ఒక మైలురాయిని సూచిక విజయానికి మార్గాలను పునర్నిర్వచిస్తూ నేటి తరం జనరేషన్ లార్జ్ యొక్క స్ఫూర్తి ప్రవర్తను ఈ క్యాంపెయిన్ రూపొందిస్తున్నది. ప్రభావవంతమైన ఈ కొత్త క్యాంపెయిన్‌లో బాలీవుడ్ పవర్ హౌస్ సూపర్‌స్టార్ రన్ వీర్ సింగ్ కనిపిస్తారు.వియ లివ్ ఇట్ లార్జ్ ఈ ఫిల్మ్‌లో అంతర్జాతీయ క్రికెటింగ్ స్టార్స్ సూర్యకుమార్ యాదవ్ ఏబీడి విలియర్స్ కూడా కనిపిస్తారు. కొత్త బ్రాండ్ క్యాంపెయిన్ విడుదల సందర్భంగా మాట్లాడుతూ కార్తీక్ మొహింద్ర సీఎంఓ పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఇలా అన్నారు. రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ జీవించడానికి స్ఫూర్తి ఇచ్చే ఒక చారిత్రాత్మక బ్రాండ్‌గా నిలిచి ఉన్నది మదిమ తిపని నేటి తరపు స్ఫూర్తి క్యాంపెయిన్ ఒకసి పట్టుకున్న ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. జీవితపు అనుభవాలను మరింతగా ఎక్కువగా ఆందించాలని కోరుకుంటోంది.


## వర్జిన్ అట్లాంటిక్ కొత్తగా బెంగళూరుకి రోజువారీ ఫ్లైయింగ్

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

వర్జిన్ అట్లాంటిక్ భారతదేశంలో తన విస్తరణను ప్రకటించడానికి సంతోషిస్తోంది. లండన్ హీత్రూ నుంచి బెంగళూరుకి కొత్త రోజువారీ విమానయానంతో వినియోగదారులకు గతంలో కంటే ఎక్కువ ఎంపికలను అందిస్తోంది. 2019 నుంచి వర్జిన్ అట్లాంటిక్ భారతదేశానికిసామర్ధ్యాన్ని 250 శాతం పెంచింది. ఐది యుఎస్ వెలుపల ఎయిర్‌లైన్స్ అతిపెద్ద వృద్ధి ప్రాంతం అని దేశం పట్ల దాని నిబద్ధతను సూచిస్తుంది. మార్చి 31వ తేదీన ప్రారంభించబడిన ఈ కొత్త సర్వీస్ ఎయిర్‌లైన్స్ అంతర్జాతీయ నెట్వర్కు పెంచుతోంది. మహమ్మారి తర్వాత వర్జిన్ అట్లాంటిక్ తిరిగి పెరగడంతో బెంగళూరు లండన్ హీత్రో ఢిల్లీల మధ్య నెలకొల్పబడిన డబుల్ రోజువారీ సేవలను పూర్తి చేస్తుంది. భారతదేశం అంతటా 34 గమ్యస్థానాలను కవర్ చేసే భారతదేశంలోని ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోతో కోడ్‌షేర్ పెరుగుతుంది.

## రైలు ప్రమాదంలో తప్పిపోయిన బాలుడు ఆచూకీ తెలపండి

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



ఒడిస్సా రైలు ప్రమాదంలోఫోటోలని చిన్నారి బాలుడు తప్పిపోయాడని, బాలుడికోసం చుట్టుపక్కల ఆసుపత్రుల్లో వెతకడం జరిగిందని, ఎవరికైనా ఆచూకీ ఈ బాలుడి ఆచూకీ తెలిస్తే వారి కుటుంబసభ్యుల సెల్ ఫోన్ నెంబర్ 98518006550లో సంప్రదించాలని కోరారు.

## భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్, ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతుల కల్పన

### జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

భీమిలి ఫుట్‌బాల్ గ్రౌండ్, ఇండోర్ స్టేడియంలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఒకటవ జోన్ పరిధిలోని తగరపువలస, భీమిలిలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి లోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విన్నపం మేరకు ఫుట్ బాల్ గ్రౌండు, ఇండోర్ స్టేడియంలలో మౌళిక వసతులైన విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్, తాగునీరు, ప్రహరీ మొదలైనవి కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముందుగా అత్యవసర పనులకు అంచనాల తయారుచేసి అనుమతి తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తగరపువలస దివిస్ పార్క్ ప్రధాన కాలువకు వెంటనే షిల్ట్ తీయించి శుభ్రపరచాలన్నారు. భీమిలి ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వ, ప్రైవేట్ గోడలపై వ్యాపార ప్రకటనలు అతికించి ఉన్నాయని, వాటిని వెంటనే తొలగిస్తూ సంబంధిత వ్యాపార ప్రకటనల యజమానుల నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమిలి డంపింగ్ యార్డ్ ను సందర్శించి అక్కడ సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలించి వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. డంపింగ్ యార్డ్ లోని వ్యర్ధాలను ఎప్పటికప్పుడు కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని శానిటరీ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. భీమిలి ప్రధాన రహదారులు సరిగా శుభ్రం చేయడంలేదని, ప్రధాన రహదారులను వెంటనే శుభ్రపరచాలని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రామును ఆదేశించారు. ప్రతి బుధవారం నిర్వహించే యువజన చార్జీల డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి వసూలు వేగవంతం చేయాలని శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు.

## అంగన్వాడీ భవన నిర్మాణాలు జాప్యం చేస్తే కఠిన చర్యలు

పాడేరు, జూన్ 6, ప్రభాతవార్త

అంగన్వాడీ భవన నిర్మాణాలలో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ పరిధిలో అంగన్వాడీ భవన నిర్మాణాలు నాడు నేడు పనుల పురోగతిపై సిడిపిఓలు, సూపర్ వైజర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 128 కొత్త అంగన్వాడీ భవన నిర్మాణాలకు అనుమతులిచ్చి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ విడుదల చేసిందన్నారు. రెండవ విడత రివాల్వింగ్ ఫండ్ జమ చేయడం జరిగిందని నేటికి గోతులు, గొయ్యిలు స్టాయిలోనే నిర్మాణపు పనులు ఉన్నాయని అన్నారు. 20 భవనాలు మాత్రమే రూఫ్ స్థాయి పనులు పూర్తి చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాడేరు నియోజక వర్గంలో 15 అంగన్వాడీ కేంద్రాలు, అరకువ్యాలీ నియో జక వర్గంలో 30 అంగన్వాడీ కేంద్రాలు పునాదుల స్టాయిలో ఉన్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలకు సిడిపిఓలు, సూపర్ వైజర్లు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. 11 మంది సిడిపిఓలు, 62 మంది సూపర్ వైజర్లు ఉన్నారని అన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను భవన నిర్మాణాల వేగంగా పూర్తి చేయడానికే ప్రభుత్వం నియమించిందని భవన నిర్మాణాలు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లపైనే ఉందన్నారు. మహిళా పోలీసులు పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. నాణ్యమైన భవన నిర్మాణ సామగ్రి కొనుగోలు వేయాలని స్పష్టం చేశారు. మన బడి నాడు-నేడు పాఠశాలలకు సిమెంటు సరఫరా చేయడం జరిగిందని అవసరమైతే ఆయా పాఠశాలలను సిమెంటు తీసుకుని పనులు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, గిరిజన సంక్షేమశాఖ ఇఇడి, వి.ఆర్.ఎం.రాజు, 11 మండలాల సిడిపిఓలు, సూపరిండెంట్ జి.ఆర్.సి. హెచ్.మూర్తి, సూపర్‌వైజర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ పథకాన్ని అమలు చేయాలి.. మత్స్యకారుల విన్నపం...

ఎస్.రాయవరం, జూన్ 6, ప్రభాతవార్త



గత టిడిపి ప్రభుత్వంలో బీసీల కొరకు ప్రవేశపెట్టిన ఆదరణ పథకంలో భాగంగా మత్స్యకార గ్రామమైన రేవుపోలవరం గ్రామ మత్స్యకారులు చేపల వేటకు సంబందించిన వలలు, ఇతర పనిముట్లు నిమిత్తం ఎనభై మంది దరఖాస్తు చేసుకుని సుమారు రెండు లక్షల రూపాయలకు పైగా డిడిల రూపంలో ప్రభుత్వానికి డబ్బులు కట్టామని, కానీ ఇప్పటి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పథకాన్ని కొనసాగించకుండా, కట్టిన రుసుము తిరిగి ఇవ్వకుండా మత్స్యకారులకు అన్యాయం చేయడం తగదని మండల తెదేపా అధ్యక్షులు అమలకంటి అబద్దం తెలిపారు. మత్స్యకారులతో కలిసి స్థానిక ఎంపిడివోను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి మత్స్యకారులకు న్యాయం జరగలేదని, అధికారులకు ఎన్నోమార్లు విన్నవించుకున్నప్పటికి పట్టించుకోవడం లేదని, కాబట్టి ఇప్పటికైనా ఈ సమస్యపై స్పందించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడ లోవరాజు, గంపల అప్పన్న, ఎరిపల్లి రమనబాబు, చేపల గోవిందు, గనగల్ల గోపాల కృష్ణ, ఏరిపల్లి జగదీష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుస చోరీలు... పట్టించుకోని అధికారులు

యలమంచిలి, జూన్ 6, ప్రభాతవార్త

గత కొంతకాలంగా పట్టణంలో వరుస చోరీలతో భయాందోళనకు పట్టణ ప్రజలు గురవుతున్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా వరుస చోరీలు జరుగుతున్నా పోలీస్ అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదని భయాందోళనకు గురవుతున్నారు. కొద్దిరోజుల కిందట బ్యాంకు వద్ద చోరీ సంఘటన వరకు ముందే పట్టణంలో పలు ప్రాంతాల్లో చోరీలు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజామున యలమంచిలి కొత్తపేట రామాలయం ప్రాంతంలో ఒక ఇంటిలో సుమారు ఎనిమిది లక్షలు విలువ చేసే వీడియో కెమెరా ఫోటో కెమెరా రెండు సెల్ ఫోన్లు చోరీ గురయ్యాయి. పట్టణంలో ఈ విధంగా చోరీలు జరగనంత పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చోరీలపై నిఘా పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేలకొరిగిన కరెంటు విద్యుత్ స్తంభాలు

యలమంచిలి, జూన్ 6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో సాయంత్రం 6గం.కు సమయంలో భారీ ఈదురుగాలి వర్షం పడడంతో పట్టణంలో పలు ప్రాంతాల్లో కొబ్బరి చెట్లు కరెంటు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పట్టణమంతా అంధకారంలో నెలకొంది. లోకమామ గుడి సమీపంలో చెట్టు సంఘం పక్కకు వాలిపోయింది. స్థానిక ఓరుగంటి వారి రోడ్డుకి అడ్డంగా పలు చెట్లు నేలపై కొబ్బరి చెట్టు పక్కనే ఉన్న బిల్డింగ్ పై పడింది. రంగా వారి వీధిలో రోడ్డుకి అడ్డంగా విద్యుత్ వైర్ల నుంచి చెట్లు నేలకొరిగాయి. సాయంత్రం 6 నుండి విద్యుత్ సరఫరా నిలవడంతో పట్టణమంతా అంధకారంలో ఉంది. విద్యుత్ శాఖకు భారీగా నష్టం వాటిల్లే సూచనలు కనిపిస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్‌ను పునరుద్దించే పనిలో నిమగ్నమయ్యారు.

## నర్సీపట్నం వ్యవసాయ శాఖ (ఏడిఏ)గా శ్రీదేవి




నర్సీపట్నం, జూన్6, ప్రభాతవార్త

నర్సీపట్నం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడిఏ)గా టి.శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం విత్తనాలు సీజన్ కావున రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ పంటల విషయంలో కావలసిన సమాచారాన్ని రైతు భరోసా కేంద్రాల్లో పొందాలని పేర్కొన్నారు. సబ్సిడీతో విత్తనాలు పంపిణీ ఉంటుందన్నారు.

## విద్యార్థులకు అవగాహన

నర్సీపట్నం, జూన్6, ప్రభాతవార్త




నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు పిల్లలకు వ్యాయాయంపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి శ్రమ ఎంతో అవసరమని తెలిపారు. పిల్లలకు ఇంగ్లీష్ అక్షరాలతో జంబ్లింగ్ గేమ్, పదాల కూర్పు చేయించారు. పిల్లలకు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి పి. దమయంతి పిల్లలచేత దేశభక్తి గీతాలు పాడించారు. పిల్లలు చేసిన క్రాఫ్ట్ వర్క్ చూసి వాటికీ చిన్న చిన్న సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన నక్కలపుట్టు శ్రీ మోదకొండమ్మ జాతర

పాడేరు, జూన్ 6, ప్రభాతవార్త

పాడేరు మండలం కిండంగి పంచాయితీ నక్కలపుట్టు శ్రీ మొదకొండమ్మ అమ్మవారి అనుపు మహొత్సవాలను ఘనంగా జాతర నిర్వాహకులు నిర్వహించారు. నక్కలపుట్టు జంక్షన్ వద్ద శతకం పట్టు వద్ద ప్రతిష్టించిన అమ్మవారి ఉత్సవ విగ్రహనికి, పాదాలకు, ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శతకం పట్టు నుంచి మందు గుండు సామాగ్రి కాల్చుతు భారీ ఊగింపుగా అమ్మవారి ఆలయం వరకు అనపు ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి అనుపు ఉత్సవంలో సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి విశ్వనాధ్, బొర్రా నాగరాజు, ఎంవివి ప్రసాద్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్రీ రమణ, శంకర్, జానపరెడ్డి శ్రీను, వెంకట్, కొట్టల త్రినాద్, అప్పారావు, భూపాల్, కృష్ణంరాజ్ తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మట్టి ట్రాక్టర్లు పట్టివేత



### కేసు నమోదు చేసిన అధికారులు

ఎస్.రాయవరం, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పారాపల్లి గ్రామ చెరువులో ఎటు వంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మండల తహాశీల్దార్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే దార్లపూడి గ్రామంలో అక్రమ ఇసుక తరలిస్తున్న ఏడు ఎడ్ల బళ్ళను పట్టుకుని పోలీసులకు అప్పగించి, కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, మట్టి, ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



## ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసాచారి

నర్సీపట్నం, జూన్6,ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్‌గా డి.శ్రీనివాసాచారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రెంటిస్ ద్వారా విద్యార్థులను శిక్షణ పొందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అత్యధిక శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు.

## అరకులోయలో ఘనంగా ప్రారంభమైన ఆదివాసి సాంస్కృతిక సంబరాలు

అరకులోయ, జూన్ 6, ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అరకులోయలో మంగళవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సాంస్కృతిక సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించడమే కాకుండా, బాహ్య ప్రపంచానికి తెలియజేయాలన్న సంకల్పంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక గిరిజన మ్యూజియం సమీపంలో ప్రారంభమైన ఆదివాసి సాంస్కృతిక సంబరాలు మూడు రోజులపాటు జరగనున్నాయి. కాగా ఘనంగా ప్రారంభమైన ఆదివాసి సంస్కృతిక సంబరాలను మాజీ రాజ్యసభ సభ్యుడు పెనుమల్లి మధు ప్రారంభించగా, వేదికలో మొదటి రోజు థింసా, మోడల్ థింసా, గిరిజన బాలల నృత్యం, బుడియా నాటకం మయూరి థింసా, కోలాటం కొమ్ముకోయ తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా సంబరాలను గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్ దేవ్, గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరసయ్య, యుటిఎఫ్ రఘునాథ్, యుటిఎఫ్ అధ్యక్షులు చిట్టిబాబు, గిరిజన కళాకారుల సంఘం కన్వీనర్‌కి జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణ హక్కులకై పోరాటం, స్వయం సాధన అనే లక్ష్యంతో గిరిజన సంఘం పనిచేస్తుందన్నారు. 8వ రాష్ట్ర మహాసభలను పరిష్కరించుకొని గిరిజన సంస్కృతిక సంబరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా గిరిజన కలలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి, ప్రదర్శనలు ఇచ్చి, భవిష్యత్ తరాలకు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను అందించేందుకు సంబరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కాగా అటవీ హక్కుల చట్టమును పటిష్టంగా అమలు చేయాలని, నూతన అటవీ పాలసీ విధానం రద్దు చేయాలని, ఒకటి /70 చట్టంను పటిష్టంగా అమలు చేయాలని, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని, అక్రమ మైనింగ్‌ను రద్దు చేయాలని, గిరిజనులకు విద్య వైద్యం పూర్తిస్థాయిలో ఉండాలని, గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని తదితర డిమాండ్లపై ఈనెల 8, 9 తేదీల్లో జరిగిన ఉన్న ఎనిమిదవ రాష్ట్ర మహాసభల్లో చర్చించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఆదివాసీ సంస్కృతిక సంబరాల్లో నాయకులు వి.ఉమామహేశ్వరరావు, కె.రామారావు, పి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి: ఎంపిడిఓకి ఫిర్యాదు

కూనవరం, జూన్ 6, ప్రభాతవార్త



ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌పై తగిన చర్యలు తీసుకోవాలంటూ రెండు గ్రామాల ప్రజలు ఎంపీడీవో శ్రీనివాసరావుకు మంగళవారం వినతిపత్రం అందించారు. గొమ్ముగూడెం, కుమారస్వామి గూడెం గ్రామాలకు చెందిన గ్రామస్తులు మర్రిగూడెం పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్ 15 గ్రూప్ సభ్యులు పని చేస్తుండగా ఒక గ్రూపుకు మాత్రమే పని చేసినా చేయకుండా పని దినాలు అధికంగా చూపిస్తూన్నారని ఎండిఓకి చెప్పారు. ఆ ఒక్క గ్రూపు సభ్య లు కూడా ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులని దీనిపై గ్రామస్తులు నిలదీయగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విచారణ చేసి అతనిపై తగినచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గిరిజన రైతులకు మొక్కలు పంపిణీ చేసిన గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ



గూడెంకొత్తవీధి, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలో పెదవలస గ్రామ పరిధిలో గిరిజన రైతులకు గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వ ర్యంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సహాయంతో వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని సంస్థ సభ్యులు తెలియజేశారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చిన్న, పురుషోత్తం నాయుడు, పంచాయితీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ పూజారి బాలరాజు రైతులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేక గిరిజన పసుపు రైతు దిగులు

### గిరిజన రైతంగ సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు : మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి, జూన్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో గిరిజనులు పండించిన పసుపు పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోవడంతో పసుపు పండించిన రైతులు అతి తక్కువ ధరకు వ్యాపారులకు అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారని పలు పత్రికలలో వార్తలు ప్రచురించినప్పటికీ మన్యం ప్రజాప్రతినిధులు అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని రైతాంగ సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. రెండేళ్లు కష్టపడి సాగు చేసి పసుపు పండించిన గిరిజన పసుపు రైతులకు గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయకపోవడంతో కూలి కూడా గిట్టడం లేదని గిరిజన రైతులు ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయనన్నారు. భవిష్యత్తులో పసుపు పంట పండించాలా వద్ద అనే ఆలోచనలో రైతులు పడ్డారని రైతాంగ సమస్యలు గుర్తించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు.

## ప్రతి సమస్యకూ పరిష్కారం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి


పాడేరు, జూన్ 6,ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని లోకిటుముల, కిటుముల,తగ్గిమెట్ట,పాలకొండ, కోరాపల్లి-2, అరగడపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 242 గడపలను శాసన సభ్యులు సందర్శించడం జరిగింది. ఆయా గడపలలో ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు పొందడంలో పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. అర్హత ఉండి కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాల పొందిన వారు ఉంటే గ్రామ సచివాలయంలో సంప్రదించి సంక్షేమ పథకాల పొందాలని సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం ద్వారా తాము ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడిందని, ఈ సందర్భంగా గిరిజనులందరి తరపున సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మసాడి రాజులమ్మ, స్థానిక ఎంపీటీసీ అంగనైని నానాజీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, సీదరి కొండబాబు, కే కోడాపల్లి సర్పంచ్ వెంకటరమణ, లవ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సింగర్బ సర్పంచ్ మసాడి గంగరాజు, సింగర్బ ఎంపిటిసి పాంగి చిట్టిబాబు, వంజరి సర్పంచ్ వంతల శివ, సింగర్భ కన్వీనర్ వండ్లపు సూర్య ప్రకాష్ నాయుడు, సీనియర్ నాయకులు వంతల కృష్ణారావు, మసాడి పెద్ద బాలన్న, జర్ర కొండబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలు లేని సమాజమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలి

ముంచంగిపుట్టు, జూన్ 6, ప్రభాతవార్త



మాతా శిశు మరణాలు లేని సమాజమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ బాష అన్నారు. మండలంలో పరిధిలో గల కిలగాడ పీహెచ్‌సీను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మలేరియా, టైఫాయిడ్, క్షయ, కుష్టు, వ్యాధుల నమోదు రికార్డులను తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో జరుగుతున్న ఆశా డే సమావేశంలో పాల్గొన్న ఆయన ఆశా కార్యకర్తలతో మాట్లాడి గిరిజన గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహణ, గర్భిణులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 5 నుంచి 17వ తేదీ వరకు 5 యేళ్ల లోపు చిన్నారులలో అతిసార గుర్తింపు కార్యక్రమం వైద్య సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ముంచంగిపుట్టు సీహెచ్‌సీ, ఎస్ఎన్‌సీయూ కేంద్రాన్ని పరిశీలించి, రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసవాలపైవైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో వైద్య సేవలు అందించాలని, వ్యాధులతో నడవలేని, కదలలేని రోగుల పరిస్థితి ముందే గుర్తించి ఆసుపత్రులకు తరలించాలని ఆయన అన్నారు. రానున్న ఎపిడమిక్ సీజన్ కోసం ముందస్తుగానే మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు నమోదు పరిస్థితి ముందే గుర్తించి స్ప్రేయింగ్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని, వైద్య సేవలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కించాయిపుట్టు గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. గ్రామస్తులతో మాట్లాడి ఫ్యామిలీ డాక్టర్ ద్వారా అందుతున్న వైద్యంపై తెలుసుకున్నారు.

07-06Pg6exHMNWJQE:Layout 1 6/7/23 12:13 AM Page 1



# ఈ మండపం ఎంత కాలానికి పూర్తి చేస్తారు?

## యేళ్లుగా సాగుతూనే ఉన్న నిర్మాణం

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వారి నిర్లక్ష్యానికి నిదర్శనం రాజగోపురం,బిక్షాల గాలిగోపురం మధ్య ఏళ్ళ తరబడి సాగుతూనే ఉన్న 'వాహనాల మండపం' నిర్మాణం.రూ.కోటి అంచనాలతో నిర్మిస్తున్న వాహనాల మండపం నిర్మాణాన్ని అధికారులు స్థపతి ఆదేశాలంటూ కుడివైపు 30 అడుగులు మార్చారు. మొదట ఈ మండపం నిర్మాణాన్ని తాము తీసుకుంటామని సంఘం పట్టుబట్టి పనులు తీసుకున్నారు.కానీ పునాదులు పూర్తి చేయలేక తమ వల్లకాదని చేతులెత్తేశారు.దాంతో రాతికట్టడాల్లో అనుభవం ఉన్న శ్రీధర్‌రెడ్డికి పనులు అప్పగించారు. ఆయన పనులు తీసుకొని రెండేళ్ళు



గడిచినా శ్లాబ్ స్థాయికి వచ్చింది. ఏళ్ళు గడిచిపోతున్నాయి.కానీ నిర్మాణాలు మాత్రం పెరగలేదు.ఇంకెంతకాలం సాగుతుందో ఏమో.. శ్రీకాళహస్తి పట్టణ నిర్మాణం సందర్భంగా ఆ నాటి రాజులు నిర్ణయాత్మకంగా వ్యవహారించారు.ఇక్కడ దేవాంగుల మండపం ఉండేది. అక్కడ స్వామి అమ్మవార్లను ఉత్సవాలకు తెచ్చినపుడు రాజగోపురం నుంచి మండపం వద్దకు తెచ్చి ప్రతిష్టించి అక్కడ నుంచి వాహనాల మండపంలో ఉంచి వాహనాలపై అధిష్టించి గ్రామోత్సవానికి పంపటం ఆనవాయితి. ఇందుకు నాడు పరిపాలించిన రాజులు వాహనాల మండపాన్ని దానికి పక్కనే విడిది గృహం, నిర్వహణకు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఏర్పాట్లు చేసారు. దానిని దేవాంగుల సంఘం నిర్వాహకులు సత్రం ఎదురుగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిర్వహించేవారు.

గోపుర నిర్మాణానికి తొలగింపు తరువాత నిర్లక్ష్యం:

శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలు విజయ యాత్రలో భాగంగా ఇక్కడ సుమారు140అడుగుల ఎత్తు గల రాజగోపురాన్ని నిర్మించారు. ఇది సుమారు 400 సంవత్సరాల పాటు మనుగడ సాధించింది. తరువాత శిధిలావస్థకు చేరుకుంది. 1988 తరువాత రోజు రోజుకు గోపురం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.2010లో రాజగోపురం కుప్పకూలింది. ఈ గోపురం పునర్నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య నవయుగ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించారు.వారు 2017 నాటికి పూర్తి చేసి మహాకుంభాభిషేకం నిర్వహించారు. గోపురనిర్మాణానికి దేవాంగుల మండపం అడ్డంగా ఉందని తొలగించారు. తరువాత అదేస్థాయిలో మండపం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు.2017లో అప్పటి ధర్మకర్తల మండలి,స్థానిక నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కొత్త మండపం నిర్మాణానికి భారీ ఎత్తున శంకుస్థాపన చేసారు. అయితే వారిప్రయత్నం ఫలించలేదు.శిలాఫలకానికే పరిమితం అయ్యారు. వారు రెండేళ్ళు పరిపాలించినా దేవాంగుల మండపం నిర్మాణానికి రాయిపడలేదు.తరువాత 2019లో వచ్చిన ప్రభుత్వం తరువాత గత ఏడాది ధర్మకర్తల మండలిని నియమించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి నిర్మాణానికి సంబంధించిన ఫైల్ కదిలించారు.కానీ పనులు మాత్రం మరో శివరాత్రి గడచిపోయింది.కానీ స్వామి అమ్మవార్లను పందిళ్ళలోనే గడిపారు.ఇక మండపం నిర్మాణానికి గతంలో వాస్తుప్రకారం నిర్మాణాలు జరిపితే ప్రస్తుతం ఈ నిర్మాణానికి 30 అడుగులు దక్షిణం వైపుకు జరిపారు.

మరో నెలలో పూర్తి చేస్తాం:ఇఇ శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న వాహనాల మండపం నిర్మాణానికి సంబంధించి ప్రభాతవార్త ఇంజనీరింగ్ విబాగాన్ని వివరణ కోరగా వాహనాల మండపం రూ.కోటితో చేపట్టామన్నారు. అయితే మొదట పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు వదలిపెట్టారని అయితే శ్రీధర్‌రెడ్డిని ఒప్పించి అప్పగించామన్నారు. స్థపతి పరిశీలనలతోనే మండపంను దక్షిణం వైపుకు మార్చామన్నారు.

ఇక దేవస్థానం రాళ్ళతోనే పనులు చేపట్టారు. కొత్త రాళ్ళు వచ్చాయని వాటిని భరద్వాజతీర్థంలో నిల్వచేసామన్నారు. మరో నెలలో నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు.

# కనకదుర్గమ్మ హుండీ లెక్కింపులు



కేంద్రమంత్రి మరియు విజయవాడ సబ్ కలెక్టర్లతో ఈవో

**ఇంద్రకీలాద్రి, జూన్ 6, ప్రభాతవార్త :**
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు, పాలక మండలి సభ్యులు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, ఆడిట్ అధికారులు డిఏవో కె.ఎన్ వెంకటేశ్వరరావు, బి.ధనలక్ష్మి, ఏఏవో ఎంవివిఎస్ శర్మ, సిహెచ్ నాంచారయ్య'ల సమక్షములో స్వీయ పర్యవేక్షణలో 15 రోజులకు గాను రూ.2,70,67,270/-లు నగదుగాను, 586 గ్రాములు బంగారం రూపకంగాను, 5 కేజీల 856 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.1,03,537/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

- దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం కేంద్ర త్రాగునీరు మరియు పారిశుధ్య శాఖ కార్యదర్శి విని మహాజన్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయానికి రాగా, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వీరికి ఆశీర్వచనం చేయగా ఈవో ప్రసాదము, శేషవస్త్రములు అందచేశారు.

# రైల్వే కౌంటర్ తొలగింపుపై అధికారులకు వినతి

## - వారం రోజులు గడువు ఇచ్చిన రైల్వే అధికారులు

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్

**అమలాపురం బ్యూరో, జూన్ 6,(ప్రభాతవార్త):** అమలాపురంలో రైల్వే కౌంటర్ తొలగింపు విషయమై విజయవాడ రైల్వే ఆఫీసులో సీనియర్ డిసిఎం వి.రాంబాబు, డిఆర్ఎం ఎస్ మోహన్‌ని కలిసి వినతిపత్రం అందించగా తక్షణం స్పందించి వారం రోజులు గడువు ఇచ్చినట్లు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడారు. గత రెండు సంవత్సరాలు క్రితం మున్సిపల్ రెంటు బాగా తక్కువగా ఉండేదని ఇప్పుడు ఆ రెంటు మూడు ఇంతలు పెరిగిందన్నారు. గత మూడు నాలుగు సార్లు మేము రెంటు తగ్గించమని రిక్వెస్ట్ చేశామని కానీ మున్సిపల్ అధికారులు స్పందించలేదని దానివల్ల మార్పు చేయాల్సి వస్తుందన్నారు. దగ్గరలో ఉన్న యానం రైల్వే కౌంటర్‌కి అక్కడ రెండు జీరో మెయింటెనెన్స్ ఉందని అందువల్ల అక్కడ కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలిపారన్నారు. ఇక్కడ కూడా అలాగే మాకు జీరో మెయింటినెన్స్ ఏర్పాటు చేస్తే ఆఫీస్ కంటిన్యూ చేస్తామని అధికారులు చెప్పారని ప్రభాకర్ అన్నారు. అధికారులతో మాట్లాడుతూ ప్రధానంగా అమలాపురం జిల్లా హెడ్ క్వార్టర్ అని ఇక్కడ 22 మండలాలు 315 గ్రామాలు ఆధారపడి ఉన్నాయని రైల్వే బుకింగ్‌కి ఇక్కడ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. అది దృష్టిలో ఉంచుకుని స్వర్గీయ మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసి బాలయోగి ప్రజల సౌకర్యార్థం ఇక్కడ రైల్వే కౌంటర్ వచ్చేలాగా కృషి చేశారని దానిని మీరు తొలగిస్తే ప్రయాణికులు చాలా



ఇబ్బందులకు గురవుతారని , పైగా తపాలా ఆఫీస్‌కి శనివారం, ఆదివారం సెలవు దినాలని దానివల్ల చాలా ఇబ్బందులకు గురి అవుతారని మీరు చెప్పే ఈ సమస్యను నేను మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లి మీరు కోరే విధంగా జరిగే విధంగా కృషిచేస్తానని తాత్కాలికంగా ఈ నిర్ణయాన్ని వాయిదా వేసుకుని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభాకర్ అధికారులను కోరానని తెలిపారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తక్షణం స్పందిస్తుందని ప్రభాకర్ అన్నారు.

# అనుమానాస్పద స్థితిలో కెమికల్ కంపెనీ

## అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ కుమార్ నాయక్ మృతి

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని ఆటోనగర్‌లో గల వివిఎస్‌ఎన్ ల్యాబరెటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ నాయక్ (42) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. చిల్లకల్లు ఇన్‌ఛార్జి ఎస్‌ఐ బివి రామారావు తెలిపిన వివరాల ప్రకారం వివిఎస్‌ఎన్ కెమికల్ కంపెనీ జనరల్ మేనేజర్ కొండ శశికాంత్ ఇచ్చిన ఫిర్యాదుతో సిఆర్‌పిసి సెక్షన్ 174 ప్రకారం కేసు నమోదు చేశారు. కంపెనీ లో గత 8 నెలలుగా అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ నాయక్ ఒరిస్సాలోని కొటక్ జిల్లాకు చెందిన వ్యక్తి. గత మూడు నెలలుగా అనా



రోగ్యంతో ఇబ్బంది పడుతున్న నాయక్ సోమవారం ఉదయం డ్యూటీకి వచ్చి తన ఆరోగ్యం సరిగా లేదని రూముకు వెళ్ళినట్లు, అక్కడ మద్యం సేవిస్తూ మంగళవారం ఉదయం తన రూములో మృతి చెందినట్లు కంపెనీలో పనిచేస్తున్న సాయి దుల్ ఇస్లాం అనే వ్యక్తి ఫోన్ చేయటంతో జిఎం శశికాంత్ వెళ్ళి పరిశీలించి మృతి చెందివున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు ఎస్‌ఐ వివరించారు. అసలు ఏమి జరిగింది అనే విషయాలపై కేసు దర్యాప్తులోవుంది.

# డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తూ నిర్మాణ పనులకు శ్రీకారం

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని మాంసం, చేపల మార్కెట్ ప్రాంతం, పలు ఇతర వార్డుల్లో దాదాపు రెండు దశాబ్ధాలుగా నిర్మాణానికి నోచుకోని డ్రైనేజీ పనులకు



మాంసం, చేపల మార్కెట్ ప్రాంతాలు, ఇతర వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు.

మంగళవారం శ్రీకారం చుడుతూ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపనచేసి వెంటనే పనులు ప్రారంభింపజేశారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని 1వ వార్డు, 6వ వార్డులను అనుసంధానంచేస్తూ, 8, 9, 28 వార్డులలో కూడా డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదుల దృష్టికి డ్రైనేజీ సమస్యలను తీసుకువెళ్ళగా వారు స్పందించి సచివాలయ ప్రత్యేక నిధులతో డ్రైనేజ్ నిర్మాణాలకు తోడ్పడ్డారన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ షేక్ సిరాజూన్ సత్తార్ మాట్లాడుతూ మాంసం, చేపల మార్కెట్ వద్ద డ్రైనేజీ గోడ కూలిపోయి 20 సంవత్సరాలు అవుతుందని, నిర్మించాలని చేసిన కృషితో రూ.5 లక్షల నిధులతో పనులు ప్రారంభింపజేయటం జరిగిందన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సిరాజూన్ సత్తార్, వట్టెం మనోహర్, సామినేని మనోహర్, షేక్ ఖాదర్‌బాబు, కమిషనర్ మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు కె శామ్యూల్, పి పుల్లారావు, కాశీ కిషోర్, కాసర్ల బాలస్వామి, పి రంగారావు, జి సుభాష్, వీ శ్రీను, కె శ్రీను, భాను ప్రకాష్, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో నాలుగు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం

జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్ వద్ద మంచినీటి సరఫరా పైపులు పగిలిపోవటం వలన నాలుగు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లు తుందని, సాధ్యమైనంత వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామని మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. మూడు దశాబ్ధాలుగా వాడుతున్న వాల్వ్‌లు పాడైపోవటంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టినా ఈనెల 10వ తేదీ వరకు నీటి సరఫరాను పైపులైన్ల ద్వారా చెయ్యటం సాధ్యం కాదని, అప్పటి వరకు పట్టణ పౌరులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం జగనన్న అందించే సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను చైర్మన్ రాఘవేంద్ర ఆవిష్కరించారు.

# బల్క్‌డ్రగ్ పరిశ్రమతో మత్స్యకారుల బతుకులు ఛిద్రం

## - నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ దారుణం

## - రాజశేఖర్‌రెడ్డి హామీ బల్క్ డ్రగ్ పరిశ్రమలో పట్టించుకోరా?

## - హౌస్ అరెస్టు చేయడంపై మాజీ ఎమ్మెల్సీ వర్మ మండిపాటు

**కాకినాడ బ్యూరో, జూన్ 6,(ప్రభాతవార్త):** బల్క్ డ్రగ్ పరిశ్రమతో వేల మత్స్యకారుల కుటుంబాల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. తొండంగి మండలం కె.పెరుమళ్ళపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన బల్క్ డ్రగ్ పరిశ్రమపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న టిడిపి నాయకులనున పోలీసులు మూలపేటలో అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడం, నిర్బంధించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలుష్య పరిశ్రమ కారణంగా మత్స్యకార జీవితాలతో పాటు తీర ప్రాంత ప్రజల జీవితాలు కూడా సర్వనాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమకు సంబంధించి డ్యూ ప్రొసిజర్, ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి టామ్ టామ్ అనుమతులు, డిపిఆర్ అని రహస్యంగా ఉంచడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నాయకులతో పాటు అధికారులు కూడా గూడుపుఠాణిగా వ్యవహరించడం దారుణమన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి తొండంగి, కొత్తపల్లి మండలాలకు సంబంధించి కాలుష్య రహిత పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని ఆ అనుమతులను కాదని కాలుష్య పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏంటని అన్నారు. అరబిందో ఫార్మా కంపెనీలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి 40శాతం వాటాలు ఉండటం వలన కాలుష్య పరిశ్రమలకు



అనుమతినిస్తున్నారని, మీరు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఇవే పరిస్థితులు వద్దని నేడు అదే పరిశ్రమలు స్థాపించడం ఆంతర్యం ఏమిటన్నారు. పరిశ్రమలు విడుదల చేసిన కాలుష్యాలు కారణంగా తుని, పిఠాపురం నియోజకవర్గాలలోని తొండంగి, కొత్తపల్లి మండలాలు కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందన్నారు. తీర ప్రాంతంలో ఉన్న ఈ హ్యాచరీలలో సుమారు 30వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని అవి కూడా సర్వనాశనం అయిపోయే పరిస్థితి వస్తుందన్నారు. నిర్మిస్తున్న హార్బర్ దేనికి పనికి రాకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా ఈ పరిశ్రమను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిర్బంధించిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త:** రెడ్ల సామాజిక వర్గానికి సంబంధించి వారిలో ఉన్న పేదలు అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని, రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం స్థానిక పుత్తా ఎస్టేట్‌లో రెడ్ల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది హత్యలకు గురయ్యారని సీఎం జగన్ పదవి చేపట్టిన 12 రోజులకే లింగాల మండలంలో హత్య జరిగిందని రెడ్డి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాయలసీమలో రెడ్ల పౌరుషం కలవారని ఆత్మాభిమానం ఉన్న వారని రెడ్లలో పేదలకు న్యాయం జరిగే విధంగా ఆదుకుంటామని సూచించారు. చక్రాయపేట జడ్పీటీసీ నాగభూషణరెడ్డి ఇళ్లు వైసీపీ నాయకులు పగలగొట్టారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారన్నారు. అదే విధంగా టీడీపీ నాయకులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నాగభూషణంరెడ్డి, సిద్దంరెడ్డి వెంకట శివారెడ్డి, పార్థసారధిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరిగానే తమకు కార్పొరేషన్ నిధులు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 90% సబ్సిడీ ఇచ్చేవారని అది అమలు చేసి పొలానికి కంచె కూడా ఏర్పాటు చేసేలా అవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు ఇచ్చిన విధంగా ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని సింగల్



పేమెంట్‌తో పాత బకాయిలు చెల్లించాలని కోరడం జరిగింది. రాజంపేట, రైల్వేకోడూరుకు చెందిన రెడ్డినాయకులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అరటి, మామిడి, బొప్పాయి తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుకే లాభం చేకూరేలా చూడాలని కోరారు. స్పందించిన నారా లోకేష్ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని విధాలా రెడ్లకు సాయం చేస్తామని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# విత్తన సంస్థ ఇచ్చిన జీలుగ విత్తనాలు నకిలీ కాదు

## వైరా మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు విక్రయించిన జీలుగ విత్తనాలు నకిలీవి కావని వైరా మండల వ్యవసాయ అధికారి శ్రీరామోజి పవన్‌కుమార్ అన్నారు. రైతులు అభ్యంతరం తెలిపిన జీలుగ విత్తనాలను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసిన జీలుగ విత్తనాలు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిందన్నారు. అయితే ఈ విత్తనాల్లో నలుపు రంగు, పుచ్చువి ఉండటంతో రైతులు నకిలీగా అపోహ పడ్డారని చెప్పారు. రైతుల ఫిర్యాదు మేరకు విత్తనాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విత్తనాలు తమకు వద్దని రైతులు స్పష్టం చేయడంతో వైరా సొసైటీకి వాటిని వెనక్కి ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం మరల వేరే జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు వ్యతిరేకించిన విత్తనాలను వ్యవసాయ శాఖ మొలక శాతం పరిశీలించిన తర్వాతే వాటిని పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సబ్సిడీపై పంపిణీ చేసిన జీలుగ విత్తనాల గురించి రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు.

రంగుల్లో జీలుగ విత్తనాల విక్రయం

వెనక్కి ఇచ్చి ఆందోళన చేసిన రైతులు

ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు, దళారులు రాష్ట్రంలో నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేయడం సర్వసాధారణం. నకిలీ విత్తనా విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం, అధికారులు హెచ్చరిస్తుంటారు. అయితే వ్యవసాయ అధికారులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించడం తీవ్ర సంచలనం అయింది. నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన వ్యవసాయ శాఖ వాటిని రైతులకు అంటగట్టింది. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నుండి సొసైటీ గోదాములకు నకిలీ విత్తనాలను సరఫరా చేయడం చర్చనీయాంశమైంది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన రైతు దినోత్సవం సభలో ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు జీలుగ విత్తనాల కూపన్లు పంపిణీ చేశారు. అనంతరం సోమవారం తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన జీలుగ విత్తనాలను రైతులకు అందచేశారు. విత్తనాభివృద్ధి సంస్థ నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి 1495/పి568, 569 నెంబరు కలిగిన రెండు లాట్లలో 830 బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయి. వైరా మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన 72 మంది రైతులకు 310 జీలుగ బ్యాగులను అధికారులు పంపిణీ చేశారు. ప్రభుత్వ సబ్సిడీ పోను 30 కేజీల జీలు బ్యాగ్‌కు 842.70 రూపాయలను రైతులు చెల్లించారు. అయితే రైతులు ఇంటికి తీసుకెళ్లిన విత్తనాలను పరిశీలించగా, నకిలీవిగా తేలాయి. ఈ విత్తనాలు పలు రంగుల్లో ఉండటంతో ఆగ్రహించిన రైతులు మంగళవారం తీసుకవచ్చి సొసైటీ సిబ్బందికి వెనుక్కి ఇచ్చారు. తమకు నకిలీ విత్తనాలు ఎందుకు విక్రయించారని రైతులు ఆందోళనకు దిగారు. విత్తనాభివృద్ధి సంస్థ పేరున ముద్రించిన బ్యాగుల్లో నకిలీ విత్తనాలను విక్రయించడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సైక్లోన్ బైపర్ జోయ్ తుఫానుగా మారనున్న అల్పపీడనం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన ఆవర్తనం అల్పపీడనంగా మారింది. మంగళవారం ఉదయం అల్పపీడనంగా మారి ఉత్తరం వైపునకు వెళ్లి తూర్పు, మధ్య అరేబియా సముద్రం, ఆగ్నేయం దిశగా కదులుతూ రానున్న 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీనికి సైక్లోన్ బైపర్ జోయ్‌గా పేరు పెట్టారు. దీని ప్రభావంతో ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, కర్నాటక, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వచ్చే ఐదు రోజుల్లో కేరళ, లక్షద్వీప్, దక్షిణ కర్నాటకలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

ఈ నెల 7,10 తేదీల్లో అండమాన్, నికోబార్ దీవులలో, ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, 9, 10 తేదీలలో దక్షిణ కర్నాటకలో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వచ్చే ఐదు రోజుల్లో బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేడి గాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

### తెలంగాణలో ఈదురు గాలుల బీభత్సం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులు భీబత్సాన్ని సృష్టించాయి. మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా భారీ గాలులు వీయడంతో చెట్లు విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచింది. జగిత్యాల జిల్లాలో ఈదురు గాలులు, వర్షానికి కోరుట్ల, మెట్‌పల్లి జాతీయ రహదారిపై భారీ వృక్షాలు కూలిపోయాయి.

# ఇంజిన్ లోపంతో రష్యాలో దిగిన ఎయిర్ ఇండియా విమానం

**న్యూఢిల్లీ, జూన్ 6:** న్యూఢిల్లీనుంచి శాన్‌ఫ్రాన్సిస్కోవెళుతున్న ఎయిర్‌ఇండియా విమానం సాంకేతిక లోపంతో వెంటనే రష్యాకు మార్గాన్ని బదలీచేసుకుని అత్యవసర ల్యాండింగ్‌చేసింది. రష్యాలోని మగదాన్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దిగిందని అధికారులు తెలిపారు. విమానంలో మొత్తం 216 మంది ప్రయాణీకులు 16 మందిక్రూ సిబ్బంది ఉన్నారు. ఎయిర్ ఇండియాకు చెందిన ఎఐ173 విమానం ఢిల్లీనుంచి శాన్‌ఫ్రాన్సిస్కోవెళ్లేందుకు బయలుదేరింది. మార్గమధ్యంలో తన ఇంజన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీనితో పైలట్లు అప్రమత్తం అయి విమానాన్ని సురక్షితంగా దారిమళ్లించి రష్యాలోని మగదాన్ ఎయిర్‌పోర్టులో దించారని ఎయిర్‌ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రయాణీకులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పించామని ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లుకూడాచేసామని సత్వరమే వారిని వారివారి గమ్యస్థానాలకు పంపిస్తామని ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. విమానానికి ప్రస్తుతం అత్యవసర తనిఖీలు జరుగుతున్నట్లు వివరించింది. రష్యా ఏవియేషన్ అధికార సంస్థ రోసావియాట్సియా ఇందుకు సంబంధించి ఎయిర్‌ఇండియానుంచి రిజర్వు ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ అయ్యేందుకు అనుమతినిచ్చింది.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

## సిద్దిపేట జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు భేష్

### కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు సమర్ధవంతంగా ఉన్నాయని కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో నీటి సంరక్షణపై కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ అండ్ అడిషనల్ ఫైనాన్స్ సలహాదారు వేద్‌వీర్ ఆర్య నేతృత్వంలోని కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. కేంద్ర జలశక్తి అధికారి వేద్‌వీర్ ఆర్యా మాట్లాడుతూ జిల్లాలో వర్షం నీటిని ఒడిసి పట్టడం, నీటి సంరక్షణకు జిల్లాలో చేపట్టిన పనులు చాలా బాగా ఉన్నాయని అభినందించారు. భూగర్భ జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన ఫలితాలు కనబడుతున్నాయన్నారు. నీరు అనేది మానవ జీవితంలో అతి ముఖ్యమైందన్నారు. మానవ శరీరంలో సైతం 75 శాతం నీరు ఉంటుందన్నారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు నీటి సంరక్షణ కోసం నీటి సంరక్షణ, వర్షం నీరును ఒడిసి పట్టేందుకు చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణం, అటవీ ప్రాంతాల్లో రాక్ ఫీల్ డ్యామ్స్, చెక్ డ్యాములు, వాటర్ సాసర్ల నిర్మాణం, ట్రెంచుల నిర్మాణం, వ్యవసాయ రంగంలో వరికి బదులు తక్కువ సాగునీటితో సాగయ్యే అయిల్‌ఫామ్ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు,బిందు సేద్యం, గ్రామలు, మున్సిపాలిటీలలోనీటి సంరక్షణ కార్యక్రమాలపై సంబంధితశాఖ అధికారులు ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజా మిల్‌ఖాన్, అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి, ఎడిఓ శివ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి కవిత, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

## హోంలో ఉంటున్న బాలికపై అత్యాచారం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 6, ప్రభాతవార్త:** సంరక్షకుడే రాక్షసుడ య్యాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన చిన్నాన్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఇది. తల్లిదండ్రులు లేని బాలికను సంరక్షించాల్సిన వాడే రాక్షసుడిగా ప్రవర్తించాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులులేని 15 యేళ్ల బాలికను ఏప్రిల్‌లో అమ్మమ్మతోపాటు చిన్నాన్న(28) వరుసయ్యే ఓ వ్యక్తి హోంలో చేర్పించారు. ఇటీవల పరీక్షలు ఉండటంతో వాటికి హాజరయ్యేందుకు ఆ బాలికను నిందితుడు తీసుకువెళ్లాడు. ఉన్నత చదువులు చదివిస్తానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాధిత బాలికకు ఓ సెల్‌ఫోన్ ఇచ్చి తిరిగి హోంలో దించి వెళ్లాడు. ఆ తర్వాత బాలిక సెల్‌ఫోన్‌ను రహస్యంగా భద్రపరుచుకుని అప్పుడపుడు నిందితుడితో మాట్లాడింది. ఇది గమనించిన హోంలోని ఇతర బాలికలు విషయాన్ని నిర్వా హకులకు తెలిపారు. బాలిక వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న నిర్వా హకులు ఆమెను ప్రశ్నించారు. దీనితో బాధిత బాలిక అసలు విషయం చెప్పింది. నిర్వాహకులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

### ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ జూన్ 6, ప్రభాతవార్త :** ఇద్దరు స్మగ్లర్లు శరీర అంతర్భాగంలో బంగారాన్ని దాచుకొని తీసుకువస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పసికట్టి పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకున్నది. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కస్టమ్స్ అధికారులు వారిని అనుమానించి తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు పేస్టు రూపంలో తయారు చేసిన బంగారాన్ని తమ శరీర అంతర్భాగంలో దాచుకొని తీసుకువస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి ఒక్క వెయ్యి 705 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలియజేశారు. స్మగ్లర్లు అనేక పద్ధతుల ద్వారా బంగారాన్ని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు కస్టమ్స్ అధికారులు వారి ఆట కట్టిస్తున్నారు. అయినప్పటికి నిందితులు బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చి పోలీసులకు పట్టుబడుతున్నారు.

# ఆంధ్ర వారికే చేపపిల్లల కాంట్రాక్టులు!

- మత్స్యకారులను నిండా ముంచిన బిఆర్ఎస్ పార్టీ
- టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎవరూ కాంట్రాక్టర్లు లేరని, ఆంధ్రకు చెందిన కాంట్రాక్టర్లకే చేప పిల్లల కాంట్రాక్టులు ఇస్తున్నారని టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. అధికార పార్టీ మత్స్యకారులను నిండా ముంచిందన్నారు. చేప పిల్లల పంపిణీలో 30శాతం కమిషన్‌లు తీసుకున్నారన్నారు. కమీషన్ తీసుకోకుండా ఏ పనిచేయడం లేదన్నారు. జూన్ 8న ప్రభుత్వ నిర్వహించే చెరువుల పండగను బహిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న చెరువుల పండగ చేయాలని అని ప్రజలను మరో విధంగా మభ్యపెట్టాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా మత్స్యకారులను మోసం చేస్తూ ఇప్పుడు ఇప్పుడు చెరువుల పండగ అని ఎట్లా నిర్వహిస్తారన్నారు. నాసి రకమైన చేప పిల్లలను పంపిణీ చేయటంతోటి 60శాతం ఉత్పత్తి అవ్వకుండానే చనిపోతున్నాయన్నారు. నాసిరకమైన ఎదిగిన చేపలను తింటున్న ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. ఆంధ్రా కంపెనీ పేర్లు మారుతాయి,కానీ సేమ్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా బిఆర్ఎస్ నేతలు వారి లబ్ది కోసం దళారీ దారులను దోచి పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. మత్యకారులు అందరు చెరువుల పండా చేయాలి, లేకపోతే సభ్యత్వం కాదని ప్రభుత్వం అంటుని, నాసిరకం చేప పిల్లలను పంపిణీచేస్తూ ప్రజల జీవితాల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న వీళ్లకు సభ్యత, సంస్కారం ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న మత్యకారులు తమ హక్కులను కాపాడుకోవాలి అంటేప్రభుత్వం చేపడుతున్న జూన్ 8న చేపడుతున్న చెరువుల పండగను బహిష్కరిద్దామని పిలుపునిద్దామన్నారు. మత్యకారులందరూ ఒక్క తాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

## హోమిబాబా ఒలింపియాడ్స్ క్యాంప్ సెలక్షన్స్‌లో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన ఒలింపియాడ్స్‌లో నారాయణ విద్యార్థులు అదరగొట్టారు. ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాపర్‌లో కఠినమైన ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత, 6 మంది సభ్యుల బృందంలో ఇద్దరు నారాయణ విద్యార్థులు సోహం పెడ్నేకర్, కనిష్క జైన్‌లు ఎంపికయ్యారు. ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. 2023 డిసెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు థాయ్‌లాండ్‌లో జరగనున్న 20వ ఐజెఎస్ఓ ఫైనల్స్‌లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టులో 6 స్థానాలకు 2 స్థానాలను కైవసం చేసుకోవడం



ద్వారా నారాయణ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు అర్హత సాధించి తమదైన ముద్ర వేశారు. ఐజెఎస్ఓ అనేది సైన్స్ పట్ల మక్కువతో పాటు 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల కోసం ఒక అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్మాత్మకంగా నిర్వహించే పోటీ. ఐజెఎస్ఓ ప్రధాన లక్ష్యం యువ విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం,అవగాహనను ప్రోత్సహించటం,సైన్స్ పట్ల వారి ఆసిక్తని పెంపొందించటం. ఈ ప్లాట్‌ఫారమ్ వివిధ దేశాల నుంచి ప్రతిభావంతులైన యువకులను సవాలు చేసే శాస్త్రీయ పరీక్షల్లో పోటీ పడేలా చేస్తుంది.

పోటీలో పాల్గొనేవారు వారి సైద్దాంతిక పరిజ్ఞానం, సమస్క పరిష్కార నైపుణ్యాలు,శాస్త్రీయ భావనలపై ఆచరనాత్మక అవగాహనపై పరీక్షించబడతారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నేటీ పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సబ్జెక్ట బేసిక్స్‌పై స్ట్రాంగ్ ఫౌండేషన్‌తో పాటు ఫండమెంటల్స్‌లో కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూల్ విద్యకు ఆధునిక విద్యావిధానాలు జోడించి విద్యనందిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచం విసిరే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ నిరంతరం విజేతగా నిలిచేలా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో నింపుతున్నామన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

**ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో పిజిక్స్ ఒలింపియాడ్‌లో అపూర్వ ప్రతిభ చూపిన నారాయణ విద్యార్థులు**

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్,భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ అస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ జూనియర్ విభాగంలో అద్భుత ప్రతిభతో నారాయణ విద్యార్థులు అకట్టుకున్నారు. 2023 సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రీస్‌లో జరగనున్న ఐఓఏఏ జూనియర్ విభాగంలో భారత దేశానికి ప్రాతనిధ్యం వహించే జట్టులో 3 స్థానాల్లో 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి ముగ్గురు విద్యార్థుల్ని కౌన్సిల్ ఎంపిక చేసింది.

ఇది ఇండియన్ నేషనల్ ఆస్ట్రానమీ(జూనియర్) ఒలింపియాడ్(ఐఎన్ఏఓ జూనియర్) ఆధ్వర్యంలో కార్యక్రమం ద్వారా నిర్వహించబడినది. కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా పదో తరగతి విద్యార్థి నారాయణ సిద్దార్ధ్ గోపాల్ ఓరియంటేషన్-కమ్-సెలక్షన్ క్యాంప్(ఓసిఎస్‌సి)లో థియరీ,ప్రాక్టికల్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న మరో నారాయణుడు సాత్విక్ పట్నాయక్, అతనితో ఎంపికైన జట్టులో సభ్యునిగా చేరాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర, పి.శరాణిమ మాట్లాడుతూ ఈ గర్వించదగ్గ క్షణాన్ని పంచుకుంటూ, విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అవిశ్రాంతగా మద్దతు ఇచ్చిన అధ్యాపకులు, మార్గదర్శలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

### బాధిత కుటుంబాలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని రేగడిగడ్డ తండా శివారులో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. వివరాల్లోకి వెళ్తే.. అభంగపట్నం, మల్కాపూర్ గ్రామాలకు చెందిన వడ్డె పెద్దరాజు, కుమారస్వామిలు ఇద్దరు బైక్, టీవీఎస్ చాంప్‌పై బయలుదేరారు. రేగడిగడ్డ తండా వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. అభంగపట్నం గ్రామానికి చెందిన వ్యక్తి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మరోవ్యక్తి మల్కాపూర్‌కు చెందిన రోజూకూలీ. బైక్‌పై అతని భార్య కూడా ఉండడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం రాత్రి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు.



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## 130 బిసి కులాలకు రూ. లక్ష రుణానికి చర్యలు తీసుకోండి

### మంత్రి గంగుల కమలాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్,జూన్ 6,ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన విధంగా బిసిబంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని అలాగే ఇటీవల ప్రకటించిన లక్ష రూపాయల రుణం పథకాన్ని బిసి జాబితాలోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో ఉన్న 16 ప్రధాన డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిబంధు, లక్షరుణంతోపాటు పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పూర్తి ఫీజులు చెల్లించాలని కోరామన్నారు. మంత్రి స్పందిస్తూ తమ డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి బిసిలలోని అన్నికులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, అల్లంపల్లి రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై సర్కారు కక్ష పూరితచర్యలు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక వైపు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, మరోవైపు రైతుల పట్ల కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు వెళ్లి కిసాన్ సర్కార్ అని ప్రగల్భాలు పలకడం కాదు, రాష్ట్రంలో బాధ పడుతున్న రైతుల కన్నీళ్లు తుడవాలి. రూ.2లక్షల తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదా? రూ.3లక్షల కమిషన్ తీసుకుని దళిత బంధు ఇవ్వలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నెంబర్ వన్ అంటున్నావు, నేను చేప్తున్న ఆరోపణలపై స్పెషల్ సిట్ వేయాలని డిమాండ్ చేయాలన్నారు. దళిత బంధులో కమిషన్ తీసుకోవటం లేదని నిరూపిస్తే, నేను రాజకీయ సన్యాసం తీసుకోవటానికి కూడా రెడీ అన్నారు. నూతన సచివాలయం వద్దకు సాధారణ ప్రజలకు కాదు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా ఆంక్షలు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి వస్తాయని అనుకుంటున్నాయి, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ కాదు అన్నారు. సూర్యాపేటలో పెద్ద ఎత్తున బిసి గర్జన సభ పెట్టాలని అని యోచిస్తున్నామన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

## గ్రూప్-1పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాశాం

### ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గ్రూప్-1 పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాసినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేరస్థులతో మళ్లీ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీలో ఎ1లో ఉన్న ప్రవీణ్‌కి గ్రూప్ 1 పరీక్ష రాయడానికి బోర్డు సెక్రటరీ అనితా రామచంద్రరణన అనుమతి ఎలా ఇస్తారనిప్రశ్నించారు. గత సంవత్సరం ఆగస్టు 26న జూనియర్ లైన్‌మెన్ పరీక్షల్లో మాస్ కాపియింగ్ జరిగిందని పోరాటం చేస్తే దాని రద్దు చేస్తామన్నారు. మళ్లీ ఫిబ్రవరి 2న జూనియర్ లైన్‌మెన్ పరీక్ష నిర్వహించారన్నారు. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్ష రెండు బోర్డులు నిర్వహించాయి.

అందులో రమేష్ లీక్ చేసిన పేపర్ ఏంటో బయటపెట్టాలి. రమేష్‌పేరు బయటకు రాగానే రిజల్ట్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కీసరలో గీతాంజలి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాస్ కాపియింగ్ జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని బోర్డుల పేపర్లు లీక్ చేసిందన్నారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు కూడా ప్రభుత్వ తప్పుని కప్పి పుచ్చుతున్నారన్నారు.

# సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధాని మోడీ

- ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్‌పట్నాయక్



ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్ పట్నాయక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ సామ్రాజ్య వాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే లక్ష్యంగా సామ్రాజ్యవాదులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అందుకు అనుగుణంగా మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మారుతున్న సంబంధాలు, వాతావరణం, వ్యవసాయ జాతీయ విధానం-వానాకాలం పంటల సాగుపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అరిబండి లక్ష్మినారాయణ స్మారకోపన్యాసంలో ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుపండిస్తున్న పంటల్లో వాణిజ్యం లేదని, మొఘల్ సామ్రాజ్యంలోనూ ఆ పరిస్థితులు లేవని అన్నారు. పెట్టుబడిదారల మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులను సరుకుగా మార్చేందుకు పెట్టుబడిదారులు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేసిందని, అందుకు రైతుల భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనేది వారి కుట్రగా ఉందన్నారు.

సాగు విస్తీర్ణంతో పాటు ఉత్పాదకత పెరిగింది కానీ, పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా మారలేదని, అందుకనే వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్దమయ్యారని అన్నారు. దేశ ప్రజల అవసరాలు తీర్చుకుంటూనే విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఈ క్రమంలో నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాయని అన్నారు. భిన్నమైన పద్ధతులతో పేద దేశాలను దోచుకునేందుకు సామ్రాజ్యవాదులు ఉదారవదా విధానాలను ప్రారంభించారని విమర్శించారు. వేతనాలు కత్తిరించడం, వడ్డీరేట్లు పెంచడం, సబ్సిడీలు తగ్గించడం, అంతర్జాతీయ మారకం రేటులో మార్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణణ్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాయని, వ్యవసాయ ఉత్పత్తులకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారని అన్నారు. వ్యవసాయరంగం సంక్షోభ ఫలితంగా దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తే వారిచే పెత్తనం అవుతుందన్నారు. వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ అల్లఫ్ జానయ్య మాట్లాడుతూ ఆహారభద్రత కల్పించడానికి గత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, రైతు సంఘం నేతలు బొంతల చంద్రారెడ్డి, పి.జంగారెడ్డి, అరబండి ఫౌండేషన్ డాక్టర్ అరిబండి మనోహర్, డాక్టర్ అరిబండి అనీల్‌కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రాజిరెడ్డి, ఎఐకెఎస్ జాతతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ప్రొఫెసర్ జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 17,282 మంది రేషన్ డీలర్లు చేస్తున్న సమ్మెకు టిజెఎస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు తమ న్యాయమైన 22 డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగారన్నారు. గత కొన్ని నెలలుగా డీలర్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునిపోయినా పట్టించుకోలేదన్నారు. గత మూడు నెలల నుంచి రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్‌ను ప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదన్నారు.

వీటిని వెంటనే చెల్లించాలన్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేసేవారని, దీంతో కొంత ఎక్కువగా కమిషన్ వచ్చేదని తెలిపారు. నేడు ఒక బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, దీంతో రూ.8000కు మించి కమిషన్ రావడం లేదన్నారు. ఈ వచ్చే అరకొర కమిషన్‌లోనే డీలర్లు హమాలీల ఖర్చు, గోనె సంచుల ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు. ఇకనైనా డీలర్ల న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 07 జూన్ 2023

# ఖరీఫ్‌కు ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలి




**పార్వతీపురం, జూన్ 6 (ప్రభాతవార్త) :** రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వ్యవసాయ, అనుబంధ రంగాల పురోగతిపై మండల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఖరీఫ్ పంట సీజనుకు కావలసిన ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో కొరత రాకుండా చూడాలని వ్యవసాయ అధికారులకు తెలిపారు. రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషను చేయించాలన్నారు. జిల్లాకు ఇరవైఐదు వేల క్వింటాలు వరివిత్తనాలు కేటాయించగా ఇప్పటికే పద్నాలుగు వేల క్వింటాలు విత్తనాలు రైతుభరోసా కేంద్రాలకు పంపించడం జరిగిందని, రైతులకు కావలసిన ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు పద్దెనిమిది వేల క్వింటాలు రైతు భరోసా కేంద్రాలకు అందించగా ఇప్పటికే పదిహేను వేల క్వింటాలు పంపిణీ చేయడం జరిగిందని మిగిలిన విత్తనాల పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. యంత్ర సేవా పథకంలో డ్రోన్ పైలెట్ కోసం 45 మంది అవసరం ఉండగా 11 మంది మాత్రమే ఎంపిక చేసారని మిగిలిన 34 మందిని త్వరగా గుర్తించాలని, డ్రోన్ పైలెట్లుగా రైతాయువతను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.యస్.ఎన్ రెడ్డి, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కవితాంజలి పుస్తకావిష్కరణ



**విజయనగరం టౌన్, జూన్ 6 (ప్రభాత వార్త) :** సమాజ హితం కోరేదే సాహిత్యం అని వాణీ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి సహకారంతో వర్థమాన రచయిత యడ్ల శ్రీనివాసరావు రాసిన కవితాంజలి పుస్తకాన్ని ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడుతూ రచయితలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, మంచి విషయవస్తువుతో రచనలు గావించి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు గురుప్రసాద్ మాట్లాడుతూ భాషతోనే మానవజాతి మనుగడ సాధ్యమని, భాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తెలుగులోనే సంభాషించడం ద్వారా తెలుగు భాషను పదికాలాల పాటు పరిరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రచయిత యడ్ల శ్రీనివాస్, సాయిక్సప్త వార్క్స్యుట్ డిప్యూటీ గవర్నర్ పతివాడ నారాయణరావు, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత కె.ప్రసాద్, కె ఈశ్వర్ప్రసాద్, యడ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై చర్చ



**సాలూరు, జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ ఛానళ్లలో విలేకరులుగా పనిచేస్తున్న వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, పరిష్కరించే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ నిర్ణయించి ఆ మేరకు తీర్మానించినట్లు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాపాక కూర్మారావు తెలిపారు. మంగళవారం ఆయన తెలిజేసిన వివరాలు ప్రకారం విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి శివ అధ్యక్షతన కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగిందన్నా రు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా జర్నలిస్ట్ అసోసియే షన్(ఐజేయు) స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందూ జనార్ధన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సంస్థాగతంగా పటిష్ట పరచేందుకు నిర్ణయిస్తూ తీర్మానించడమైందన్నారు. అనంతరం ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులను ఘనంగా సత్కరించామన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యవంతమైన సమాజం




**గరివిడి, జూన్ 6 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్య వంతమైన సమాజం ఆవిష్కృతమవుతుందని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అకుంఠిత దీక్షతో పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు. అవంతీస్ సెయింట్ థెరిస్సా కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్.యూనిట్ నేతృత్వంలో గత ఐదు రోజులుగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ, ప్లాస్టిక్ రహితంపై అవగాహన సదస్సు, ప్లాస్టిక్ నిర్మూలన, ఏరివేత కార్యక్రమాలు నిర్వహించడం ప్లాస్టిక్ వల్ల ఉత్పన్నమయ్యే జల, వాయు కాలుష్యతంపై చైతన్యం, సాంప్రదాయేతర ఇంధనాలు వినియోగం పెంచడంపై విద్యార్థులకు, ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లకు అవగాహన కల్పించిన కళాశాల యాజమాన్యం పర్యావరణపై శ్రద్ధ కనబరచాలని అందుకు విద్యార్థులు ప్రజల్ని చైతన్యపరచాలని యాజమాన్యం కోరింది. పర్యావరణ పరిరక్షణ దినాన్ని పురస్కరించుకుని కళాశాల విద్యార్థులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాషువా మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం, పర్యావరణాన్ని రక్షించాలన్నారు. పరిసరాలను మొక్కలతో నింపేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కమార్, ఎన్.ఎస్.ఎస్.కోఆర్డినేటర్ ఎస్.సత్యం, వలంటీర్లు అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌పై రైతులకు అవగాహన సదస్సు



**లక్కవరపుకోట, జూన్ 6 (ప్రభాత వార్త) :** మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో మంగళవారం రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వాతికుమారి పాల్గొని ఖరీఫ్ పంటలకు సంబంధించి వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అలాగే మట్టి నమూనాల సేకరణ, పచ్చిరొట్ట పైరు విత్తనాల సరఫరా, పంటల మార్పిడి విధానం సబ్సిడీపై విత్తనాల సరఫరా, చిరు ధాన్యాల సాగుకు ప్రోత్సహం వైఎస్ఆర్ రైతు భరోసా, పీఎం కిషాన్ పథకానికి సంబంధించి అవగాహన కల్పించారు. అలాగే ఈ ఏడాది జనుము, జిలుగు, పిల్లిపెసర విత్తనాలు ఆయా ఆర్‌బికె కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభల కోఆర్డినేటర్ ఈశ్వరరావు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కవులు రైతులు సంబంధిత విఆర్ఓల నుంచి కౌలు ధ్రువ పత్రాలు పొందాలని అప్పుడే సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులు అవుతారని ఏఓ సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సమగ్ర నివేదికలు తయారు చేయాలి : పీవో



**సీతంపేట, జూన్6 (ప్రభాత వార్త) :** ఐటిడిఏ పరిధిలోగల అన్ని శాఖల అధిపతులు సమగ్రంగా రిపోర్టులు తయారు చేసి అందజేయాలని పీవో అన్నారు. మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా పీవో మాట్లాడుతూ అటవీ హక్కు పట్టాలకు సంబంధించి ఇంకా పెండింగులో ఉన్న అప్లికేషన్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గిరిభూమి వెబ్‌సైట్‌లో ఫొటోస్ అప్లోడ్ చేయాలన్నారు. అగ్రికల్చర్‌కి సంబంధించి ఈక్రాప్ అప్లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతు భరోసా పెండింగ్ పేమెంట్స్‌ను పరిష్కరించాలని అన్నారు. ఎల్‌టిఆర్‌కు సంబంధించిన కేసుల జాబితాను సమర్పించాలన్నారు. అన్ని విభాగాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీహెచ్‌వో సత్యనారాయణ రెడ్డి, జీసీసీ డీయం సంధ్యారాణి, ఈఈ మురళి, డీడీ నగేష్, తహశీల్దార్ నర్సింహమూర్తి, పీఏవో హరికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, పశు సంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు, ఏటీడబ్ల్యువోలు, గురుకులం సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేను వేగవంతం చేయాలి : జాయింట్ కలెక్టర్



**శృంగవరపుకోట, జూన్ 6 ప్రభాతవార్త :** రీసర్వేను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర అశోక్ తెలిపారు. మంగళవారం మండలంలోని పెద ఖండేపల్లి, ధర్మవరం గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీసర్వే కార్యక్రమంను ఆయన పరిశీలించారు. రీసర్వే కార్యక్రమంను ఏవిధంగా నిర్వహిస్తున్నారు అలాగే ఇప్పటి వరకు మండలంలో ఎంతవరకు రీసర్వే కార్యక్రమం జరిగిందో ఆయన తహశీల్దార్ శ్రీనువాసరావును అడిగి తెలుసుకున్నారు. రీసర్వే జరిగిన సమయంలో రైతులు తమ భూములు వద్ద ఉండాలని ఎటువంటి పొరపాట్లుకు తావులేకుండా రీసర్వే కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ మయూర అశోక్ సర్వే అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. వేములాపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఘౌరసరఫరాల గోడౌన్ కు సంభందించి సర్వే నెంబర్ 78/5లో 2.50ఎకరాల భూమిని జాయింట్ కలెక్టర్ అశోక్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ యాళ్ళ రమణ, మండల సర్వేయర్ వెంకటరావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**రామభద్రపురం, జూన్ 6 ప్రభాతవార్త :** స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ అధికారి వి.వెంకటయ్య మండలంలో ఉన్న 17 రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ కాలానికి రైతులకి అవసరమయ్యే వరి విత్తనాలు ముందుగా కృషియాప్‌లో నమోదు చేసిన తరువాత మాత్రమే రైతులకి సరఫరా చేయాలన్నారు. అలాగే కౌలు రైతులని గుర్తించి వారికి సిసిఆర్‌సి కార్డ్ జారీ చేసేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వుండే రైతులతో పచ్చిరొట్ట విత్తనాలు వేయించేలా మరియు. పిఎండిఎస్ కిట్స్ ఇచ్చి వాళ్ళతో నవధాన్య సాగు చేయించాలని చెప్పటం జరిగింది. పిఎం కిసాన్ ఇకెవైసి పెండింగ్‌లో ఉన్న రైతులకి ఇకెవైసి చేయించాలన్నారు. మిల్లెట్ మిషన్‌లో ప్రతి సిబ్బంది రైతులతో. రాగి లేదా కొర్ర ఇతర చిరు ధాన్యాల సాగు చేయించాలని సూచించారు.

# హద్దులను సక్రమంగా గుర్తించాలి : ఆర్డీవో



**దత్తిరాజేరు, జూన్ 6 ప్రభాతవార్త :** గిరిజన యూనివర్సిటీ హద్దులను మ్యాప్ ప్రకారంగా గుర్తించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి శేషశైలిజ అన్నారు మంగళవారం యూనివర్సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు రోడ్డును 120 మీటర్లు వెడల్పు చేయాలని అధికారులకు తెలిపారు. రైతులకు నష్టపరహారాన్ని చెల్లించడం జరిగింది అన్నారు పనులు వేగవంతం చేయాలని. తాసిల్దార్‌కు చెప్పారు పనులలో ఎటువంటి తప్పిదాలు జరగకూడదని సర్వేర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సూర్యనారాయణ, సెక్రటరీ సుప్రియ దాస్, డిఈ వాణి, జేఈ నరసింహమూర్తి, వీఆర్వో చిరంజీవి పాల్గొన్నారు.

# వీరఘట్టం ఎంపీడీఓగా జయంత్ ప్రసాద్



**వీరఘట్టం, జూన్6 (ప్రభాత వార్త) :** వీరఘట్టం ఎంపీడీఓగా జి.జయంత్ ప్రసాద్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కవిటి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎఓగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడ ఎంపీడీఓగా ఇక్కడకు వచ్చారు. ఇంత వరకు ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓగా కొనసాగిన ఎఓ వై.వెంకటరమణ తిరిగి ఆయన మాతృస్థానానికి వెళ్లారు.

## టిడ్కో ఇళ్ల సముదాయంలో

# మౌలిక సదుపాయాలు కల్పించాలి



**విజయనగరం కార్పొరేషన్, జూన్6 (ప్రభాత వార్త) :** నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేవిధంగా గృహ సముదాయాల వద్ద త్వరితగతిన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని టిడ్కో అధికారులకు హౌసింగ్ కమిటీ సూచించింది. ఈమేరకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో టిడ్కో, నగరపాలక సంస్థ అధికారులతో హౌసింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. హౌసింగ్ కమిటీ సభ్యుడు ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ మాట్లాడుతూ నగరంలో సారిపల్లి, సోనియానగర్ ప్రాంతాలలో టిడ్కో ఇళ్ళ నిర్మాణాల వద్ద ఎదురవుతున్న క్షేత్రస్థాయి ఇబ్బందులను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా సముదాయాల వద్ద ప్రస్తుతం నెలకొన్న సమస్యలపై వివరిస్తూ వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా సారిపల్లి ప్రాంతంలో ఇప్పటికే అనేక మంది గృహ లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసి అక్కడ నివాసం ఉండేవిధంగా ఏర్పాట్లు చేశారు. అయితే తాగునీటికి నెలకొన్న ఇబ్బందులపై రాజేష్ సమావేశం దృష్టికి తీసుకుచ్చారు. హౌసింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ల కుటుంభుక్త తవిటిరాజు, మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నివాసయోగ్యానికి అనుకూలంగా లేని విధంగా ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేశారన్నారు. టిడ్కో ఈఈ ఎస్.జ్యోతి మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల సముదాయాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలోనే అందరికీ ఇల్లు అందజేసే విధంగా చూస్తామన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, హౌసింగ్ కమిటీ సభ్యులు గాదం మురళి, టిడ్కో ఏఈలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి వ్యాపారుల భాగస్వామ్యం అవసరం



**విజయనగరంటౌన్, జూన్6 (ప్రభాత వార్త) :** భారతీయ జనతా పార్టీ విజయవంతంగా 9 సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్.వి.ఎన్.లేక్ ప్యాలస్‌లో జిల్లా వాణిజ్య, వ్యాపార వర్తకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎం.ఎల్.సి. పి.వి.ఎన్.మాధవ్ హాజరై, వ్యాపార వర్తకులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశం ప్రపంచంలోనే ఉన్నత దేశంగా అవతరించడానికి వాణిజ్య, విక్రయాలు, వ్యాపారస్తుల భాగం ఎంతైనా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి 9 సంవత్సరాల పాలనలో యువతకు, చిన్న తరహా వ్యాపారస్తులకు స్వయం శక్తితో ఎదగడానికి ప్రవేశపెట్టిన విధానాలు, పథకాలను వ్యాపారస్తులకు వివరించారు. ప్రధాని దేశాభివృద్ధికి విదేశాలతో ఏర్పరుస్తున్న సత్ సంబంధాలను, వాటివల్ల కలిగే భారత జాతికి లాభాలను వివరించారు. అలాగే వాణిజ్య, వ్యాపారస్తుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ గద్దె బాబురావు, బిజేపి జిల్లా ఇన్‌ఛార్జి రామరాజు, బిజెపి విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ బొబ్బిలి శ్రీను, ఏపీ స్వచ్ఛ భారత్ కోకన్వీనర్ కుసుమంచి సుబ్బారావు, జనరల్ సెక్రటరీ పతివాడ రాజేష్, జిల్లా వాణిజ్య, వ్యాపార వర్తకులు పాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డీస్ ఫార్మా కంపెనీకి ఉత్తమ పర్యావరణ అవార్డు




**విజయనగరం, జూన్6 (ప్రభాత వార్త) :** జిల్లాలోని పూసపాటిరేగ మండలం పరిధిలో ఉన్న డాక్టర్ రెడ్డీస్ ఫార్మా కంపెనీ (సిటిఓ-యూనిట్ 6)కు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి ఉత్తమ పర్యావరణ అవార్డు లభించింది. ఈ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా రెడ్డీస్ ఫార్మా ప్రతినిధి కెవిఎస్ఎన్ రాజు, ప్లాంట్ హెడ్ ధర్మేష పంచల్, ఎన్విరాన్‌మెంట్ హెడ్ శ్రీధర్ సప్ప తదితరులు అందుకున్నారు. రెడ్డీ ఫార్మా కంపెనీకి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# 'ముచ్చు'తో చిచ్చు... రగులుతున్న రచ్చ!

## - అంబేద్కర్ రైట్స్ నిరసన గళం - రేపు డిప్యూటీ మేయర్-1 ఎన్నిక

**విజయనగరం కార్పొరేషన్, జూన్6 (ప్రభాత వార్త) :** విజయనగరం నగర పాలక సంస్థలో డిప్యూటీ మేయర్-1 అభ్యర్థి ఎంపికలో అధికార పార్టీ సభ్యుల్లో చిచ్చు రేగుతోంది. ఆశావహుల మధ్య నిప్పు రగులుతోంది. అధికార పార్టీ పెద్దలకు తలనొప్పిగా మారుతోంది. ఏది ఏమైనప్పటికీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నిర్ణయించిన అభ్యర్థికే డిప్యూటీ మేయర్ పదవి వరిస్తుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని వైసిపి వర్గాలు చెబుతున్నాయి. ఇంతవరకు డిప్యూటీ మేయర్-1గా కొనసాగిన ఇసరపు రేవతీదేవి తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈనెల 8వ తేదీన డిప్యూటీ మేయర్-1 ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలో అనుసరించవలసిన వ్యూహంపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో జరిగిన పాలకవర్గ సభ్యుల సమావేశంలో ఒకటో వార్డు సభ్యురాలు ముచ్చు లయ పేరు ప్రస్తావనకు వచ్చింది. ఎవరూ అభ్యంతరం చెప్పకపోవడంతో లయను ఎన్నుకోవాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. అంతకు ముందే లయ పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. అయితే డిప్యూటీ మేయర్-1 పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలనే డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది. ఆత్మ గౌరవ పోరాటం పేరిట 'రిజర్వేషన్ కాదు.. ఇప్పుడు కావాల్సింది మా రిప్రజెంటేషన్' అని ఉత్తరాంధ్ర అంబేద్కర్ రైట్స్ ఆధ్వర్యంలో నిరసన గళం విప్పారు. మరోవైపు డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేసిన ఇసరపు రేవతీదేవి కుటుంబీకులతో పాటు ఈ పదవిని ఆశిస్తున్న ఏడువ వార్డు సభ్యురాలు పొంతపల్లి మాలతి, ఆమె భర్త గోపి అలక వహించినట్లు తెలిసింది. మాలతికి కూడా డిప్యూటీ మేయర్ ఇస్తారనే ప్రచారం జరిగింది. సమీకరణల నేపథ్యంలో లయ వైపు మొగ్గు చూపడంతో మాలతి దంపతులు మనస్థాపం చెందినట్లు తెలుస్తోంది. ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా సజావుగా సాగుతుందని అనుకున్న తరుణంలో డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపికలో వైఎస్ఆర్ పార్టీ పెద్దలకు తలనొప్పులు వచ్చాయి.

# 203వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం



**కొత్తవలస జూన్6 (ప్రభాత వార్త) :** మండలంలో దేశపాత్రునిపాలెం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శృంవరపు కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేపట్టారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు వైసీపీ ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడిగి తెలుసుకుంటున్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుందని స్థానికులు చెప్పడంతో ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. వారి వద్ద నుంచి ఆశీర్వాదాలు తీసుకున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, మళ్లీ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారుల తలుపు తట్టి మరీ వారినీ ఆప్యాయంగా పలకరించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కన్న కొడుకు, పెద్దన్నగా మీ అందరినీ సాకుతున్నారని, మీకు అండగా నిలుస్తున్నారని తెలుపుతూ అందరి ఆశీర్వాదాలు సీఎం జగన్‌పై వైసీపీ ప్రభుత్వంపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, జేసిఎస్ మండల ఇన్‌ఛార్జ్ బొంతల వెంకట రావు, స్థానిక నాయకులు సర్పంచ్ దలాయి అప్పరాజు, లక్ష్మీ, ఎంపిటిసి కోరుబిల్లి లక్ష్మీ, నరసింగరావు, వార్డు సభ్యులు ఐతంశెట్టి శ్రీను, బొడ్డు అప్పారావు, ఏడువాక నారాయణ, కోరుబిల్లి స్వామినాయుడు, ఎల్లపు రమణ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**కురుపాం, జూన్6 (ప్రభాత వార్త) :** భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ అన్నారు. కురుపాం మండలం మొండెంఖల్లులో నిర్మాణంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల అదనపు భవనాలను మంగళవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. వర్షాకాలానికి ముందుగానే నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడరాదని పేర్కొన్నారు. విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కొలతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్‌కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# ఘనంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు



**నెల్లిమర్ల, జూన్6 (ప్రభాత వార్త) :** నెల్లిమర్లలోని శ్రీరామ్‌నగర్ కాలనీ లో నిర్మితమైన వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ, విమాన శిఖర, ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం అర్చకులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ ఆలయంలో ఈ నెల 8వ తేదీన ప్రతిష్టా కార్యక్రమాలు జరుగునున్నాయి. ఇందులో భాగంగా ఈ పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మంగళవారం సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రార్థన, దీక్షాధారణలతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం విశ్వక్షేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం,అజస్ర దీపారాధన, మృత్యంగ్రహణం,అంకురార్పణ, వాస్తు పూజ, అగ్ని మధనం,సర్వ అగ్ని కుండేషు అగ్ని ప్రతిష్టాపనం,వాస్తు హోమం,ఉక్త హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటి ప్రతినిధులతో పాటు స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 322 మంది జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీకి కమిటీ ఆమోదం

**విజయనగరం, జూన్6 (ప్రభాత వార్త) :** 2023-24 సంవత్సరాల కాలపరిమితికి గాను విజయనగరం జిల్లాలో పని చేస్తున్న 322 మంది జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీకి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధ్యక్షతన మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఆన్‌లైన్ ప్రక్రియలో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ, జీవో నెం.38లో పేర్కొన్న నిబంధనలు, జర్నలిస్టుల అర్హతా ప్రమాణాలు తదితర అంశాలపై చర్చ సాగింది. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర విభాగాల నుంచి జిల్లా వ్యాప్తంగా 385 మంది దరఖాస్తు చేసుకోగా జీవో నెం.38 నిబంధనల మేరకు అన్ని అర్హతలున్న 322 మందికి తొలి విడతలో అవకాశం కల్పిస్తూ కమిటీ అంగీకారం తెలిపింది. వారిలో పెద్ద, చిన్న తరహా పత్రికలు, పీరియాడికల్స్ నుంచి 165, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 122, ఫ్రీలాన్స్, వెటరన్, ఇతర విభాగాల 35 మంది జర్నలిస్టులు ఉన్నారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.రమేశ్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, పరిశీలన, జీవో నెం.38లోని నియమ నిబంధనలు, ఇతర అంశాల గురించి సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.రమేశ్, గృహ నిర్మాణ శాఖ పీడీ రమణమూర్తి, ఆర్టీసీ ఆర్.ఎం. అప్పలనారాయణ, మరో ఉన్నతాధికారి శ్రీనివాసరావు, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ అప్పలరాజు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, ఇతర కమిటీ సభ్యులు ఎ. సూరిబాబు(సాక్షి), కె.రమేశ్ నాయుడు(ప్రజాశక్తి), ఎం.ఎం.ఎల్.నాయుడు(10టీవీ), వి.వెంకట జగన్నాథ రావు(ఎన్.టి.వి.), కె.జె.శర్మ(అక్షర కెరటం), బి.జోగారావు(ఆంధ్రజ్యోతి) తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత ప్రయాణానికి హెల్మెట్ ధారణ తప్పనిసరి

## విశాఖ ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



ప్రమాద రహిత ప్రయాణానికి హెల్మెట్ ధారణ తప్పనిసరి అని ద్విచక్ర వాహన దారులందరు హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాల్యలని విశాఖ ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాసరావు అన్నారు. పుదుచ్చేరి రాష్ట్ర మాజీ మంత్రి టీటీడీ పాలకమండలి సభ్యుడు ముఖ్యమంత్రి జగన్ సన్నిహితుడు మల్లాడి కృష్ణారావు 60వ జన్మోదిన వేడుకలు ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ వద్ద రాష్ట్ర బీసీ నాయకుడు విశ్వనాథపల్లి నాగసుందరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ మస్త్యకార్మికులకు నగర వాసులకు ఉచితంగా ఐఎస్ఐ నాణ్యత ప్రమాణాలు కలిగిన హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మత్స్యకార ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు పాల్గొని కేక్ కట్ చేసి అనతరం హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్లాడి కృష్ణారావు పుట్టినరోజు వేడుకలు సమాజహితంగా సేవా కార్యక్రమాల మధ్యలో జరపడం అభినందనీయమన్నారు. కోలా గురువులు మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ప్రజా సేవాలోనే జీవిస్తున్న మహోన్నత వ్యక్తి మల్లాడి కృష్ణారావు అని కొనియాడారు. విశ్వనాథపల్లి నాగసుందరం మాట్లాడుతూ ఆయన జన్మదినం సందర్భంగా నగరంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నిరంతరం పని ఒత్తిడితో సతమతమయ్యే మస్త్యకార్మికులకు ఎటువంటి వాహన ప్రమాదం జరుగుకుండా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ ఏసీపీలు రాజీవ్‌కుమార్, జాన్ మనోహర్, సంస్థ ప్రతినిధులు బచ్చుల త్రిమూర్తులు సమిధ భరత్ ఫౌండేషన్ ప్రతినిధులు, మల్లాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మేనిఫెస్టోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత తయారుచేయించిన టిడిపి ఎన్నికల మెనిఫెస్టో పోస్టర్ మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జి చిక్కాల విజయ్‌బాబు, కుట్టకార్తీక్, కొయిలాడవెంకటేష్, సనపల వరప్రసాద్,గొంప ధర్మ, 55వ వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, ప్రధానకార్యదర్శి ఎం.అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు ఈ.ఈశ్వరరావు, కార్యదర్శి ఎం.దేవి, బి.శ్రీకాంత్ ఐటిడిపి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ నానో టెక్నాలజీలపై గీతం సదస్సు

రుషికొండ, జూన్ 6, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం మరియు ఖతార్‌లోని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా జూలై 6నుంచి 8వ తేదీ వరకు అంతర్జాతీయ సదస్సును విశాఖలోని గీతం ప్రాంగణంలో నిర్వహించనున్నాయని స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె శ్రీకృష్ణ తెలిపారు.ప్రపంచంలో ని వివిధ దేశాల నుంచి 50మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. సదస్సులో బయోమెటీరియల్స్ సోలార్ సెల్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ హైడ్రోజన్ ప్రొడక్షన్, స్మార్ట్ నానో సెన్సార్స్ టిస్యూ ఇంజనీరింగ్ త్రిడి మరియు 4డి ప్రింటింగ్ హైటెక్ డివైజస్ ఇనార్గానిక్ మరియు సాఫ్ట్ మేటీరియల్స్ తదతర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయని సదస్సు కోకన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి తెలిపారు. సదస్సులో పాల్గొనిదలచిన వారు జూన్ 15వ తేదీలోగా సదస్సు పేరిట ప్రారంభించిన వెబ్‌సైట్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో గల కోకన్వీనరును సంప్రదించాల్సిందిగా కోరారు.

# మంచినీటి గ్యాలరీని శుద్ధి చేయండి

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు డిమాండ్

ఆరిలోవ, జూన్ 6, ప్రభాతవార్త



ముడసర్లోవ రిజర్వాయర్ నుండి సరఫరా జరిగే మంచినీటి గ్యాలరీని వెంటనే జీవీయంసీ అధికారులు దృష్టి సారించి గ్యాలరీని శుద్ధి చేయాలని తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ముడసర్లోవ పార్కు వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పరిశీలించారు. రిజర్వాయర్ నుంచి వచ్చే నీరు పూర్తిగా కలుషితమై పూర్తిగా మురిగిపడి ఉండడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంతా ప్రజలకు ముడసర్లోవ రిజర్వాయర్ నుంచి సరఫరా జరిగే త్రాగు నీరు ఫిల్‌ట్రేషన్ గ్యాలరీ వద్ద ఫిల్టర్ అయిన చోట పూర్తిగా మురిగినీరు నిల్వఉండడం జీవీయంసీ అధికారులు నిర్లక్ష్యానికి ప్రతిరూపమన్నారు. ఇంతటి కలుషితమయ్యే నీరుని ప్రజలకు ఏ విధంగా సరఫరా చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు ఇటువంటి నీరు త్రాగి రోగాల బారిన పడి విషజ్వారలకు గురిఅవుతారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు హాయంలో జీవీయంసీ కమిషనర్ దృష్టిలో పెట్టి సుమారు 50 నుండి 60 లక్షలతో సుబ్రం చేయడం జరిగిందన్నారు. కానీ ఈ వైఎస్సార్ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళ పూర్తియిన ఇటు వైపు చూడకపోవడం అన్యాయమన్నారు. ముడసర్లోవ రిజర్వాయర్ చుట్టు 9 కోట్ల ఖర్చు పెట్టి గోడ నిర్మాణం చేపట్టారు కాని 50 లక్షలతో మంచినీటి గ్యాలరీ అధునికరణ చేయకపోవడం సిగ్గుచేటని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మంచినీటి గ్యాలరీని శుద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, తెదేపా నాయకులు బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, మగడ రాజబాబు, బాదరు బాలరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# వార్డు పర్యటనలో కార్పొరేటర్ రోహిణిరామన్

ఆరిలోవ, జూన్ 6, ప్రభాతవార్త



జీవీయంసీ 12వ వార్డు నేతాజీ నగర్‌లో మంగళవారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి లైట్లు , మంచినీటి సరఫరా, శానిటేషన్ గురించి ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో వార్డు అధ్యక్షులు సత్తి మందారెడ్డి, రాజు, శానిటేషన్ సెక్రటరీ శ్రీను, గణేష్, శ్రీకాంత్, యాసిస్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ వ్యవహారాల గౌరవ సలహాదారుడికి -జాన్‌వెస్లీ శుభాకాంక్షలు

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



క్రైస్తవ వ్యవహారాల గౌరవ సలహాదారుడిగా నియమితులైన ఎం. బాల స్వామి ప్రమాణస్వీకారం, భాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రక్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈసందర్భంగా జాన్‌వెస్లీ ముందుగా బాలస్వామికి శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు చేస్తున్నటువంటి సంక్షేమానికి మరింత సలహాలు సూచనలను చేయాలని ఆకాంక్షించారు.

# ఆరాధ్య దేవత మోదకొండమ్మను దర్శించుకున్న డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దేవత మాడుగుల మోదకొండమ్మ పండుగ సందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో మంత్రికి ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ వారు పలు దూర ప్రాంతాల నుంచి అమ్మవారి



దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెదబాబు, వైస్ ఎంపీపీ రాజారాం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ బీచ్‌లో యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం కార్యక్రమం

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త




ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ లో ఒకటైన యాకిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో వైజాగ్లోని రుషికొండ బీచ్లో క్లీన్ ఏ ధాన్ అనే పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. 25ప్లస్ బీచ్‌లు నీటి వనరులను శుభ్రం చేయడానికి బ్యాంక్ దేశవ్యాప్తంగా ప్రచారంలో భాగంగా ఈ చొరవ ఉంది ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించ ఆవశ్యతను నొక్కిచెప్పడానికి సుమారు 120 ప్లస్ వాలంటీర్లు ప్రచారంలో చేరారు. ముఖ్యఅతిధిగా జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ సన్యాసిరావు స్వచ్ఛంద సంస్థ భాగస్వామి మనం వనం పాల్గొన్నారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచ్ ఉద్యోగులు స్థానిక కమ్యూనిటీలు పర్యావరణ కార్యకర్తలు ప్రభావశీలురు, స్థానిక అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు. వారు నీటి వనరులు నుంచి సుమారు 450 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.

# ఉద్యోగ విరమణ వయసుకు మాత్రమే మనసుకు కాదు

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



ఉద్యోగ విరమణ అనేది వయసుకు మాత్రమే కాని మనసునకు కాదని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తంచేసారు.గత 36సంవత్సరాలు స్టీల్‌ప్లాంట్ టిపిపి విభాగంలో సుదీర్ఘసేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఎన్ఎస్ భరద్వాజ్ (సీనియర్ గాయకులు)ను రాగమాలిక సాంస్కృతిక సేవా సంస్థ బృందం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాజీ డిసిపి, గాయకుడు,సంస్థ కన్వీనర్ మహమ్మద్‌ఖాన్,చౌదరి అప్పారావు,చింతపల్లి సత్యనారాయణ,కోశాధికారిపార్థ, రాగమాలిక సభ్యులు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమను ఘనంగా సత్కరించినందుకు భరద్వాజ్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఒడిశా ఘటనపై సిబిఐ దర్యాప్తు ...

## సంఘటనా స్థలానికి వచ్చిన సిబిఐ బృందం

జ్ఞానాపురం, జూన్ 6 ప్రభాతవార్త

ఒడిశాలోని జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్ (సిబిఐ) కేసును నమోదు చేసినట్టు వాల్తేరు డిఆర్ఎం అనూప్ సత్‌పతి తెలిపారు. రైల్వే మంత్రిత్వశాఖ అదేశాల మేరకు సిబిఐ కేసును నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. దీనిపై సిబిఐ బృందం ఒడిశాలోని బాలాసూర్ ప్రాంతానికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే రైల్వే భద్రతా అధికారులు, ఇతర దర్యాప్తు సంస్థలు ప్రమాద ఘటనపై ప్రాదమిక దర్యాప్తు చేపట్టి తుది నివేదికను రైల్వే బోర్డుకు అందజేయనున్నారు. ఈ దర్యాప్తులో డ్రైవర్ తప్పిదం లేదని, అలాగని రైలు నిర్ణీత వేగంతోనే ప్రయాణం సాగిస్తుందని ప్రాధమికంగా అదికారులు గుర్తించారు. ఇంటర్ లాకింగ్ సిస్టమ్స్‌లోకి గుర్తు తెలియని వారు ప్రవేశించి సిస్టమ్స్‌లో మార్పులు చేసినట్టు ప్రాధమికంగా దర్యాప్తులో తేలినట్టు సమాచారంతో పాటు రైల్వే మంత్రి కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. దీని వెనుక కుట్రకోణం ఉండటంతో రైల్వే దర్యాప్తు సంస్థలతో పాటు సిబిఐ కూడా దర్యాప్తు చేపట్టి కుట్రకోణంలోనే దర్యాప్తు చేపట్టినున్నట్టు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిఆర్‌పిఎస్ కటక్ పోలీసులు కేస్ నెంబర్ 64 ద్వారా ఈనెల 3న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిబిఐ ఈ దర్యాప్తులన్నీ పరిశీలన చేసి ముందుకు వెళుతుందా, లేదా తన సొంత నిర్ణయాలతో దర్యాప్తు చేపడుతుందో అనేది వేచి చూడాల్సి ఉంది. ఏదైనా క్లూ కోసం సిబిఐ దర్యాప్తు చేపడితే ఏ విధంగా ప్రమాదం జరిగింది అనేది బయటకు రావచ్చని అధికారులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రైలు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

అనకాపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణంలోని స్థానిక నాలుగురోడ్ల జంక్షన్ (నెహ్రూ చౌక్ జంక్షన్) వద్ద ఇటీవల ఒరిస్సా రైలు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మశాంతి చేకూరాలని మాజీ ఎమ్మెల్యే , టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రైలు ప్రమాద భాధితులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్‌చేసారు. రైలు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలలో ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్‌చేసారు. ప్రమాదానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలారపు త్రినాధ్, బొద్దపుప్రసాద్, సబ్బవరపు గణేష్, కొణతాల రత్నకుమారి, ఆళ్ళ రామచంద్రారావు, ఆకుల నానాజీ, సూరి సతీశ్‌కుమార్, దనాల విష్ణు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పలు రైళ్లను రద్దుచేసిన అధికారులు

జ్ఞానాపురం, జూన్ 6 ప్రభాతవార్త

ఒడిశాలోని జరిగిన ప్రమాద ఘటనతో ఆ రూట్లో వెళ్ళాల్సిన పలు రైళ్లను అదికారులు రద్దు చేశారు. వాటి వివరాలిలా ఉన్నాయి. రద్దయిన రైలు వివరాలను వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి విడుదల చేశారు. 1. హౌరా-విశ్వేశ్వరయ్య రైలు (12863) హౌరా నుంచి ఈ నెల 6న రద్దయిది. 2 విశ్వేశ్వరయ్య-హౌరా(12864) విశ్వేశ్వరయ్య టెర్మినల్‌లో ఈ నెల 8వ తేదీన బయలుదేరాల్సిన రైలు రద్దయింది. 3. షాలిమార్-వాస్కోడిగామా (18047) షాలిమార్‌లో ఈనెల 6న బయలుదేరాల్సింది రద్దయింది. 4. వాస్కోడిగామా-షాలిమార్ (18048) వాస్కోడిగామాలో ఈ నెల 9న బయలుదేరాల్సిన రైలు రద్దయింది. 5. హౌరా-ఎంజిఆర్ చెన్నై (12839) ఈ నెల 6, 7వ తేదీల్లో హౌరాలో బయలుదేరాల్సిన రైళ్ళు రద్దయ్యాయి. 6. షాలిమార్-త్రివేండ్రం (22642) షాలిమార్‌లో ఈ నెల 6వ తేదీన బయలుదేరాల్సిన రైలు రద్దయింది. 7. షాలిమార్-హైదారాబాద్ (18045) ఈస్ట్‌కోస్ట్ రైలు షాలిమార్‌లో ఈ నెల 7వ తేదీన రద్దయింది 8. హైదరాబాద్ -షాలిమార్ (18046) రైలు ఈ నెల హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీన రద్దయింది. 9. చెన్నై-షాలిమార్ (12842) కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 7వ తేదీన చెన్నైలో రద్దయింది. 10. హౌరా-సత్యసాయ (22831) రైలు హౌరాలో ఈనెల 7న బయలుదేరాల్సిన రైలు రద్దయింది. 11. సత్యసాయి ప్రశాంతి-హౌరా (22832)ఈ నెల 9వ తేదీన సత్యసాయి నుంచి బయలుదేరాల్సిన రైలు రద్దయింది. 12. తంబరం-సత్రాగంజి (22842) రైలు ఈ నెల 6వ తేదీన తంబరంలో రద్దయింది. 13. బగల్‌పూర్-విశ్వేశ్వరయ్య టెర్మినల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 7వ తేదీన రద్దయింది. 14. కన్యాకుమారి-డిబ్రుఘర్ (22503) రైలు ఈ నెల 7వ తేదీన కన్యాకుమారి నుంచి రద్దయింది. 15. షాలిమార్-సికింద్రాబాద్ (22849) షాలిమార్‌లో ఈ నెల 7వ తేదీన రద్దు చేశారు. 16. ఎస్ఎంవి బెంగుళూర్-హౌరాల మధ్య నడిచే 22888 రైలు బెంగుళూర్ లో ఈ నెల 8వ తేదీన రద్దయింది. 17. ఎస్ఎంవి బెంగుళూర్- అగర్తల హాంసఫర్ (12503) బెంగుళూర్ నుంచి ఈ నెల 7వ తేదీన రద్దయింది.

# నిషేధిత ప్లాస్టిక్ కలిగిన ఉన్న దుకాణాలకు

# అపరాధ రుసుము వసూలు

## ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో దాడులు

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల ద్వారా అపరాధ రుసుం వసూలు చేశారు. పర్యావరణదినోత్సవాన్ని పురష్కరించుకొని ఇకో-వైజాగ్ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ప్లాస్టిక నిర్మూలన కొరకు వాహనాలతో పాటు ప్రత్యేక స్క్వాడ్ టీం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పరిధిలో ప్లాస్టిక్ అమ్మే దుకాణాలుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు దాడులు నిర్వమించి నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాల నుంచి మినిమం 2వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ కమిషనర్ ఎంతో ప్రయత్నిస్తున్నారని అదనపు కమిషనర్ తెలిపారు. నగర పరిధిలో చిన్న పెద్ద దుకానాధారులు నిషేధిత ప్లాస్టిక అమ్మడం, వాడకం చేసినట్లయితే అపరాధ రుసుంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# వైఎస్సార్ బీమాకు నేడు అఖరి రోజు

## 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ

జ్ఞానాపురం, జూన్ 6 ప్రభాతవార్త

వైఎస్సార్ బీమా నమోదు చేయాలనుకున్న వారు సచివాలయంలోని వాలంటీర్లను సంప్రదించాలని 41వ వార్డు కార్పోరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ తెలిపారు. వై.ఎస్.ఆర్. బీమా కొత్తగా నమోదు చేసుకోడానికి, పాతవాళ్ళు కొత్తగా నమోదు కూడా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ నమోదు కార్యక్రమాలు ఈనెల 7వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని ఎవరైనా ఇప్పటికీ నమోదు చేసుకోకపోతే వెంటనే వాలంటీర్లను కలవాలని ఆమె కోరారు. గడువు పూర్తయిన తర్వాత ఏమీ చేసేది ఉండదని ఆమె 41వ వార్డు ప్రజలను కోరారు.

# ఎంపి విజయసాయిరెడ్డిని కలిసిన చైర్మన్ డా.జాన్‌వెస్లీ

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డిని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై విజయసాయిరెడ్డితో చర్చించారు.

# పాస్టర్ల రెండోవిడత గౌరవ వేతనం తక్షణం విడుదల చేయాలని డిప్యూటీ సిఎంకు వినతి

జగదాంబ, జూన్ 6, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అంజద్‌భాషాని మర్యాద పూర్వకంగా కలిసి పాస్టర్లకు మొదటి విడత రెండో విడత గౌరవ వేతనం తక్షణమే విడుదల చేయాలని కోరుతున్న రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.

# వర్ధమాన చిత్రకారిణికి రాజ్యసభ సభ్యులు

# జివిఎల్ నరసింహారావు అభినందన

అనకాపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రకారులకు, కళాకారులను ప్రోత్సహించడం, భారతీయ ప్రాచీన సంస్కృతిలో ఒకభాగం.ఆకాష్ ఇనిస్టిట్యూట్‌లో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతున్న వర్ధమాన చిత్రకారిణి కనీమేరక భువనేశ్వరిని ప్రత్యేకంగా అభినందించారు. ఫోటోచూసి తన ఛాయా చిత్రాన్ని 30 నిమిషాల సమయంలో చిత్రీకరించి కానుకగా ఇచ్చినందుకు అభినందించారు. చిన్నతనము నుంచే విద్యపట్ల, ఫైన్‌ఆర్ట్స్‌పట్ల,క్రీడలపట్ల విద్యారుధలు అంకితభావంతో కృషిచేయాలని అన్నారు. భారతప్రధాని మోడీ విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యమును వెలికితీసి వారిని ప్రోత్సహించడానికి దేశంలోని అన్ని ముఖ్య నగరాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ని ప్రారంభించారని అన్నారు. వర్ధమాన చిత్రకారులకు తల్లిదండ్రులు, అదాృపకులు వారి కళలను గుర్తించి ప్రోత్సహించాలనా న్నరు. ఈ అభినందన కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, కె.సత్తిబాబు, వంశీ, సుబ్రహ్మణ్యం, ప్రసాదరాజు, గేదెల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.







**తహశీల్దార్ వారి కార్యాలయం, గోపాలపట్నం**

ఆ.క నెం 594/2023/ A/ Dt. 23/05/2023

**పత్రికా ప్రకటన**

గోపాలపట్నం మండలం, కప్పరాడ గ్రామ కాపురస్తులు శ్రీమతి ఉప్పాడ వరలక్ష్మి D/o ఆర్.ముత్యం, డోర్ నెం. 37-10-7, కప్పరాడ గ్రామం గోపాలపట్నం మండలం, విశాఖపట్నం వారు, ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | సర్వే నెం. | విస్తీరణము |
|---|---|---|
| కప్పరాడ | 11-1A1A Part | 215 SQ. Yards |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములు లోగా శ్రీ జాయింటు కలక్టరు మరియు కాంపిటేంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలక్టరు కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహశీల్దార్, గోపాలపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహశీల్దారు,**
**గోపాలపట్నం మండలం, విశాఖపట్నం**

## ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలు



పీఎం పాలెం, జూన్ 6, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర్ రావు తెలియజేస్తూ జిల్లాలో ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్స వాలు ఈనెల 5 నుంచి 17వ తేదీ వరకు జరగబోవు ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ఫోర్ట్ నైట్ నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి జగదీశ్వర్ రావు తెలిపారు. వేసవి నుంచి వర్షాకాలం వచ్చే సమయంలో అతిసారం బారిన పడే ప్రమాదం ఉన్నందున అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5సం.ల పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వెళ్లి ఓఆర్ఎస్, జింకు మాత్రలు సరఫరా చేస్తారని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రం సచివాలయాలు వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు, అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్, జింకు కార్నర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ఎస్.జీవన్రాణి, ప్రోగ్రాం అధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు.

## ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

పీఎం పాలెం, జూన్ 6 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో కలిపి డా.పి.జగదీశ్వరరావు వారు ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాల సందర్భంగా గోడపత్రికను అవిష్కరించారు. ఈ నెల 5వ తేది నుండి 17వ తేదీ వరకు జరుగబోవు ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలు నిర్వహిస్తామని డా.పి.జగదీశ్వర రావు వారు తెలియచేశారు. వేసవి నుండి వర్షాకాలం వచ్చే సమయంలో అతిసారం బారిన పడే ప్రమాదమున్నందున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సం.ల పిల్లలు ఉన్న ప్రతీ ఇంటికి ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంఎస్ వెళ్లి ఓఆర్ఎస్, జింక్ మాత్రలు సరఫరా చేస్తారని తెలిపారు. డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి వారు మాట్లాడుతూ ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రతీ పట్టణ ఆరోగ్య కేంద్రం, సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్, జింక్ కార్నర్స్, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ గోడపత్రిక అన్ని ఆరోగ్య కేంద్రాలలోను వైఎస్సార్ క్లినిక్స్‌లోను, అంగన్వాడీ కేంద్రాల లోను, ప్రదర్శించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, బి.నాగేశ్వరరావు, డెమో, బి.జ్యోతి, ధర్మేంద్ర, మురళీకృష్ణ, శశిభూషణ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు ఆదివాసి గిరిజన విద్యార్థుల వైపు చూడరా

**-అణుకు ఆదివాసి గిరిజన గ్రామంలో స్కూల్ టీచర్‌ని ఏర్పాటు చేయండి -అణుకు ఆదివాసి గిరిజనులు ధర్నా**
**-ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే గోవిందరావు డిమాండ్**



కోటవురట్ల, జూన్ 6 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం గొట్టువాడ పంచాయితీ అణుకు ఆదివాసి కొందు గిరిజన గ్రామంలో 40 కుటుంబాలు 160 మంది జనాభా కొండ పైన జీవనం సాగిస్తున్నారు. గొటివాడ పంచాయితీ కేంద్రానికి 7కి.మీ దూరంలో అణుకు గ్రామం ఉంది. కొండల మధ్య ఏడు కిలోమీటర్ల దూరంలో స్కూల్‌కి వెళ్లాలంటే చిన్నపిల్లలు 5సం.లు నుండి 14సం.లు లోపు 40 మంది ఉన్నారు. గొట్టివాడలో ఉన్న స్కూల్‌కి వెళ్లాలంటే దట్టమైన అడవి మధ్యలో నుంచి నడుచుకుంటూ వెళ్ళాలి. ఈ విధంగా వెళ్లాలంటే పిల్లలు భయభ్రాంతులకు గురవుతూ స్కూల్‌కి వెళ్తున్నారు. అదే మా గ్రామంలో స్కూల్ టీచర్‌ని ఏర్పాటు చేస్తే మేము సొంతంగా స్కూలు బిల్డింగ్ నిర్మాణం చేసుకుంటాము. టీచర్‌ని ఏర్పాటు చేస్తే పిల్లలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకునే అవకాశం కలుగుతుంది. ఇప్పటికే అనేకసార్లు రాజకీయ నాయకులు, అధికారులు ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చిన స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పి వెళ్లిపోతున్నారు తప్ప ఫలితం లేకపోయింది. ఎన్నికల అయిన తర్వాత కనీసం మా వైపు ఏ ఒక్క నాయకులు గాని, అధికారులు గాని చూడడం లేదు. రాజకీయ నాయకులు. రోడ్డు మార్గం లేక మా గ్రామం కొండల మధ్యలో ఉంది. చీకటి పడితే చుట్టూ చీకట్లో బతుకుతున్నాము. మా గ్రామానికి కనీసం ఒక స్కూల్ టీచర్ ఏర్పాటు చేయండి. రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న మా నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాల్లో నాన్ షెడ్యూల్ మండలాల రావడం వల్ల కనీసం మాకు చదువుకునే అవకాశం కూడా లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మా గ్రామానికి ఓ టీచర్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గెమ్మిల రమ్య, తాంబేలి లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపి జెన్‌కో ప్రాజెక్టులో (తానా) ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ వైద్య పరీక్షలు క్యాంప్

మోతుగూడెం, జూన్ 6, ప్రభాతవార్త



సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో మోతుగూడెంలో తానా పౌండేషన్ (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) వారి ఆర్థిక సహాయ సహకారాలతో సౌజన్యంతో, గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్ ఉచిత మెడికల్ అండ్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం (70వ క్యాంప్)ను మోతుగూడెంలో ఏర్పాటు చేశారు. ఆత్మబంధువులం సేవా సంఘం తాడేపల్లిగూడెం వారి మిత్రబృందం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం ఏపి జెన్‌కో సీలేరు ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం జెన్‌కో ఆసుపత్రి ఆవరణలో ఉచిత క్యాన్సర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాదు గుంటూరు కిమ్స్ డాక్టర్స్ శ్రీకాంత్ సిబ్బంది పర్యవేక్షణలో ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 7గం.ల వరకు వైద్యపరీక్షలకు విచ్చేసిన పరిసర ప్రజలు సుమారు 150మందికి రొమ్ము క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గర్భాశయం క్యాన్సర్‌కు సంబంధించిన టెస్టులు చేశారు. వ్యాధి లక్షణాలు బారిన ఎవరైన పడివున్నరేమో అని ముందస్తుగా గుర్తించే విధంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. సంబంధిత వ్యాధులకు మందులు పూర్తిగా ఉచితం గా అందించారు. వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి 15రోజుల తరువాత రిపోర్ట్ అందచేయబడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మబంధువులం సేవా సంఘం బృందం శీతాల ఉపాకిరణ్ డి.వెంకటేశ్వరరావు, ఎన్.ప్రసాదబాబు, కే.నవీన్‌బాబు ఎస్.త్రిమూర్తులు పి.కొండబాబు వి.వెంకటేశ్వర రావు బి.రమాకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు జెన్ కో అధికారులు ఎస్.ఇ వెంకటేశ్వరరావు డి.ఇ బాలకృష్ణ ఈఈ వరప్రసాద్ ఎస్ ఏఇ ప్రసాద్ ఏపీఓ లు ప్రకాష్ సుబ్బారావు ఎన్‌టిఎస్ సుబ్బారామయ్య కోటేశ్వరరావు ఏఇలు విజయ్ కుమార్ పవన్ శివశంకర్ సూరినీడు నాయుడు కార్మికులు గ్రామ సర్పంచ్ ఆకెటి సీతా తదితరులు పూర్తి సహకారంతో క్యాన్సర్ క్యాంప్‌ను విజవంతంగా నిర్వహించామని తెలిపారు. సుమారు 15 వేల రూపాయల ఖర్చుతో కూడుకున్న స్క్రీనింగ్ టెస్టులను ఉచితంగా అందించేలా ఏర్పాటు చేసిన తానా, గ్రేస్, ఏపి జెన్కో ఆత్మబంధువులం సేవా సంఘం వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.20లక్షలతో నిర్మించిన సి.సి రోడ్డు ప్రారంభం



మాడుగుల, జూన్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారు అనకాపల్లి జిల్లా దేవరాపల్లి లో గల ఎంపిపి స్కూల్ నుండి దేవరాపల్లి తెనుగుపూడి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ.20 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్డును ఆ శాఖ మంత్రి, ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జెడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాణి మయాంకదేవ్

మాడుగుల, జూన్ 6, ప్రభాతవార్త



మాడుగుల మోదకొండ అమ్మవారి జాతర పురస్కరించుకొని మంగళవారం మాడుగుల సంస్థాన వారసురాలు రాణి మయాంకు కుమారి దేవ్ కుటుంబ సమేతంగా మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు కమిటీ వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.అప్పలరాజు, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గొడుగురాయి గ్రామ సమస్యపై జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన మాజీ మంత్రి



పాడేరు, జూన్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం గెమ్మెలి పంచాయితీ గొడుగురాయి గ్రామంలో రహదారి, సాగు నీరు సమస్యపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్ర నాగరాజు గొడుగురాయి గ్రామంలో రహదారి, సాగునీరు సమస్య పరిష్కరించాలని గొడుగురాయి గ్రామంలో సుమారు 32 కుటుంబలు జీవనం సాగిస్తున్నప్పటికి రహదారి, సౌకర్యం లేని కారణంగా వర్షం అయితే గొడుగురాయి గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోయినా గర్భిణులు ఉన్న గొడుగురాయి గ్రామం నుండి రహదారి సౌకర్యం లేకపోవడం వలన అంబులెన్సు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది అని అల్లూరి జిల్లా కలెక్టర్‌కి మాజీ మంత్రి మణి కుమారి విన్నవించారు. అలాగే గొడుగురాయి గ్రామంలో 100 ఎకరాలకి పైగా సాగు భూమిలు పండించే వ్యవసాయ పొలాలు ప్రస్తుతం చెరువు దెబ్బ తిన్నడం వలన సంవత్సరానికి ఒక్క పంట పండించడానికి అంటే ఇబ్బంది పడే పరిస్థితి గొడుగురాయి గ్రామస్తులు ఉన్నారని మత్స్యరాస మణి కుమారి అన్నారు. గొడుగురాయి గ్రామంలో రహదారి, సాగునీరు సమస్య పరిష్కరించి ఆదుకోవాలని అల్లూరి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. ఈ గొడుగురాయి గ్రామ సమస్యపై అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వనుగు త్రినాథ్, టీడీపీ సీనియర్ నాయకులు మురళి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



మాడుగుల, జూన్ 6, ప్రభాతవార్త

మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర పురస్కరించుకుని మంగళవారం మాడుగులలో వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మాడుగుల దుర్గమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు వెయ్యి మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు పాలకుర్తి సర్వారావు, వనితా క్లబ్ అధ్యక్షురాలు పుట్టా మాధవి ఆధ్వర్యం వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కే నరేన్, పి.క్రాంతి, జే.నానాజీ, జేకే పార్వతీశం, కే.సంతోష్, ఎస్వీ కొండారావు, పి గురి, పి స్వాతి, కే దేముళ్ళ, ఎస్ సతీష్, పి సునీల్, పి మోహనరావు పి.విశాలి పాల్గొన్నారు. అలాగే సహకార సంఘ అధ్యక్షుడు పెరుమళ్ళ వెంకటరావు ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు వద్ద కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కొట్టేడు రమేష్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర మజ్జిగ పంపిణీ చేశారు. కిరాణా వర్తక సంఘం, కలాసి యూనియన్, విశాఖ డైరీ ఆధ్వర్యంలోనూ, మసీదు వీధిలో శ్రీనాథ రవి బ్రదర్స్ ఆధ్వర్యంలోనూ మజ్జిగ పంపిణీ చేపట్టగా, బస్టాండ్‌లో శ్రీనాథ్ ఎర్రంశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గ్లూకోజ్ వాటర్ పంపిణీ చేపట్టారు. చీడికాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు పుట్ట నానాజీ ఆధ్వర్యంలో బాటసారులకు ఫలహారం పంపిణీ చేపట్టారు. మొత్తం మీద పండగకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## జగనన్న సంక్షేమ పాలనకు దేశమంతటా ప్రశంసలు : శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, జూన్ 6,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు దేశమంతటా ప్రశంసలు లభిస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కోరాపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని గన్నెలబ్బి, బొడ్డగొంది, జాగేరు, కోరాపల్లి, మగబూరు గ్రామాలలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసన సభ్యులు భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 195 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత ఉండి ఇప్పటికీ సంక్షేమ పథకాలు పొందని వారితో మాట్లాడుతూ ఏ విధంగా సంక్షేమ పథకాల పొందాలి? అన్న దానిపై వివరించారు. అర్హులకు వెంటనే సంక్షేమ పథకాలు వచ్చేలా చూడాలని గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. గడపగడపకు తిరుగుతున్న క్రమంలో ప్రతి గ్రామంలోని తాగునీటికి సంబంధించి, డ్రైనేజీలు, సిసి రోడ్లకు సంబంధించి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలకు విడుదలయ్య రూ.40 లక్షలతో ఆయా గ్రామస్తుల వినతి మేరకు సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలు తెలియజేసిన వాటి పరిష్కారానికి ప్రభుత్వం సుముఖత చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మసాడి రాజులమ్మ, అంగనైని నానాజీ, మండల ప్రెసిడెంట్ మత్స్యకొండం నాయుడు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, లువ్వాసింగి ఎంపిటిసి గబ్బాడి సన్యాసి దొర, సచివాలయ కన్వీనర్ లంకెల కళ్యాణ్, సీనియర్ నాయకులు మసాడీ పెద్ద బాలన్న, వంతల కృష్ణారావు, కొర్ర కొండబాబు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఈ విజయ కుమారి, సింగర్ సర్పంచ్ మసాడి గంగరాజు, సింగర్భ ఎంపీటీసీ తాంగి చిట్టిబాబు, గెమ్మెలి కన్వీనర్ బోనంగి బాలయ్య పడాల్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వరల్డ్ పెస్ట్ అవేర్నెస్ డే 2023

మాధవధార, జూన్ 6, ప్రభాతవార్త




విజయనగరంలోని సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వరల్డ్ పెస్ట్ అవేర్నెస్ డే పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పెస్ట్ క్యూర్ సొల్యూషన్స్, డి.కె.ఎస్ ప్యాలెట్స్ అండ్ ఫర్నీచర్ ప్రైవేట్ లిమిటెడ్, వైజాగ్ వ్యవస్థాపకులు, సి.ఎం.వో డి.ప్రకాశరావు ఈ ఏడాది వరల్డ్ పెస్ట్ డే అంశం అయిన చెద నియంత్రణకు స్థిరమైన పరిష్కారాల గూర్చి వివరిస్తూ, ప్రపంచ చెద నియంత్రణ, ప్రాముఖ్యత, పంటలకు, మానవులకు కీటకాల వల్ల కలిగే వివిధ సమస్యలు, ఆందోళనలను గూర్చి వివరించారు. ప్రకాశరావు చిన్ని చిన్ని ఉదాహరణలతో చెద ఏ విధంగా మనకు ఆరోగ్య సమస్యలను సృష్టిస్తున్నది, చెదల నుండి ఏ విధంగా పరిష్కార మార్గాలు, జాగ్రత్తలు తీసుకోవాలి, ఎదుర్కోవాలని చెప్పి వివరించారు. సివిల్ ఇంజనీర్స్ భవన నిర్మాణములో నిర్మాణానికి ముందు, నిర్మాణం జరుగుతున్నప్పుడు, నిర్మాణం జరిగిన తర్వాత ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో చెదలు రాకుండా నివారించాలో డి.ప్రకాశరావు విపులంగా వివరించారు. సమర్థవంతమైన తెగులు నిర్వహణ పద్ధతులు, దాని నియంత్రణ గురించి యువ ఇంజనీర్లకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు డి.ప్రకాశరావు వివరంగా సమాధానాలు ఇచ్చారు. కాలేజీ యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు డి.ప్రకాశరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతమ్ కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి.రవికిషోర్, సీతమ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్ స్క్రీన్‌పై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



మాధవధార, జూన్ 6, ప్రభాతవార్త

కంచరపాలెం మెట్టు వద్ద డిజిటలైజేషన్ స్క్రీన్‌పై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ట్రాఫిక్ ఏసిపి జోన్-2 జి.రాజీవ్ కుమార్ సిఐ మల్ల అప్పారావు, ఎస్ఐ పాపారావు పాల్గొన్నారు.

## ధృవీకరణ పత్రాలు పొందెందుకు నోటరీ అఫిడఫిట్ అవసరం లేదు : తహశీల్దార్ శ్రీధర్

వి.ఆర్.పురం, జూన్ 6, ప్రభాతవార్త

ప్రజలు స్థానిక గ్రామ సచివాలయాలలో భూముల 1 బి అడంగల్స్, మ్యూటేషన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రాలను పొందటం కోసం ఇకపై నోటరీ అఫిడఫిట్ అవసరం లేదని వి.ఆర్.పురం తహశీల్దార్ ఎన్.శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, జిల్లా కలెక్టర్‌పై విధంగా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మండల పరిదిలోని జీడిగుప్ప, రాజుపేట, ఒడ్డిగూడెం, రేఖపల్లి, చిన్నమట్టపల్లి, పెద్ద మట్టపల్లి, రామవరం, ములకనపల్లి 8. సచివాలయాల డిజిటల్ అస్సిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ కార్యదర్శులకు ఆదేశాలు జారిచేశామన్నారు. ఇకపై ప్రజలు ఎవరైన నోటరీ అఫిడఫిట్లతో సంబంధం లేకుండ పైన పేర్కోబడిన పత్రాలు ఏవైనా గ్రామ సచివాలయాల్లో నేరుగా పొందవచ్చుని తహశీల్దార్ సూచించారు.

## కరాటేలో రెమో యాదవ్ సేవలు అద్వితీయం : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, జూన్ 6, ప్రభాతవార్త



కరాటేలో రెమో లయన్స్ (డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో వేసవి శిబిరం ద్వారా పిల్లలకు విశిష్టమైన సేవలు అందించారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలిలో ఉన్న సిడర్ స్కూల్ ప్రాంగణంలో జీవిఎంసీ, రెమో లయన్స్ సంయుక్తంగా నిర్వహించిన వేసవి కరాటే శిబిరం ముగింపు కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి పరిసర ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు రెమో లయన్స్ సంస్థ ద్వారా కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించేటప్పుడే పిల్లలో నైపుణ్యం వృద్ధి చెందుతుందని అన్నారు. పిల్లల్లో నైపుణ్యం వృద్ధి కోసం రెమో యాదవ్ చేసిన కృషి చాలా గొప్పదని, ఈ విషయంలో మాస్టర్ రెమోకి నా ప్రత్యేక అభినందనలు అని అన్నారు. రెమో యాదవ్ మాట్లాడుతూ వేసవి శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బెల్ట్‌లను ప్రధానం చేసామని అన్నారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇండో నేపాల్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ పోటీలో రెమో లయన్స్ టీమ్‌కి 20 పథకాలు లభించాయని అన్నారు. అందులో గోల్డ్ 7, సిల్వర్ 6, బ్రాంజ్ 7 పథకాలు వచ్చాయని అన్నారు. ఇంతవరకు మా అసోసియేషన్‌కి సహకరించిన పెద్దలందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడర్ స్కూల్ డైరెక్టర్ సుజిత్, సియారెన, బూర శ్రీను, వరహాలు, సతీష్, రమణ, ఎమ్‌టివి ప్రసాద్‌తో పాటు అసోసియేషన్ నుండి రాంబాబు పాల్గొన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్‌ని సందర్శించిన భీమిలి ఎస్సై



భీమునిపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయితీలో గత ఐదు రోజులుగా అవంతి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం భీమిలి ఎస్సై భరత్ కుమార్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ కుమార్ రాజు క్రీడాకారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. యువత చెడు వ్యసనాలకు లోనవ్వకుండా క్రీడల్లో, చదువుల్లో, ప్రతిభను కనపరిచి, గ్రామానికి, తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించిన చిల్ల హారికి ప్రత్యేకంగా మెచ్చుకొని, ఇలాంటి క్రీడలు నిర్వహించి యువకులను చైతన్యవంతులుగా చేయాలన్నారు. ఈ టోర్నమెంట్‌కు నేను కూడా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ జట్టు, సభ్యులు పిల్లి రోహిత్ రెడ్డి, సురేష్ వర్మ, సంతోష్ వర్మ, కోరాడ శ్రీను, నాగ రాజు, హరి వర్మ, సాధు, వంశీ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోరాడ గ్రామంలో అంగరంగ వైభోగంగా శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ



పద్మనాభం, జూన్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కోరాడ గ్రామపంచాయితీలో కొలువై ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారు పండుగ ఘనంగా జరిగినది. 35సం.ల తర్వాత శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ జరగడంతో గ్రామంలో పండగ కోలాహలం కనిపిం చింది. మహిళలు గ్రామ ప్రజలు ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాలధార ధారణ ఊరేగించి ఆరుగురు అమ్మవార్లకు పసుపు కుంకాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా తయారు చేసిన మూడు రథాలను గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా సామగరిడీలు కోలాటం డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశేషాలు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సత్య హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించారు. 35సం.ల తర్వాత జరిగిన ఈ పైడితల్ల మహోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక సీఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఊరేగింపుతో అమ్మవారి పండుగ ముగుస్తుంది. ఈ పండగకు గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు వారి వారి బంధువులకు ప్రత్యేక ఆహ్వానాలను పంపుతూ గ్రామానికి స్వాగతం పలికారు. 35 సంవత్సరంల తర్వాత జరిగిన పండగకు విశేషాదరణతో పాటు సుమారు రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన శ్రీ పైడితల్లి అమ్మవారి దర్శనం కోసం భక్తుల రాక చుట్టుపక్కల గ్రామాల నుండి ఎక్కువగా ఉంది. పండుగ కార్యక్రమాలు పద్మనాభ మండల వైసిపి అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కోరాడ లక్ష్మణ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు.

## కాలుష్య నియంత్రణకు పొగరాని పొయ్యిలు ఎంతో ఉపయోగకరం



**క్రాఫ్ జోన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సాయిబాబా**

చింతపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణ దృష్ట్యా, మహిళల ఆరోగ్య రీత్యా దృష్టిలో పెట్టుకొని క్రాఫ్ జోన్ సంస్థ గృహిణులకు పొగరాని పొయ్యిలు పంపిణీ చేయాలని ఆలోచనతో మండలంలోని చింతపల్లి మేజర్ పంచాయితీ పరిధిలోని క్రాప్ జోన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) సాయిబాబా ఆధ్వర్యంలో కందులగాదే గ్రామంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత చేతుల మీదుగా 200 పొగరాని పొయ్యిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో నిక్షిప్తమై ఉన్న వృక్షాలను వంట చెరుకు నిమిత్తం నరకకుండా కాపాడుకునేందుకు, అదేవిధంగా పర్యావరణం కాలుష్యాన్ని నియంత్రించడానికి ఈ పొయ్యిలు ఎంతో ఉపయోగకరమని, ఈ పొయ్యిల వలన గృహిణిలు పొగ నుంచి రక్షణ పొంది క్యాన్సర్ వ్యాధులకు దూరంగా ఉండేందుకు సులభతరంగా ఉంటుందన్నారు. ఈ పొగ రాన్ని పొయ్యిలకు తక్కువ కట్టెలతో వంట చేసే విధంగా ఈ పొగరాని పొయ్యిలను కంపెనీ తయారు చేసిందని అన్నారు. క్రాఫ్ట్ జోన్ మండల కో-ఆర్డినేటర్ బూదరాళ్ళ సోమరాజు మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో గ్యాస్ ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న తరుణంలో పేద ప్రజలు గ్యాస్ వినియోగించే పరిస్థితి గిరిజన గ్రామాలలో లేదని, అటువంటి పేద ప్రజల కోసం క్రాఫ్ జోన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పొగరాని పొయ్యిలను ఉచితంగా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు, క్రాఫ్ట్ జోన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ కే యమునా, కే సత్యవతి, కే బాలకృష్ణ, క్రాఫ్ట్ జోన్ సహాయకులు వేములపూడి రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడ్డి ఈశ్వరి జన్మదిన వేడుకలు

**హాజరైన చింతపల్లి మండల తెదేపా శ్రేణులు**

చింతపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్, పాడేరు మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలోని కుమ్మరి పుట్టు వద్ద ఆమె స్వగృహంలో మంగళవారం నిర్వహించిన జన్మదిన వేడుకలకు చింతపల్లి మండలం నుండి తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెకు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల అభిమానం మరువలేనిదన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తెదేపా విజయం తధ్యమని ఇప్పటినుంచే పార్టీ శ్రేణులు అధికార వైకాపా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిలో పూర్ణ చంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్, రీమల ఆనంద్, షేక్ ఖాసిం వల్లి, గొల్లోరి మంగు, లక్కోజు నాగభూషణం, సాయం సత్యనారాయణ, వంతల భీమన్న, కేసుబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.



## నక్కపల్లి తహశీల్దార్‌గా అంబేద్కర్

నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలానికి నూతన తాసిల్దారుగా ఎస్వి అంబేద్కర్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎఫ్ఎసిగా విధులు నిర్వహిస్తున్న నీరజ నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. బుచ్చయ్యపేట నుంచి బదిలీపై నక్కపల్లి వస్తున్న అంబేద్కర్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూపరమైన సమస్యలు లేకుండా నిత్యం గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఎవరిని కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సకాలంలో పని చేసిన సమస్యలు పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు.

## దరఖాస్తులకు ఆహ్వానం....



నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో అంగన్వాడి హెల్పర్లకు సంబంధించి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారిని ఎం.శ్రీవిద్య సోమవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో 8 మందికి సంబంధించిన హెల్పర్లకు ఖాళీలు నిర్దేశిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారని చెప్పారు. కోటవురట్ల మండలం (రామచంద్రపురం) పాయకరావుపేట మండలం అరట్లకోట -1, ఎస్.రాయవరం మండలం నీలాద్రిపురం-2, (చిన్న గుమ్ములూరు) ఎస్ రాయవరం-2, నక్కపల్లి మండలం గుడిచర్ల, పెద్దదొడ్డిగళ్ళు, పాయకరావుపేట మండలం (వెంకటనగరం) కార్యాలయాల్లో ఈ హెల్పర్ పోస్టులను భర్తీ చేయనున్నా మని పిఓ తెలిపారు. నోటిఫికేషన్‌లో ఉన్న అర్హతలు బట్టి దరఖాస్తులు చేసుకోవచ్చని పూర్తిస్థాయి సమా చారం కోసం నక్కపల్లి ప్రాజెక్టు కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఈ నెల 12వ తారీకు లోగా అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను నక్కపల్లి ప్రాజెక్టు కార్యాలయానికి రిజర్వేషన్ ప్రాతిపదికన అందజేయాలని, దరఖాస్తు చేసుకున్న వారు స్థానికులై ఉండాలని తెలిపారు.

## చెరువులు పరిశీలన



నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకారం సోమవారం మండలంలోని డొంకాడ, చీడిక, కాగిత, చందనాడ, ఉప్మాక గ్రామ పంచాయితీ శివారు గ్రామం మనబాల వానిపాలెం, సారిపల్లిపాలెం గ్రామాల్లో అమృత సరో వర చెరువులను మండల ప్రత్యేక అధికారి రమా మని ఆధ్వర్యంలో మండల కమిటీ పూర్తిస్థాయిలో పరిశీలించారు, ఆమెతోపాటు, ఎంపిడిఓ, దెందుకూరి సీతారామరాజు అగ్రికల్చర్ ఏడి, గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఈఈ, సోషల్ ఆడిట్ డిఆర్పీ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్, ఈవో పిఓపిఆర్డి వెంకట్ నారాయణ, ఏపీఓ, ఈశ్వరరావు ఇతర సిబ్బంది ఉన్నారు.

## పర్యవేక్షణ లోపం.... ఇబ్బందులు పడుతున్న నక్కపల్లి పట్టణ ప్రజలు

నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా ఇంటింటికి పైలట్ ప్రాజెక్టు ద్వారా కుళాయిల కనెక్షన్లను ఇస్తున్నామని, చెప్పి చేసిన పనుల విషయంలో పర్యవేక్షణ లేదని దానివల్ల నక్కపల్లి పట్టణ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, అల్లాడ కొండబాబులు సంయుక్తంగా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంటింటికి కొళాయి కనెక్షన్లు చెప్పి బంగారు లాంటి సిమెంట్ రోడ్లను త్రవ్వేశారని, దానివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇంటింటి కుళాయిల పేరుతో తవ్విన రోడ్లను ఎవరు పొడుస్తారు దీనికి ఎవరు సంబంధం అనేది స్పష్టం చేయాలని కోరారు. నాలుగు నెలలు అవుతున్న త్రవ్వేసిన వీధి రోడ్లను సరిచేసిన నాధుడు కనిపించలేదు. కొన్నిచోట్ల ప్రతిరోజు వచ్చే నీటి కనెక్షన్ల దెబ్బతిని రోడ్లపై నీరు పారుతుందని అన్నారు. ఈ పనులు ఎప్పుడు లోగా పూర్తి చేస్తారు. ఎవరు బాధ్యులు రోడ్లను ఎవరు సరిచేస్తారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి జీసీఎం వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాట్లు పూర్తి : ప్రవీణ్ రత్నకుమార్



నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు కొండవెనుకపాలెం గ్రామంలో ఈ నెల 7,8 తేదీల్లో జీసీఎం ఛారిటీ సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతుంది. ఇందుకు సంబంధించి జీసీఎం సంస్థ వ్యవస్థాపకులు గెద్దాడ ప్రవీణ్ రత్నకు మార్, డైరెక్టర్లు ఇందిరాదేవి, యహిత ఆధ్వర్యంలో మంగళవారం నాటికి ఏర్పాట్లు పూర్తి చేశారు. నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాలు, విజయనగరం నుంతచి సుమారు 20 వాలీబాల్ టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని ప్రవీణ్ రత్నకుమార్ చెప్పారు. 8వ తేదీ గురువారం సాయంత్రం ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

07-06Pg5fVS:Layout 1 6/7/23 12:11 AM Page 1



# భారత్ నేవీ మరో ఘనత

## నీటిలోని లక్ష్యాన్ని ఛేదించిన స్వదేశీ టార్పెడో



**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో కొత్త అస్త్రం చేరబోతోంది. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన భారీ టార్పిడోను నేవీ మంగళవారం పరీక్షించింది. నీటిలోపల ఉన్న లక్ష్యాన్ని ఈ టార్పిడో విజయవంతంగా ఛేదించింది. ఇందుకు సంబంధించిన వీడియోను నేవీ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. 'నీటి అడుగున ఉండే లక్ష్యాలను కచ్చితంగా ఛేదించగల ఆయుధాల కోసం నేవీ, డీఆర్‌డీవో సాగిస్తున్న అన్వేషణలో ఇదో కీలక మైలురాయి. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన హెవీ వెయిట్ టార్పిడోతో నీటిలోని లక్ష్యాన్ని ధ్వంసం చేశాం. ఆత్మనిర్భరతలో భాగంగా భవిష్యత్తులో మా పోరాట సంసిద్ధతకు ఇది నిదర్శనం' అని నేవీ పేర్కొంది. అయితే ఈ టార్పిడో పేరును గానీ, ఇతర ఫీచర్లను గానీ నౌకాదళం ఇప్పుడే బయటపెట్టలేదు. హిందూ మహా సముద్రంలో చైనా కారణంగా ముప్పు పెరుగుతున్న వేళ, నేవీ ఈ ప్రయోగం చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఇప్పటికే భారత నౌకాదళానికి వరుణాస్త్ర అనే బరువు గల టార్పిడో ఉంది. ఇది స్వయం చోదిత, నీటి అడుగు నుంచి ప్రయోగించే క్షిపణి. 30 కిలోమీటర్ల దూరంలో ఉండే లక్ష్యాలను ఛేదించేందుకు జలాంతర్గామి నుంచి శత్రునౌకల పైకి దీన్ని ప్రయోగిస్తారు.

# కాంగ్రెస్‌కు షాకివ్వబోతున్న సచిన్ పైలట్

## 11న కొత్త పార్టీ?



**జైపూర్, జూన్6:** మరో నాలుగైదు నెలల్లో ఎన్నికలుజరగనుండగా రాజస్థాన్ కాంగ్రెస్‌లో అనిశ్చితి సెగలు రగులుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్‌పైలట్ మధ్య గత నాలుగేళ్లుగా జరుగుతున్న ఆధిపత్యపోరు చల్లార్చడానికి అధిష్ఠానం చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. ఈ నేపథ్యంలో సచిన్‌పైలట్ సొంత కుంపటి పెట్టుకోవడానికి సిద్ధమైనట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఆయన కాంగ్రెస్‌తో తెగదెంపులు చేసుకుని, కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ముహూర్తం జూన్11గా నిర్ణయించినట్లు సమాచారం. గత ఎన్నికల సమయంలో రాజస్థాన్ కాంగ్రెస్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్‌పైలట్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. తనకు సిఎం పదవి దక్కుతుందని భారీ ఆశలు పెట్టుకున్న సచిన్‌కు హైకమాండ్ మొండిచేయి చూపింది. అశోక్ గెహ్లాట్‌కు కట్టబెట్టడంతో అప్పటి నుంచి అసంతృప్తితో రగిలిపోతున్నారు. 2020లో తిరుగుబావుటా ఎగురవేసిన తన వర్గం ఎమ్మెల్యేలు 17 మందితో క్యాంపు రాజకీయాలకు తెరతీశారు. కానీ, అధిష్ఠానం నచ్చచెప్పడంతో అలక వీడారు. అప్పటి నుంచి అశోక్ గెహ్లాట్, సచిన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. వీలుదొరికినప్పుడల్లా సిఎంను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం ఇద్దరిని పిలిచి సయోధ్య చేసింది. అంతా సర్దుకుందని కాంగ్రెస్ ఊపిరి పీల్చుకునే లోపే సచిన్‌పైలట్ బాంబు పేల్చేందుకు సిద్ధమయ్యారు. ఈ యేడాది డిసెంబర్‌లో రాజస్థాన్ శాసనసభకు ఎన్నికలు జరుగనుండగా సచిన్‌పైలట్ వ్యవహారం వర్గ నిర్ణాయకంగా మారింది. సిఎం పదవి కోసం ఇప్పటిదాకా ఆయన ప్రయత్నాలు ఫలించక పోవడంతో కొత్త పార్టీ పెట్టుకోవాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన పెట్టబోయే పార్టీ పేర్లు ప్రచారం ఊపందుకున్నాయి. ప్రోగెసివ్ కాంగ్రెస్, లేదా రాజస్థాన్ సమ్మర్థ పార్టీ అనే పేర్లను పరిశీలిస్తున్నారని ఇప్పటికే ఇసి వద్ద రిజిస్టర్ చేయించారని సమాచారం. జూన్ 11న తన తండ్రి రాజేశ్‌పైలట్ వర్థంతి కావడంతో ఆ రోజునే పార్టీ పేరు ప్రకటించడం ఏ కారణం అని అంటున్నారు. యేటా ఆ రోజు తన అభిమానులతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు సచిన్‌పైలట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగానే కొత్త పార్టీ ప్రకటించబోతున్నట్లు సచిన్ మద్దతుదారులు సమాచారం వస్తోంది.

# కుక్క మాంసం ఎగుమతుల నిషేధం కొట్టివేసిన హైకోర్టు

**గువాహతి, జూన్ 6:** కుక్క మాంసం ఎగుమతులు విక్రయాలపై నిషేధం విధిస్తూ నాగాలాండ్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని గువాహతి హైకోర్టుచెందిన కోహిమా బెంచ్ కొట్టివేసింది. వాణిజ్య అవసరాలకోసం కుక్కల దిగుమతి వాటితో వర్తకం, రెస్టారెంట్లలో వాణిజ్య ప్రతి పదికన అమ్మకాలు, వాటి మాంసం విక్రయాలను నిషేధిస్తూ నాగాలాండ్‌కేబినెట్ నిర్ణయించింది. నిషేధ ఉత్తర్వులు జారీచేసేందుకు ప్రధాన కార్యదర్శి తగిన వ్యక్తి కాదని హైకోర్టు వెల్లడించింది. నిజానికి ఈనిషేధం 2020 నవంబరులోనే సింగిల్‌బెంచ్ ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై ఇపుడు హైకోర్టు కోహిమా బెంచ్ జస్టిస్ మర్లివంకున్ ఆధ్వర్యంలోని ధర్మాసనం తీర్పుచెప్పింది. కోహిమా మున్సిపల్ కౌన్సిల్‌పరిధిలో శునకాలతో వ్యాపారం నిర్వహించే లైసెన్స్‌డ్ వర్తకులు ఈ పిటిషన్‌దాఖలుచేసి రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేసారు. ఆహారభద్రత చట్టాన్ని తప్పుగా అన్వయిస్తూ రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలచేసిందని ఆరోపించారు. జంతు వులు అనే నిర్వచనం కింద శునకాలను పేర్కొనని విషయాన్ని జడ్జి లేవనెత్తారు. శునకాల వర్తకంతో పిటిషనర్లు ఆదాయం ఆర్జిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ వారికి అనుకూలంగా ఆదేశాలు జారీచేసారు.



# అఫ్ఘానిస్థాన్‌లో బాంబుపేలుడు

## డిప్యూటీ గవర్నర్ మృతి

**కాబూల్, జూన్6:** ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లకు గట్టి దెబ్బ తగిలింది. ఆ దేశంలోని బదాక్షన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ నాసిర్ అహ్మద్ అహ్మది కారుబాంబు పేలుడులో మృతి చెందారు. ఈ ఘటన విషయాన్ని ప్రావిన్షియల్ అధికారి వెల్లడించారు. ప్రావిన్షియల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ అధిపతి ముజాహిదీన్ అహ్మది మాట్లాడుతూ కారు బాంబు పేలుడులో నాసిర్ అహ్మద్ అహ్మది, ఆయన డ్రైవర్ సహా మరణించగా మరో ఆరుగురు పౌరులు ఈ దాడిలో గాయపడ్డారు అని తెలిపారు. ఈ బాంబుపేలుడు వెనుక ఎవరున్నారన్న విషయం మాత్రం ఇప్పటి వరకు స్పష్టంగా తెలియరాలేదు. చాలా వారాల తర్వాత తాలిబన్ పాలనలో చోటు చేసుకున్న అతిపెద్ద పేలుడు ఇదే. ఆత్మాహుతి దాడికి పాల్పడిన వ్యక్తి ఓ కారులో పేలుడు పదార్థాలను నింపుకుని అహ్మది ప్రయాణిస్తున్న వాహనం సమీపంలోకి దూసుకొచ్చి పేల్చేసుకున్నాడు. ఈ ప్రావిన్స్‌లో సాంస్కృతిక, సమాచార విభాగానికి అహ్మది అధిపతిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐసిస్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తాలిబన్ ప్రభుత్వం ఇప్పటికే దాడులు మొదలుపెట్టింది. మరోవైపు ఐసిస్ ఉగ్రవాదులు పలునగరాల్లో తీవ్రమైన దాడులు చేశారు. మార్చిలో బల్ఖ ప్రావిన్స్ గవర్నర్‌ను చంపినట్లు ప్రకటించుకొంది. గనులశాఖ అధిపతిని కూడా బాంబు పేలుడులో హత్య చేసింది.

# ఒడిశా ఘటనలో విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి!



**భువనేశ్వర్, జూన్ 6:** ఒడిశాలో గతవారం మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 278 మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. అయితే ఇందులో కనీసం 40 మంది విద్యుత్ షాక్ వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది పట్టాలు తప్పిన బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇందులో కనీసం 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలైన ఆనవాళ్లు కనిపించలేదని సదరు పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ఇందులో కొన్ని పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో బెంగళూరు- హావ్‌డా ఎక్స్‌ప్రెస్ రావడంతో, ఆ రైలు పట్టాలు తప్పిన కోరమాండల్ బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం కూడా చోటు చేసుకుంది. బోగీల మధ్య నలిగిపోవడంతో చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. అయితే దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. రక్తస్రావం జరిగిన ఆనవాళ్లూ లేవు. బోగీలపై లోటెన్షన్ వైర్ పడి విద్యుత్ ప్రసరించడంతో వీరు కరెంట్ షాక్‌కు గురై చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నాం అని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు రావడంతో సిబిఐ రంగంలోకి దిగింది.

# బ్రిజ్ భూషణ్ ఇంటికి ఢిల్లీ పోలీసులు



**లక్నో, జూన్ 6:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ఇంటికి మంగళవారం ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. విచారణ నిమిత్తం ఉత్తర ప్రదేశ్‌లోని ఆయన ఇంటివద్దకు వెళ్లారని తెలిసింది. రెజ్లర్లు చేసిన ఆరోపణలకు సంబంధించి 12 మంది వాంగ్మూలం రికార్డు చేశారు. అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులను కొందరిని ప్రశ్నించారు. ఇందులో భాగంగా ఎంపీని ప్రశ్నించారో లేదో తెలియాల్సి ఉంది. ఇక ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటివరకూ 137 మంది వాంగ్మూలాలను రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా పనిచేసిన బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లు కొద్ది నెలలుగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేశారు.

# ఉక్రెయిన్‌లో నోవా కఖోవ్కా డ్యామ్ పేల్చివేత!

## ముంచుకొచ్చిన వరద



**కీవ్, జూన్ 6:** ఉక్రెయిన్ భయపడినంతా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నీపర్ నదిపై ఉన్న నోవా కఖోవ్కా డ్యామ్‌ను పేల్చివేయడంతో నీటి వరద ముంచుకురావడం మొదలైంది. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖెర్సాన్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని ఈ డ్యామ్ వ్యూహాత్మకంగా చాలా కీలకమైంది. గత కొన్ని నెలలుగా ఈ డ్యామ్ సమీపంలో భారీగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా దక్షిణ ఉక్రెయిన్ మిలటరీ కమాండ్ ఈ ఘటనపై స్పందిస్తూ రష్యా దళాలే దీనిని పేల్చివేశాయని ఆరోపించింది. మరోవైపు ఆక్రమిత ఉక్రెయిన్‌లోని రష్యా అధికారులు మాత్రం ఇది ఉగ్రదాడి అని చెబుతున్నట్లు పేర్కొంది. దీనిపై స్థానిక రష్యా మేయర్ వ్లాదిమిర్ లియోనేటివ్ మాట్లాడుతూ' అర్థరాత్రి రెండు గంటల నుంచి కఖోవ్కా డ్యామ్‌పై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులకు గేటు వాల్వులు దెబ్బతిన్నాయి. ఫలితంగా నీటి లీకులు మొదలయ్యాయి. కొద్దిసేపటికే నియంత్రించలేని విధంగా నీరు కిందకు ప్రవహించడం మొదలైంది' అని వెల్లడించారు. ఖెర్సాన్‌లో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. ఐదున్నర గంటల్లో వరద అక్కడకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఈ డ్యామ్ పేల్చివేతతో స్థానికంగా ఉన్న ప్రజలు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వేల మంది ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని రష్యా అధికారిక మీడియా పేర్కొంది. మరోవైపు నీపర్ నదికి తూర్పు తీరాన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నవారు వెంటనే ఖాళీ చేయాలని ఉక్రెయిన్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, అత్యవసరమైన పత్రాలు, నిత్యావసరాలు తీసుకొని ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. మైఖోలావిక, ఒల్హివ్క, లివో, టియాంగికా, పోనియాటివ్కా, ఇవానివ్కా, టోకరివ్కా వంటి గ్రామాలను ఖాళీచేయాలని సూచించారు. డ్యామ్ పేల్చివేతను ఉక్రెయిన్ అధికారులు పర్యావరణ విధ్వంసంగా అభివర్ణించారు. డ్యామ్ విధ్వంసంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అత్యవసర భేటీ నిర్వహించనున్నారు. దీనిలో నేషనల్ సెక్యూరిటీ, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొననున్నారు. ఈ డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, కొన్ని వందల మీటర్ల పొడవు ఉంది. 1956లో కఖోవ్కా జలవిద్యుత్తు కేంద్రంలో భాగంగా నిర్మించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్ కిలోమీటర్ల నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉంది. ఇది గ్రేట్ సాల్ట్ లేక్‌లోని నీటికి సమానం. ఈ డ్యామ్ వరద ఖెర్సాన్ వైపు ప్రవహించి నష్టం సృష్టించగలదు. గతేడాది అక్టోబర్‌లో ఈ డ్యామ్‌ను ఉక్రెయిన్ దళాలు తిరిగి స్వాధీనం చేసుకొన్నాయి. నాటి నుంచి ఆనకట్టను పేల్చివేస్తారనే భయాలు నెలకొన్నాయి. తాజాగా ఈ డ్యామ్ పేల్చివేతతో ఉక్రెయిన్ కరెంటు కష్టాలు మరింత పెరగనున్నాయి.

# ప్రపంచదేశాల్లో 68.99 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా నమోదవుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈ వైరస్ తాకిడి మరింతగా ఉంది. మంగళవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.99 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.87 లక్షలమందిచనిపోయారు. మరో 37,749 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.94 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5708 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6025 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,261 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.13 కోట్లకుపైగా ఉంటే మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,05,668 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,778 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,469 మందిపరిస్థితి మరింతగా ఆందోళనకరంగా మారిందని తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో 1.44కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,314 మంది చనిపోయారు. రికవరీలు 1.42 కోట్లకుపైగా ఉంటే మరో 1,43,709 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.

# ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఉగ్రవాదమే

## అంతర్జాతీయ కోర్టులో వాదనలు వినిపించిన ఉక్రెయిన్

**హేగ్(నెదర్లాండ్స్), జూన్ 6:** ఐక్యరాజ్య సమితిపరిదిలోని అత్యున్నత న్యాయస్థానం ఇంటర్నేషనల్‌కోర్టులో ఉక్రెయిన్ తన వాదనలను ప్రారంభించింది. రష్యాను ఉగ్రవాద దేశంగా పోలుస్తూ ఉక్రెయిన్‌లోని ఉన్నతస్థాయి దౌత్య అధికారి తన వాదనలు కోర్టులో వినిపించారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసిజె)లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు సంబంధించి నమోదుచేసిన కేసులో తన దేశం తరపున న్యాయ మూర్తుల ముందు తన వాదనలు వినిపించారు. 2014లో రష్యా క్రిమియాపై దండయాత్రను కూడా ఈ కేసుకు లింక్ చేసారు.



తూర్పు ఉక్రెయిన్‌లోని క్రిమియా ప్రాంతాలని సాయుధ తిరుగుబాటు దారులు ఆక్రమించారని గత ఏడాది ఫిబ్రవరిలో రష్యా దండయాత్రకు ముందే ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యా ఆక్రమించిందని వాదించారు. రష్యా దండ యాత్రలో నష్టపోయిన ప్రాంతాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించాలని క్యీవ్ రాయబారి అంతర్జాతీయ కోర్టు న్యాయ మూర్తులకు విజ్ఞప్తిచేసారు. మలేసియా విమానం ఎంఎహెచ్17 నాటి సంఘటనకు సంబంధించి కూడా పరిహారం చెల్లించాలని వాదించింది. 2014లో రష్యా మద్దతున్న తిరుగుబాటుదారులు ఈ విమానాన్ని గాలిలోనే పేల్చివేయడంవల్ల 298 మంది ప్రయాణీకులు, క్రూసిబ్బంది మృతి చెందారు. ఉక్రెయిన్ దౌత్యవేత్త కోరోనెవిచ్ మాట్లాడుతూ యుద్ధభూమిలో ఉక్రెయిన్‌ను గెలిచే స్థితిలో రష్యాలేదని పౌరుల మౌలిక వనరులను లక్ష్యంగాచేసుకుని దాడులు చేస్తోందని, ప్రజల్లో అలజడిని రేకెత్తించే లక్ష్యంతో యుద్ధ నిబంధనలు సైతం విస్మరిస్తోందని తెలిపారు. రష్యా నోవాకకోవ్‌కాలోని భారీ డ్యామ్‌ను పేల్చివేయడంద్వారా పౌరులను అక్కడినుంచి ఖాళీచేయించే కుట్రలు చేసిందని, అలాగే పర్యావరణాన్ని కూడా రష్యా దెబ్బతీస్తోందని ఝపోరి ఝఝియా అణు విద్యుత్‌ప్లాంట్‌బ ద్రత పేరిట వాతావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తోందని వాదించారు. రష్యా చర్యలు అన్నీ కూడా ఉగ్రవాద చర్యలుగా ఉన్నాయని వాదించారు. నాలుగురోజుల పాటు అంతర్జాతీయ కోర్టులో ఉక్రెయిన్ తరపున వాదనలు విన్నారు. డ్యామ్ కూల్చివేతకు సంబంధించి రష్యా పరిహారం చెల్లించాలని హైడ్రో ఎలక్ట్రిక్‌స్టేషన్‌ను కూడా పేల్చివేసిందని, మాస్కో ఆక్రమించుకున్న ప్రాంతంలోనే ఈ ప్లాంట్లు ఉన్నాయని వాదించింది. ఉక్రెయిన్ తరపున హేగ్ కోర్టులోని న్యాయవాదులు తమప్రభుత్వ తరపున వాదనలు వినిపించారు. ఇక రష్యా వంతుగా గురువారం నుంచి వాదనలు ఉంటాయి. ఇరువైపులా మరో వారం రోజులపాటు సాక్ష్యాధారాలు చూపించేందుకు అవకాశం ఇస్తారు. తర్వాత ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం నెలపరిధిలోనే తీర్పు వెలువరిస్తుంది. అంతర్జాతీయ చట్టాలను రష్యాసమాఖ్య ఉల్లంఘించిందని రకోనినెవిచ్ తెలిపారు. గడచిన 16 నెలల్లో ప్రపంచం ఈ అంధకారంలో ఉన్న నిజాలపై మేలుకొందని, ఉక్రెయిన్‌తో లింక్ ఉన్న అనేక కేసులతో ఈ కేసు విచారణ కూడా ముడిపడి ఉందని క్యీవ్‌దౌత్యవేత్త తెలిపారు

# ఖలిస్థాన్ 'టైగర్ ఫోర్స్'పై ఎన్ఐఎ దృష్టి

## ఏకకాలంలో10 చోట్ల దాడులు

**ఖలిస్థాన్, జూన్ 6:** ఉగ్ర గ్రూప్ ఖలీస్థాన్ టైగర్‌ఫోర్స్ (కెటిఎఫ్)కు చెందిన 10 స్థావరాలపై మంగళవారం ఉదయం నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాడులు చేస్తోంది. పంజాబ్‌లోని తొమ్మిది చోట్ల, హరియాణాలో ఒక చోట ఈ దాడులు జరుగుతున్నాయి. ఉగ్ర సంస్థలకు నిధుల సేకరణ, పాక్ నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలను రప్పించడం వంటి తీవ్రమైన ఆరోపణలపై ఈ తనిఖీలు జరుగుతున్నాయి. గతేడాది ఆగస్టు 20వ తేదీన పలువురిపై సుమోటోగా కేసులు నమోదు చేసింది. మే 19న కెనడాకు చెందిన ఉగ్రవాది అర్ష్ దల్లా సన్నిహితులు అమృత్‌పాల్‌సింగ్, అమ్రిత్క్ సింగ్‌లను అరెస్టు చేసింది. వీరు మనీలా నుంచి భారత్‌లో అడుగు పెట్టగానే అదుపులోకి తీసుకొంది. వీనిపై అప్పటికే ఢిల్లీ కోర్టు జారీచేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీరిద్దరూ అర్ష్ దల్లా తరపున ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ కార్యకలాపాలను భారత్‌లో విస్తరించేందుకు పనిచేస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలో మరో మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది మన్‌ప్రీత్‌సింగ్‌తో కలిసి పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ ఇద్దరు నిందితులు పాక్ నుంచి ఆయుధ స్మగ్లింగ్, ఉగ్రసంస్థల్లోకి యువతను ఆకర్షించడం వంటివి చేస్తున్నట్లు తెలిసింది.

# ఆపరేషన్ బ్లూ స్టార్ చర్యకు 39 యేళ్లు !

**న్యూఢిల్లీ, జూన్6:** పంజాబ్‌లోని స్వర్ణదేవాలయంలో 1984లో జరిపిన సైనికచర్యకు నేటితో 39 యేళ్లు పూర్తయ్యాయి. ఆలయంలో దాక్కున్న మిలిటెంట్లను పట్టుకునేందుకు భారత సైన్యం చేపట్టిన చర్య అది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. అందులో వేర్పాటువాద నేతలు హతమయ్యారు. అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు దేశచరిత్రలో ఓ మారణహోమానికి దారితీశాయి. పంజాబ్‌లో కొందరు స్వతంత్ర దేశం కావాలంటూ చేపట్టిన ఆందోళన ఖలిస్తాన్ ఉద్యమానికి దారి తీసింది. ఈ ఉద్యమం వివాదాస్పద నేత జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలే సారథ్యంలో నడిచింది. ఇదే సమయంలో సిక్కుల పవిత్ర స్థలమైన అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని భింద్రన్‌వాలే స్థావరంగా మార్చుకోవడం ఆందోళనకు కారణమయింది.




తన అనుచరుల సహాయంతో అక్కడి నుండే పోలీసులపై దాడులు చేయిస్తుండటంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దేవాలయం వద్ద డిఐజి స్థాయి అధికారిని దుండగులు కాల్చి చంపడంతో పరిస్థితులు చేయిజారిపోయాయి. దీంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ భారత సైన్యంతో సంప్రదించి ఖలిస్తాన్ వేర్పాటువాదులను నిర్బంధించాలని ఆదేశించారు. వారు చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. భారత సైన్యం భింద్రన్‌వాలేతో పాటు ఇతర ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ ఆపరేషన్‌లో 83 మంది భారత సైనికులు అమరులు కాగా, 236 మంది గాయపడ్డారు. 493 మంది వేర్పాటువాదులు, పౌరులు మరణించగా, 500 మందిని సైన్యం అదుపులోకి తీసుకుంది. అయితే ఈ ఆపరేషన్ జరిగిన నాలుగు నెలకే సిక్కు బాడీగార్డుల చేతిలో ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఈ ఘటన జరిగి 39 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇటీవల అమృతపాల్‌సింగ్ నేతృత్వంలో జరిగిన ఆందోళన దృష్ట్యా అక్కడ భారీ స్థాయిలో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

# హోంమంత్రి అమిత్‌షాతో డీల్ అన్నది అవాస్తవం

## చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ

## బజరంగ్‌పూనియా వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 6:** కేంద్రహోంమంత్రితో తాము జరిపిన చర్చల సారాంశాన్ని బయటికిలీక్‌చేయవద్దని చెప్పిన ప్రభుత్వ ప్రతినిధులవైపునుంచే ఇపుడు సమాచారం లీక్ అవుతోందని నిరసన శిబిరంలోని రెజ్లర్ భజరంగ్‌పూనియా ఆరోపించారు. రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగిక వేధింపులపై ఆయన్ను అరెస్టుచేయాలని, చీఫ్ పదవినుంచి తొలగించి మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గం ఎన్నికచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. హోంమంత్రితో ఒక డీల్‌కుదిరిందన్న వార్తలను భజరంగ్ పూనియా ఖండించారు. అయితే అమిత్‌షా తమకు ప్రస్తుతం దర్యాప్తుజరుగుతున్నందున పూర్తికానీయండి, చట్టం అందరికీ సమానమేనని హామీ ఇచ్చారని చెప్పారు. అయితే అమిత్‌షాహామీలతో తాము నిరసనను విరమించలేమని, వ్యూహాత్మక విధానంలో నిరసన దీక్షలు కొనసాగుతాయని అన్నారు. అమిత్‌షాతో కలిసి చర్చలుజరిపినందున ఒక నిర్ణయానికివచ్చారని, ఇక నిరసన దీక్షలవల్ల ఫలితంలేదన్న పుకార్లను పూనియా కొట్టివేసారు. అథ్లెట్లుప్రభుత్వ స్పందనపై ఎంతమాత్రం సంతోషంగా లేరని, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించినట్లు ఎక్కడ స్పష్టతలేదని పూనియా అన్నారు. రాత్రి 11 గంటలకు సమావేశం ప్రారంభం అయిందని, పూనియాతోపాటే సాక్షిమాలిక్, సంగీతా ఫొగట్, సత్యవర్త్ కాడియన్‌లు ఈ చర్చల్లో పాల్గొన్నారు. నిష్పాక్షిక దర్యాప్తుజరిపి రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏడుగురు మహిళా రెజ్లర్లు తమపై జరిపిన లైంగిక వేధింపులను వివరించారని వారిలో ఒక మైనర్‌కూడా ఉందన్నారు. చట్టం అందరికీ సమానమేనని, చట్టాన్ని తన పని తాను చేయనీయాలని కోరారని పూనియా అన్నారు. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మాత్రం హామీ ఇచ్చారని పూనియా చెప్పాడు.

# రూ.58.6 లక్షలకోట్ల రుణభారంతో పాకిస్థాన్

**ఇస్లామాబాద్, జూన్ 6:** పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకునిపోయింది. ఆదేశం రుణభారం వచ్చే మూడేళ్లకు 77.5 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. షెహబాజ్‌షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం వచ్చే మూడేళ్లలో విదేశీ రుణాలు 77.5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. 2026 నాటికి ఈమొత్తాలను పాకిస్థాన్ షరీఫ్‌ప్రభుత్వం చెల్లించాలి. ఈ మొత్తంలో మూడొంతులభాగం చైనాకే చెల్లించాల్సి ఉంటుంది. జూన్‌నెలలోనే వందకోట్ల డాలర్లు చైనాసేఫ్ డిపాజిట్‌లకు చెల్లించాలి. అలాగే చైనా ఇచ్చిన 1.4 బిలియన్ డాలర్ల రుణం కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఏటికేడాది పాకిస్థాన్ రుణాలు 34.1శాతం చొప్పున పెరుగుతున్నాయి. గత ఏప్రిల్ చివరినాటికి 58.6 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలు రుణభారంతో ఉన్నట్లు తేలింది. నెలవారీగాచూస్తే 2.6శాతంచొప్పున రుణభారం పెరుగుతోంది. దేశీయ రుణాలు 36.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. విదేశీ రుణాలు కూడా 37.6శాతంపెరిగి 22 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలుగా ఉన్నట్లు తేలింది. వార్షిక పద్ధతిలోచూస్తే విదేశీ రుణాలు 49.1శాతం చొప్పున వృద్ధిచెందాయి. పాకిస్థాన్ స్టేట్‌బ్యాంకు గణాంకాలే ఈ రుణభారం పెరుగుదలను సూచిస్తున్నట్లు తేలింది. దేశీయ రుణభారంలో ఫెడరల్ ప్రభుత్వం జారీచేసిన బాండ్లే అధికంగా ఉన్నాయి. ఇవన్నీ కాలపరిమితి ముగియడంతో చెల్లించాల్సి ఉంటుంది. ఈ బాండ్లు సుమారు 25 లక్షలకోట్ల పాక్‌రూపాయల విలువైన రుణాలతో సమానం.



దేశీ రుణాల్లో స్వల్పకాలిక రుణాలు 7.2 లక్షలకోట్లు ఉంటే అరక్షిత రుణాలు 2.9 లక్షలకోట్లు రూపాయలుగా ఉన్నట్లు తేలింది. నేషనల్ సేవింగ్స్ స్కీంలద్వారా పొందిన మొత్తాలని పాక్ ఆర్థిక గణాంకాలే చెపుతున్నాయి. పాక్‌ప్రభుత్వం గడచిన కొంతకాలంగా చెల్లింపుల్లో సమతుల్యత లేని స్థితిలో ఉంది. ఒక్కనెలరోజులకు మాత్రమే దిగుమతి బిల్లుల చెల్లింపులకు సరిపోతుందని విదేశీ కరెన్సీ ఖజానా మొత్తం కరిగిపోతున్నట్లు వెల్లడి అవుతోంది. ఇక రుణాలపై తీసుకున్న వడ్డీలు రానున్న రెండేళ్లలో రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఇకద్రవ్యోల్బణం అయితే 36.4శాతానికి చేరింది. దక్షిణాసియాలోనే అత్యంత గరిష్టస్థాయిలో పాక్‌ద్రవ్యోల్బణం ఉంది. మార్చినెలలో 35.4శాతం ఉంటే ఏప్రిల్‌నాటికి 36.4శాతానికి పెరిగిందని అర్థగణాంక బ్యూరో స్వయంగాప్రకటించింది. ఇక విదేశీ జమలపరంగా కూడా 13శాతం తగ్గాయి. ఇంటర్‌బ్యాంక్, ఓపెన్, గ్రేమార్కెట్లనుంచి డాలర్‌రేట్లు పెరగడంవల్లకూడా పాక్‌రూపాయి భారీ క్షీణతను ఎదుర్కొంది. డాలరుతో పాక్‌రూపాయి చెలామణి 285నుంచి 286 రూపాయలుగా చెలామణీ అవుతోంది. ఓపెన్ మార్కెట్‌లో అయితే 310 నుంచి 314 రూపాయలవరకూ డాలర్ కరెన్సీతో పాక్‌రూపాయి చెలామణి ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్థికరంగ సంస్థలు, పెట్టుబడుల కంపెనీలు ఇతర విదేశీ సంస్థలు పాక్ పెట్టుబడులపరంగా కేవలం 253 మిలియన్ డాలర్లుగా మాత్రమే లాభాలతో ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ కోసం భారీ సెట్

గబ్బర్‌సింగ్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీశ్‌శంకర్ రెండోసారి చేతులు కలిపారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, నవీన్ యెర్నేని భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఉస్తాద్ భగత్‌సింగ్ నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.. ప్రస్తుతం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి పర్యవేక్షణలో ఉస్తాద్ భతగ్‌సింగ్ కీలక షెడ్యూల్ కోసం భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ కీలక షెడ్యూల్‌లో పవన్‌తోపాటు సినిమాలో ఇతర ప్రముఖ తారాగణం



పాల్గొననుంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్, మొదటి ఫస్ట్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. పవన్‌కల్యాణ్ పోలీసు ఆఫీసర్‌గా, మాస్, ఎనర్జిటిక్, డైనమిక్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల, హీరోయిన్‌గా నటిస్తోంది.. అశుతోష్ రానా, నవాబ్‌షా, కెజిఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి , నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈచిత్రం కోసం అగ్రశ్రేణి సాంకేతిక బృందం పనిచేస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..

# శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ‘ఓహ్’

జీవిత బడుగు సమర్పణలో ఏకరీ ఫిలిమ్స్ పతాకంపై రఘురామ్ హీరోగా, కృతిశెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్‌గా ఇదివరకే పలు చిత్రాలకు దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకరీ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం ఓహ్... కుటుమనాలి వంటి అందమైన ప్రదేశంలో మొదటి, రెండో షెడ్యూల్‌ను ఆగ్రాలో, మూడవ షద్యూల్ హైదరాబాద్‌లో విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈనెల 10 నుంచి రెండు ఫైట్స్ వరంగల్‌లో, 17 నుంచి గోవాలో మరోపాట చిత్రీకరించనున్నారు.. చిత్ర దర్శక, నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, కులుమనాలి బ్యాక్‌డ్రాప్ లో వస్తున్న ప్యూర్ లవ్‌స్టోరీ అన్నారు. మన భూమికి గ్రీనరీ ఎంత అవసరమో అలాగే మనం ఒక తెలుపును చూస్తే ఎలా ప్యూరిటీగా ఫీల్ అవుతామో ఈసినిమాకు అలాంటి ఫీల్ అయ్యే నేచర్ ఎంతో అవసరం అయినందున అక్కడున్న మంచుకొండలు, సెల యేర్లు ప్రకృతి అందాలతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి నివ్వాలనే ఉద్దేశ్యంతో మనాలికి వెళ్లి షూట్ చేయటం జరిగింద న్నారు. ఇప్పటివరకు కులుమనాలి, ఆగ్రా, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లోషూటింగ్ జరిగిందన్నారు. ఐదు పాటలు, మూడు ఫైట్లతో ప్రేక్షకులు మెచ్చేలా ఒక కొత్త ప్రేమకథను తెరకెక్కిస్తున్నామని తెలిపారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 29న థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. హీరో రఘురామ్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న అందమైన లొకేషన్స్‌లో తెరకెక్కుతోందన్నారు. ప్రేక్షకులు కొత్త అనుభూతికి గురవుతారని తెలిపారు. అవకాశం కల్పించిన మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ కృతిశెట్టి, నైనా పాఠక్ తదితరులు మాట్లాడారు.



# ‘అన్‌స్టాపబుల్’ నాన్ స్టాప్ ఫన్‌రైడర్

**డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగానటిస్తున్నారు. ఈచిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూన్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో హీరో విజె సన్నీ మీడియాతో మాట్లాడారు.**

**బిగ్‌బాస్ తర్వాత ఎలాంటి అవకాశాలు వచ్చాయి?**
బిగ్‌బాస్ తర్వాత కొత్త నిర్మాణ సంస్థల నుంచి చాలా మంది సంప్రదించారు. అయితే కథలన్నీ ఎక్కువగా మాస్‌కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నవే వచ్చాయి.. నాకు కామెడీ థ్రిల్లర్, హారర్ కామెడీ కథలు చేయాలని ఉండేది.. పక్కింటి కుర్రాడిలా అన్పించే పాత్రలు చేయాలని ఉంది.. ఇలాంటి సమయంలో అన్‌స్టాపబుల్‌లాంటి అన్ లిమిటెడ్ ఫన్ కథ విన్నాను. బాగా నచ్చింది. కథ విన్నంతసేపు నవ్వుతూనే ఉన్నాను. కథనినమ్మి చేసిన చిత్రమిది..

**ఇందులో చాలా మంది సీనియర్ నటీనటులు ఉన్నారు కదా.. వాళ్లతో పనిచేయటం ఎలా అన్పించింది?**
చాలా ఫ్రెండ్లీగా చేశ్శాం. అందరూ చాలా మంది కంఫర్ట్‌జోన్ కల్పించారు. పృథ్వీగారితో మంచి స్నేహం ఏర్పడింది.. అలాగే పోసాని, రాజారవీంద్ర, రఘుగార్లు ఇలా అందరితోపనిచేయటం మంచి అనుభూతి. నన్నుఎపుడూ కత్తివాడిలా ట్రీట్ చేయలేదు. నేను నాటకరంగం నుంచి రావటం కూడ ప్లస్ అయ్యింది.



**సప్తగిరితో పనిచేయటం ఎలా అన్పించింది?**
సప్తగిరి చాలా ఎనర్జిటిక్. సీన్‌లో ఆయన ఉండే ఇన్వాల్వ్‌మెంట్ నెక్ట్స్‌లెవ్ ఉంటుంది. సీన్ ఇచ్చిన వెంటనే ఆయన ఒక ప్లాన్‌లో ఉంటాడు.. ఆ ప్లాన్‌ని మనం క్యాచ్‌చేసుకోవాలి.. తనని పరిశీలించాను కాబట్టి అతనికి తగట్టు నేను వెళ్లాలని డిసైడ్ అయిపోయాను.. చాలా స్పోర్టివ్ స్పిరిట్‌తోవర్క్‌చేశాం.

**కామెడీ ఎంటర్‌టైనర్ చేయటం ఇదే తొలిసారి కదా.. సవాల్‌గా అన్పించిందా?**
లేదు.. చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశా. నాకు కెమెరా కొత్తకాదు. కెమెరా నటన అలవాటే కాబట్టి చాలా ఎంజాయ్ చేశా.. కెమెరా ముందుకు వెళితే తెలియని ఎనర్జీ వచ్చింది.

**అన్‌స్టాపబుల్ టైటిల్ పెట్టటానికి కారణం?**
నేను బాలకృష్ణగారికి పెద్ద అభిమానిని.. అలాగే ఆ షోకి కూడ. ఈ టైటిల్ పెట్టాక డైరెక్టర్ రత్నబాబు గారిని అడిగాను. మన టైటిల్ అన్‌స్టాపబుల్ అన్ లిమిటెడ్ ఫన్‌ని రిప్రజెంట్ చేస్తుంది..అలాగే టైటిల్ జనాల్లో ఉంది కాబట్టి అన్‌స్టాపబుల్ యాప్ట్‌గా ఉంటుందని చెప్పారు.

**ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**
ఎటిఎం చూసి దర్శకుడు హరీశ్‌శంకర్‌గారు ప్రశంసించారు. ఆయన ప్రశంస నాలోఇంకా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఏపాత్రనూనా చేయగలననే నమ్మకం ఉంది.. నేను ఏ పాత్ర చేయటానికైనా సిద్దంగా ఉన్నాను.. ఒక ఆర్టిస్టుగా ముందుకు వెళ్లాలని ఉంది. హీరోగా ఓ పెద్ద హీరో సినిమాలో చిన్న క్యారెక్టర్ చేయటానికి కూడ రెడీగా ఉన్నాను.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
రెండు సినిమాలు జరుగుతున్నాయి. ఒకటి ఫన్, మరొకటి సస్పెన్స్‌థ్రిల్లర్.

# ప్రభాస్ తనలోని రాముడిని బయటకు తీసుకొచ్చారు : చినజీయర్



మానవునిలందరిలో రాముడున్నాడని అయితే ఆ రాముడిని బయటికి తేవటం అవసరం అని, నటుడు ప్రభాస్ తనలోని రాముడిని బయటకి తీసుకొచ్చాడని చినజీయర్‌స్వామి అన్నారు.. ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేస్తున్న హీరో ప్రభాస్‌కు ఏడుకొండలపైన ఉన్న వెంకటేశ్వరుని ఆశీస్సులు పరిపూర్ణంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన తాజా చిత్రం ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం రాత్రి తిరుపతిలో ఘనంగా నిర్వహించారు.. ఇక్కడి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ప్రీరిలీజ్ కార్యక్రమంలో త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి శ్రీరాముని చరిత్రపై ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. యువతరం తమలోని మంచివాడైన రాముడుని బయటకు తేవాలని జీయర్ పిలుపునిచ్చారు. దర్శకుడు ఓంరౌత్ .. చరిత్రను సామాన్య మానవుడికి చూపించేందుకు ఈ దేశం ప్రపంచంలోని యువతకు చూపించేందుకు ప్రయత్నిస్తున్నందుకు భగవంతుడి ఆశీస్సులు అందుకుంటున్నారని అన్నారు. రాముడు మహాపురుషుడు అని, మానవజాతికి ఆదర్శనీయుడు అన్నారు. శ్రీరాముడుపూ చాలా సినిమాలు వచ్చాయని, కానీ ఆ తరం దాటిందని, ఇప్పటి తరానికి మళ్లీ రాముడు కావాలి అన్నారు. ఈ తరానికి సంబంధించిన టెక్నాలజీతో రాముడు కావాలన్నారు. అందుకు అనుగుణంగా విజువల్ టెక్నాలజీతో శ్రీరాముడుని చూపిస్తున్నారని అన్నారు. కేవలం దేశానికి మాత్రమే కాదు ప్రపంచానికే చూపిస్తున్నారని అన్నారు. ఆదిపురుష్ టీంకు నా ఆశీస్సులు అందజేస్తున్నానని జీయర్ స్వామి పేర్కొన్నారు. శ్రీరాముడిపై సినిమా తీశారు కాబట్టి తాను ఇలాంటి సినిమా వేదికపైకి తొలిసారిగా వచ్చానని జీయర్ స్వామి తెలిపారు. హీరో ప్రభాస్ మాట్లాడుతూ, జైశ్రీరామ్ అంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. అభిమానుల ఇచ్చిన ఎంకరేజ్‌మెంటోటీం ఒక యుద్ధం చేసిందన్నారు.. ప్రతిఒక్కరూ 20 గంటలపాటు ఈసినిమా కోసం పనిచేశారన్నారు. చిరంజీవిగారు అన్నారు .రామాయణం చేస్తున్నావారు అని అన్నారని. అందరికీ ఈ అదృష్టం దొరకదని, నీకు దొరకటం అదృష్టం అన్నారు. టీం మొత్తానికి ధన్యవాదాలు అన్నారు. తిరుపతిలోనే పెళ్లిచేసుకుంటాను ఎపుడైనా అన్నారు. ట్రైలర్ అందరినీ నచ్చిందన్నారు. ఈసినిమా చేయటం మా అదృష్టం అన్నారు. చినజీయర్‌స్వామిగారు ఈఈవెంట్‌కు రావటం మా అదృష్టమన్నారు. ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఈచిత్రంలో జానకిగా కృతి నటించిందన్నారు. సీతా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెంట్ అన్నారు. అందుకే ఆమెను ఎంపిక చేశారన్నారు. ఏడాదికి రెండు, మూడు సినిమాలు చేస్తానని అన్నారు. ఈవెంట్ కండక్టర్ ప్రశాంత్‌వర్మకు అభినందలు అన్నారు.

## పెళ్లా... తిరుపతిలోనే చేసుకుంటా: ప్రభాస్

కృతిసనోన్, భూషణ్‌కుమార్, రాజేష్ నాయుడు, దర్శకుడు ప్రవీణ్ సత్తారు, వివక్ కూచిభొట్ల, తలానీ, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిసిరీస్ తరపున శిరీష్, నీరజ్‌జీ, కల్యాణ్‌జీ, షివాంగ్, యూవీ క్రియేషన్స్ నుంచి ప్రమోద్, విక్రమ్, రాఘవ్‌దూపే, వంశీ, చౌదరి, ఆదాబ్, రాజున్, టీం సభ్యులతోపాటు మనోజ్, గుల్షన్‌కుమార్ సతీమణి,

**జోరున వర్షంలో అభిమానుల కేరింతలు**
మంగళవారం రాత్రి తిరుపతిలో జరిగిన ఈ కార్యక్రమానికి నటీనటులు, సాంకేతిక స్బింది ముంబై నుంచి విచ్చేవారు.. అయితే ఆ తర్వాత కుండపోతగా కురుస్తున్నభారీ వర్షం రాత్రి దాకా కొనసాగింది.. ప్రభాస్ అభిమానులు తన అభిమాన హీరోని తన పూర్తి వైభవంతో శ్రీరాముడిగా చూసి ముందు ఆయన్ని చూడాలని ఉత్సాహంగా విచ్చేశారు.



న్యూ ఈవెంట్ పిక్: భార్య నమ్రతా శిరోద్కర్, కూతురు సితారతో సూపర్‌స్టార్ మహేష్‌బాబు

# నితిన్, రష్మిక చిత్రం మ్యూజిక్ సిట్టింగ్స్

యంగ్ హీరో నితిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ మేకర్ వంశీ కుడుముల కాంబినేషన్‌లో ‘విఎన్‌ఆర్ ట్రిఓ’ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం లో అత్యతం భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రానికి జాతీయ అవార్డుగ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. చిత్ర బృందం చెన్నైలో మ్యూజిక్ సిట్టింగ్స్‌ను ప్రారంభించింది. ప్రముఖ లిరిక్ రైటర్ శ్యామ్ కాసర్ల కూడ ఇందులో చేరారు.. పనులు శరవేగంగా ప్రారంభ మయ్యాయి.. ఈ కాంబినేషన్ ప్రేక్షకులకు పండుగలా ఉండబో తోంది.. ఈచిత్రంలో నితిన్ స్టైలిష్ అవతార్‌లో కన్పిస్తున్నారు. రష్మిక మందన్న అల్ట్రా మోడ రన్ లుక్‌లో కన్పించ నుంది.. నితిన్, రష్మిక పుట్టినరోజుల సంద ర్భంగా మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ చిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్స్: రైజ్ ఆఫ్‌ది బీస్ట్స్

పాత, కొత్త పాత్రల సమ్మేళనాన్ని చూడాలనేది ట్రాన్స్‌ఫార్మర్స్ అభిమానులందరికీ ఒక కల.. ది ఫ్రాంచైజీ ఏడవ చిత్రం ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్, ఆ కల నిజమైందా. దర్శకుడు స్టీవెన్ కాపుల జూనియర్ చలన చిత్రం అంతటా అనే ఆహ్లాదకరమైన ఈస్టర్ గుడ్లు, మరి స్లీ విజువల్ నోడ్స్‌తో సహా నిర్ధారిస్తుంది. ఆటోబోటోలు, మరియు డిసెప్టికాన్‌ల మధ్య శాశ్వతమైన యుద్ధానికి మించి ట్రాన్స్ ఫార్మర్స్ సాగాను తరలించటం అతని లక్ష్యం.. ఆన్ ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్ థియేటర్లలో ఈనెల 9న ఇంగ్లీషు, హిందీ, తమిళ, మరియు యాంప్ 2డి, 3డి, 4డి మరియు ఐమ్యాక్స్‌లో తెలుగులో రాబోతోంది. దర్శ కుడు స్టీవెన్ కాపుల్ జూనియర్ మాట్లాడుతూ, మేం ఆటోబోట్‌లతో తొలిసారిగా మృగాలు ఇంటరాక్ట్ అవుతున్నామనాఉ. లైవ్ యాక్షన్, మరియు కథ 90ల మధ్య జరుగుతుంది.. ఈ ధారాహిక నిజంగా ప్రసారం అవయినపుడు , ఇది చాలా బాగుందన్నారు.. భిన్నమైందన్నారు.. ఇందులో ది ట్రాన్స్‌ఫార్మర్స్ ది మూవీకి కచ్చితంగా కొన్ని గౌరవాలు ఉన్నాయన్నారు.. మాకు ఓజీ ఉందన్నారు, వాయిస్ యాక్టర్ పీటర్ కల్లెన్ ఆప్టిమస్ ప్రైమ్ వాయిన్‌ను చేస్తున్నారన్నారు.. అయితే మా వద్ద ప్రైమ్ ఒరిజినల్ కూడ ఉందన్నారు. గతానికి నివాళులు అర్పిస్తూనే మేం ఈచిత్రంలో బ్రాంచ్ చేస్తున్నామన్నారు.. కాబట్టి అభిమానులు దీన్ని ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు. ఈ చిత్రానికి స్టీవెన్ కాపుల్ జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఆంథోనీ రామోస్, డొమినిక్ పిష్ బ్యాక్ నటించారు. ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# రామ్ మూవీ మైసూర్ షెడ్యూల్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ బోయపాట ర్యాపో షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. చిత్రబృందం మంగళవారం మైసూరులో చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది.. ఈనెల 15వరకు జరగనున్న ఈషెడ్యూల్‌లో ఓ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్, ఓపాటను చిత్రీకరించనున్నారు.. ఈ షెడ్యూల్‌తో ఒక్కపాట మినహా సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. మైసూరు విమానాశ్రయంలో దిగిన రామ్ పోతినేని, శ్రీలీల కాండిడ్ పిక్చర్స్ పోస్టర్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన



ఫస్ట్ థండర్ రామ్‌ను రగ్డ్ లుక్‌తోమాస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది. ఫస్ట్ థండర్‌కు మంచి స్పందన వచ్చింది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలు నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.

# ‘భీమదేవరపల్లి బ్రాంచి’

డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపల్లి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్గమాన్, సాయిప్రసన్న అభిరూప ప్రధాన పాత్రల్లో నటించారు. రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో, నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా ఈసినిమాను తీర్చిదిద్దారు.. ఈ సినిమాలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించటం సినిమా పై ఆసక్తి రేకెత్తిస్తోంది.. ఈ మధ్య భీమ దేవ రపల్లి బ్రాంచి ప్రివ్యూషో చూసిన సినీ ప్రముఖులు ఐదురుగు మం త్రులు, ముగ్గురు ఎంపిలు ఈసిని మా ఆద్యంతం ఆకట్టుకుందని, రచయిత, దర్శకుడు రమేష్ చెప్పాలపై ప్రశంసలు కురిపిం చారు. ఈచిత్రం ఒక ఆర్గానిక్ గ్రామీణ చిత్రం. రెండు గంటలపాటు ప్రేక్షకుడిని నవ్వించే చిత్రమని మేకర్స్ తెలిపారు. మార్యాల గ్రామంలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా సెన్సేషనల్ అయ్యింది. ఆ హాట్ టాపిక్ ఆధారంగా ఈసినిమాను నియో రియలిజం జానర్‌లో చిత్రీకరించారు.. ఈ జానర్‌లో వస్తున్న మొదటి తెలుగు చిత్రం కావ టం విశేషం.. ప్రతిఒక్కరినీ తమ గ్రామానికి తీసుకెళ్తుందని అన్నారు. విడుదలకు సిద్ధమైన ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు, ప్రమోషనల్ స్టఫ్ సినిమాపై ఆసక్తి రేకెత్తించింది.. ఈసినిమా కంటెంట్ నచ్చిమైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. జూన్ 23న ఈచిత్రం రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు.



# ఘనంగా యువభారత్ సేవా ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం



ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త

మండలం తేలుకుంచి గ్రామానికి చెందిన యువభారత్‌సేవా స్వచ్ఛంద సంస్థ తృతీయ వార్షికోత్సవం నిర్వహించారు. సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశ్రమంనకు వెళ్లి అనాధలకు ఆహారాన్ని అందించి 6వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. అలాగే మొక్కలను నాటారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి చలివేంద్రం ద్వారా మజ్జిగ పంపిణీ చేశారు.

# నియోజకవర్గ స్థాయి శ్యామలమ్మ క్రికెట్ టోర్నమెంట్

ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త



కవిటి మండలం శవశాన పుట్టుగలో నియోజకవర్గస్థాయి శ్యామలమ్మ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. పల్లేరు మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు మొదటి బహుమతి 10వేల రూపాయలను డాక్టర్ ఉలాల శేషయాదవ్, 2వ బహుమతి 5వేల రూపాయలను సంతోష్ పట్నాయక్, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్ నర్తు సంతోష్ అందిస్తున్నారు. రవి, వంశీ, హరిలు పోటీలు నిర్వహిస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 18వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్ తండ్రి చిడిపోతు జోగయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయపరామర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆదిరెడ్డి, పిలకసంతోష్, జయరాం,పోలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బాహుదా పత్రిక ఎడిటర్ వైఎస్సార్ మూర్తి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్ పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆశి లీలారాణి, కొండ శంకర్‌రెడ్డి, జాని, దక్కత విశ్వనాథ్‌రెడ్డి, నందిగాం కోటి, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం



ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త

నేషనల్ గ్రీన్‌కార్పొరేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. క్లస్టర్‌కోఆర్డినేటర్ కాశీ మహంతి గగనకుమారి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పిఇటీ లత తదితరులు పాల్గొన్నారు.

# రుత్వికులకు సన్మానం



ఇచ్ఛాపురం, జూన్ 6, ప్రభాతవార్త

మశాఖపురం ఉమాసహిత భువనేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా రుత్వికులను ఘనంగా సన్మానించారు. అంపోలు రుద్రకోటేశ్వరశర్మ, రాంప్రసాద్‌శర్మ తదితరులను శివస్వాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రసాద్‌శర్మ, గౌరీప్రసాద్ శర్మ, సుధీర్‌శర్మ, కిరణ్‌శర్మ, రామకృష్ణ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై దర్యాప్తు

సంతబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మర్రిపాడు పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ గున్న సుదర్శనరావుపై సోమవారం టెక్కలి ఉపాధి ఏపీడీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు దర్యాప్తు నిర్వహించారు. అయితే ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి, వేతనదారులకు ఫిర్యాదుదారుకి కనీసం సమాచారం ఇవ్వకుండా అధికారులు దర్యాప్తుకి రావడం మరో విశేషం. దర్యాప్తు సమాచారం అందరికీ అందించానని ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పడంతోనే తాము దర్యాప్తుకి వచ్చామని అధికారులు చెప్పడంతో పరోక్షంగా ఫీల్డ్ అసిస్టెంట్‌కి అధికారులు అండగా ఉన్నారని స్పష్టమైందని వేతనదారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఏపీడీ మురళీకృష్ణ పంచాయతీ సర్పంచ్ అట్టాడ కల్పన రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కి ఫోన్‌లో కోరగా తమకు సమాచారం లేదని చెప్పారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్న వారికి, మృతి చెందిన వారికి, వలస కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ మస్టర్లు వేశారన్నది దర్యాప్తులో స్పష్టమైంది. అయితే కొందరు ఫీల్డ్ అసిస్టెంట్ అనుకూల వేతనదారులు విదేశాల్లో ఉన్న వారి ఉపాధి పనులు కూడాతామే చేశామని తెలిపారు. అయితే ఒక వేతనదారుడు ఖాతాలో రెండు ఉపాధివేతనాలు జమ కావడం కూడా దర్యాప్తులో బయటపడింది. ఈ సందర్భంగా ఉపాధి ఎపిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్య లు తప్పవని తెలిపారు. దర్యాప్తు నివేదికను డ్వామా పీడీ చిట్టిరాజుకి అందజేస్తానని అన్నారు. ఈ దర్యాప్తులో సంతబొమ్మాళి పీఓ వాసునాయుడు, ఈసీ మునీంద్ర, టెక్నికల్‌అసిస్టెంట్ రాజారావులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన పలాస బార్ అసోసియేషన్ నూతన కమిటీ

పలాస, జూన్ 6, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా జడ్జి జూనైద్ అహ్మద్ మౌలానాను మంగళవారం పలాస బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను జిల్లా జడ్జి అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కోర్టు బిల్డింగ్ గురించి ఆయనకు తెలియపర్చగా జిల్లా జడ్జి జూనైద్ అహ్మద్ మౌలానా పలు సూచనలు చేశారు. జిల్లా జడ్జిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.విశ్వేశ్వరరావు, సెక్రటరీ పిండి వెంకటరావు,జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్‌రాజు, సభ్యులు వై.హేమకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా జడ్జితోపాటు జిల్లా లీగర్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ సన్యాసినాయుడు, లోక్‌అదాలత్ పర్మినెంట్ మెంబర్ సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు జెవికె కిట్లు

నందిగాం, జూన్ 6, ప్రభాతవార్త

జగనన్న విదా ్యకానుక కిట్లు పాఠశాలలకు తరలించారు. ఈ మేరకు సోమవారం మండల పంపిణీ కేంద్రం నుంచి నందిగాం, నర్సిపురం, దేవళభద్ర, లఖిదాసుపురం హైస్కూళ్లతో పాటు నందిగాం బాలికల గురుకులానికి సరఫరా చేసినట్లు ఎంఈఓ జి.నర్సింహులు తెలిపారు. వీటిని పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులకు అందజేయాలని హెచ్‌ఎంలకు సూచించారు.

# వైద్య సేవలు మెరుగు పర్చండి

కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త



మండలం మహాసాహెబ్‌పేట గ్రామంలో వైద్యసేవలు మరింత మెరుగుపర్చాలని, తాగునీటిని తనిఖీలకు పంపించాలని టెక్కలి సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం ప్రభాతవార్తలో ప్రచురితమైన డయేరియా రోగులతో నిండిపోయిన ప్రభుత్వ ఆసుపత్రి కథనానికి స్పందిస్తూ మహాసాహెబపేటలో కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారులతో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్‌కలెక్టర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యం పనులు పరిశీలించారు. డయేరియాపై ఆరా తీయగా గత రెండు రోజులుగా 30 మంది వరకు రోగులు ఉన్నప్పటికి ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయని గ్రామస్తులు వైద్యులు తెలిపారు. వేడినీటినే తాగాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి బొడ్డేపల్లి మీనాక్షి, డాక్టర్ గోపికృష్ణ, తహశీల్దార్ ఈశ్వరమ్మ, సూపరింటెండెంట్ మధు, ఇన్‌చార్జ్ ఎంపీడీ ఓ రాజేశ్వరమ్మ, హేమసుందరరాజు, వైద్యఆరోగ్య సిబ్బంది, సచివాలయంసిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

# నందిగాం ఎంపీడీఓగా శివప్రసాద్

నందిగాం, జూన్ 6, ప్రభాతవార్త

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.శివప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయ నగరం జిల్లా గుర్ల మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేసి ఉద్యోగోన్నతిపై నందిగాం ఎంపీడీఓగా బదిలీపై వచ్చారు. అలాగే మండల పరిషత్ పరిపాలన అధికారిగా ఎన్.ధనలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఈమె కంచిలి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన హెచ్.వి.రమణమూర్తి బదిలీపై టెక్కలి వెళ్లారు.

# పలాస ఆర్టీసీ డిపో మేనేజర్‌గా రోణంకి

పలాస, జూన్ 6, ప్రభాతవార్త



మంగళవారం రోణంకి సీతారామనాయుడు పలాస డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో పాడేరు డిపో నుంచి హెడ్ ఆఫీస్ వారి ఉత్తర్వులపై పలాస డిపో మేనేజర్‌గా బదిలీపై వచ్చారు. ప్రస్తుత డిపో మేనేజర్ వేదుల శ్రీనివాస్ పాడేరు డిపోకు డిపో మేనేజర్‌గా బదిలీ అయ్యారు.

# వైకాపాది రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే మేనిఫెస్టో తెదేపాది దివాళా తీసే మాయాఫెస్టో : లోతుగెడ్డ



కొత్తూరు, జూన్ 6, ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీది రాష్ట్రాన్ని దివాళా తీసే మేనిఫెస్టోను ఇటీవల రాజమహేంద్రవ రంలో జరిగిన ఎన్‌టిఆర్ శతజయంతి మహానాడులో తెదేపా జాతీయ అధ్య క్షులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కొత్తూరు మండల పరిషత్ ఉపా ధ్యక్షులు పాతపట్నం నియోజకవర్గ వైకాపా నేత లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుది మేనిఫెస్టో కాదు అతను తయారు చేసిన మాయఫెస్టో అని ఆయన అన్నారు. గతంలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు మేనిఫెస్టోలో 600కు పైగా హామీలు ఇచ్చి ప్రజలకు చెప్పి ప్రచారం చేస్తే చంద్రబాబు చెప్పిన మాటలు నమ్మి ముఖ్యమంత్రి పదవిని అప్పగిస్తే మేనిఫెస్టోలో ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పి ఇప్పుడు ఓట్లు అడగాలని లోతుగెడ్డ తులసీవరప్రసాద రావు అన్నారు. మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని, అలాగే రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేశారని, నిరుద్యోగ యువతకు ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని, పింఛన్లు కోసం అర్హత ఉన్న ప్రతి పేదోడికి పెన్షన్ ఇవ్వకుండా మోసం చేశారని, కొంత మంది ఇచ్చిన జన్మభూమి కమిటీలకు లంచాలకు సరిపోయేదని కానీ జగనన్న ప్రభుత్వంలో అటువంటివి ఒక్కటైనా చూపించలేక పనికి మాలిన కూతలు కూస్తున్నారని తులసీవరప్రసాదరావు అన్నారు. హామీలు ఇవ్వడం గొప్ప విషయం కాదని దాన్ని అమలు పర్చి నెరవేర్చడం గొప్ప విషయమని, ఇచ్చిన హామీలు దాదాపు అన్ని హామీలునెరవేర్చి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అసలైన నాయకత్వానికి అర్థం చెప్పారని తులసీవరప్రసాదరావు అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ వ్యవసాయసంఘం సలహా సభ్యులు కొయిలాపు సంజీవరావు, కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్, ఎంపీటీసీ ప్రతినిధి అగతముడి నాగేశ్వరరావు, లోతుగెడ్డ ఇందిరరామ్, ఒంద్రుజోల టీం జగనన్న సోషల్ మీడియా కన్వీనర్ రేగాన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# వరి విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీ

బూర్జ, జూన్ 6, ప్రభాతవార్త



మండలంలోని కేకే రాజపురం (కురుంపేట) గ్రామంలో ఉనన వరి విత్తనాల దుఖాణాన్ని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి వావిలపల్లి రాజేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ 2023 సంవత్సరానికి సంబంధించి విక్రయించుటకు తెప్పించిన సంపద వరి రకం విత్తనాలను, మొలక శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలు కోసం శాంపిల్స్‌ను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంయుక్త సంచాలకులు విత్తన వ్యాపారస్తులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తనిఖీల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు పోలరాజు, లక్ష్మినారాయణ, యాజమాన్యం, కత్తెర అశోక్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కురిగాం పిహెచ్‌సి పరిధిలో క్షయవ్యాధి రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

కొత్తూరు, జూన్ 6, ప్రభాతవార్త



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లాశాఖ ఆధ్వర్యంలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమాన్ని కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న క్షయ వ్యాధి బాధితులకు మంగళవారం పౌష్టికాహార కిట్లును కొంచాడ సోమేశ్వరరావు భాగ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ శ్రీకాకుళం డాక్టర్ జి.ప్రమీల ఏవన్ హాస్పిటల్ అఖిల మెమోరియల్ ట్రస్ట్ శ్రీకాకుళం బూర్జ మండలం పెద్దపేటకు చెందిన ఆర్ట్స్ స్వచ్ఛందసేవా సంస్థల సౌజన్యంతో సమావేశానికి హాజరైన అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులందరూ తప్పనిసరిగా క్షయవ్యాధి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దాతలసహకారంతో రోగులు కోలుకోవడానికి పోషకాహార కిట్లును అందిస్తున్నామని తెలిపారు. టీబీ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలను ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సభ్యులు బి.చిన్మయిరావ్, కె.సత్యన్నారాయణ,పి.చైతన్యకుమార్, బి.మహేష్, కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈఓ పక్కి బజ్జిబాబు రెడ్‌క్రాస్ మండల కన్వీనర్ పొగిరి రవి కురిగాం హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో విజేత గొదాలం జట్టు

సంతబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, ఉదయ పురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయ ప్రతిష్ట సందర్భంగా గత కొన్ని రోజులుగా టెక్కలి నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు పోటాపోటీగా జరిగాయి. ఫ్లడ్ లైట్ల వెలుగులో సోమవారం అర్ధరాత్రి వరకు ముగింపు పోటీలు నిర్వహించారు. సోమవారం రాత్రి ఫైనల్స్‌కి చేరిన గొదలాం జట్టుకి, కవిటి జట్టుకి మధ్య హోరాహోరీ పోటీ జరిగింది.ఈ పోటీలో గొదాలం గ్రామానికి చెందిన కబడ్డీ జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని విజేతగా నిలిచింది. కవిటి గ్రామానికి చెందిన కబడ్డీ జట్టు ద్వితీయ బహుమతిని, మూడో బహుమతి కొల్లిపాడు, ఉదయపురం జట్లు కైవసం చేసుకున్నాయి. ఈసందర్భంగా నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేసి క్రీడాకారులకు అభినందించారు. ఈటోర్నమెంట్‌కు న్యాయనిర్ణేతలుగా గవరయ్య, ఈశ్వరరావు, శ్యాం ప్రసాద్ వ్యవహరించారు.

# సీతారాంపురంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్



సంతబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త

వైద్యఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా దేశంగర్వించదగ్గ బృహత్తర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందే. దీనిలో భాగంగా నౌపడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి హను మంతు నాయుడుపేట పంచాయతీ సీతారాం పురంలో (టెంకపేట) మంగళవారం వైద్యాధికారిణి డాక్టర్ ఎన్.నందిని ఆధ్వర్యంలో 104 వాహనం ద్వారా వెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా సీతాపురంలో 61 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ, షుగర్, థైరాయిడ్, జ్వరాలు బారిన పడిన వారికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడి మంచంకి పరిమితమై ఉన్న వ్యాధిగ్రస్తులను ఇంటికి వెళ్లి వైద్యపరీక్షలు చేసి సూచనలు సలహాలు ఇచ్చి మందులు అందజేశారు. అవసరమైన రోగులకు ఈసీజీలు తీసారు. గ్రామంలోనే ఉచితంగా వైద్యసేవలు అందించాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా వైద్యులు ఇంటికి వచ్చి గడపవద్దనే వైద్యం అందించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కళ్యాణి, హెచ్.వి. సూర్యకళ, ఎఎన్ఎం నాగూర్ బీబీ, హెల్త్ అసిస్టెంట్ రిక్క శ్రీనివాస్‌రెడ్డి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఫ్రీ ఆడిట్‌తో పారదర్శకత

## కొత్త విధానంతో నిధులు పదిలం -123 మున్సిపాలిటీల్లో అమలు -స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్ రెడ్డి



ఆముదాలవలస, జూన్ 6, ప్రభాతవార్త

ప్రభుత్వ పద్దులు ఫ్రీ ఆడిట్ విధానంతో పారధర్శకంగా ఉంటుందని, ఈ విధానం ద్వారా నిధులు పదిలంగా ఉంటాయని స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఆర్.హరిప్రకాష్ స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ పురపా లక సంఘం ఆర్థిక శాఖ సమ్మతితో ఫ్రీ ఆడిట్ విధానాన్ని ఈఏడాది నుంచి రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాల్లో అమలు చేయనున్నట్లు వివరించారు. ప్రయోగాత్మకంగా దేవాదాయశాఖలో ఫ్రీ ఆడిట్ విధానాన్ని నిర్వహించడంతో వాటి ఆదాయ మార్గాలు పెరిగాయని వివరించారు.అలాగే పురపాలక సంఘాల్లో కూడా ఈ విధానం సిఎఫ్ఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ ఉన్నట్లు తెలియజేశారు. పోస్ట్ ఆడిట్‌తో ఏర్పడిన ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ కమిషనర్లు ఫ్రీ ఆడిట్ విధానాన్ని సముకుత చూపారని అన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ప్రభుత్వానికి అదనపు వ్యయం నివారించవచ్చునని అన్నారు. ఆడి విధానం చట్టబద్ధత కలిగిన శాఖగా తెలిపారు. పనులు చేపట్టి బిల్లులు చెల్లించే సమయంలో ఆడిట్ చేయడం వలన పారదర్శకత ఉంటుందన్నారు.పోస్ట్ ఆడిట్‌లో ఉన్న లోపాలను సవరించాల్సి వచ్చేదని, ఫ్రీఆడిట్‌తో నిధులు దుర్వినియోగం తగ్గుతుందన్నారు. 74 జీవో నెంబర్ ప్రకారం పురపాలక సంఘాల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్టేట్ ఆడిట్ సభ్యులు పురపాలకసంఘ ఉద్యోగులు సమన్వయంతో వ్యవహరించి ప్రయోగాత్మకంగా నిర్వహించినటువంటి ఈ ఆడిట్ ద్వారా ప్రభుత్వ నిధులు ఆదా చేయవచ్చునని అన్నారు. మున్సిపాలిటీలో అమలు పరిచేందుకు సిఎఫ్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ విధానాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖలో 2100 కోట్ల రూపాయల నిధులకు సంబంధించి ఈ విధానంతో ఆడిట్ జరిపామని సుమారు 25శాతం నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడగలిగామన్నారు. ఫ్రీ ఆడిట్‌పై ప్రభుత్వాలకు నమ్మకం కలిగిందని వివరించారు. గత ఏడాది 15వ ఆర్థిక సంఘం నిధులను ఫ్రీ ఆడిట్ చేయడంతో 100 శాతం ఆడిట్ చేసినరాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందన్నారు. దీంతో నిధులు పుష్కలంగా విడుదల అవుతున్నట్లు తెలిపారు. ముందుగా నూతన ఆడిట్ విధానంపై ఇచ్ఛాపురం,పలాస ఆముదాలవలస, శ్రీకాకుళం మున్సిపల్ ఉద్యోగులకు ఆడిటర్లకు శిక్షణ ఇచ్చారు. ఆర్థిక సంఘం మార్గదర్శకాలు ప్రకారం గడువులోగా ఆడిట్ ప్రక్రియ పూర్తి చేయవచ్చన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల ద్వారా సరైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఆన్‌లైన్ చేసే సమయంలో హెల్ప్ డెస్క్ అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు వాటి ద్వారా చిన్నచిన్న సమస్యలను పరిష్కరించవచ్చు అన్నారు. కమిషన్లురవి సుధాకర్,రమేష్, నాగేంద్ర, అసిస్టెంట్ ఆడిటర్ అధికారులు రామన్న, సూర్యారావు, మురళీకృష్ణ, రామ్మోహన్‌రావు, అప్పారావు, సీనియర్ ఆడిటర్లు సుందరరావు, జ్యోతిప్రసాద్, హేమలత, రవికుమార్, రాజు, ప్రదీప్, హేమమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట రచనకు సంకేతం వీర కళింగం

## రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, జూన్ 6, ప్రభాతవార్త



బిఆర్ ఎయులో కథకలు, చరిత్రకారులు డాక్టర్ దీర్ఘాశి విజయ భాస్కర్ రచించిన వీర కళింగం నవలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ చరిత్రకు సంబంధించిన విషయాలు ఇటువంటి రచనలు వెలుగులోకి తెస్తాయని అందుకు బీఆర్ ఏయు ప్రాంగణం సరైన వేదిక అని భావిస్తున్నాను. రచనలో ఉండే అనేక విషయాలను తెలుసుకున్నాను. ఒక జాతిని ఐక్యం చేసేందుకు కానీ, ఒక జాతి తదుపరి భవిష్యత్ కోసం ఓ కార్యాచరణ రూపొందించుకునేందుకు కానీ ఇటువంటి చరిత్ర ఆ ప్రాంతాల్లో ఉన్న వారందరికీ తెలియాల్సిన అవసరం ఉంది. ఇది రచన కాదు పరిశోధన. ఈ నేలకు సంబంధించి అనేక వేల సంవత్సరాల వాస్తవాలను ఈ పుస్తక రూపంలో పొందుపరిచారు. ఈ ప్రాంత విషయాలను తెలుసుకోవడం ద్వారా చైతన్యవంతులుగా మారుతాం దీని వెనుక అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అన్యాయం అయినటువంటి అణగారినటువంటి అసమానతలు కలిగిన సమాజానికి ఏదో ఒకటి చేయాలన్న తపన ఉన్న వ్యక్తి విజయ భాస్కర్. రచన అన్నది ఉన్నది కనుక దానిని ఆయుధంగా మలచుకుని చేస్తున్న ప్రయత్నం లేదా పోరాటం విజయ్‌భాస్కర్‌ది. ఈ ప్రాంతానికి చెందిన విజయగాథ వీర కళింగం. భాస్కర్ నిజానికి గొప్ప అవార్డులు పొందేందుకు అర్హత ఉన్న శక్తిమంతులు. ఇటువంటి వారిని వెలుగులోఎకి తీసుకువచ్చి ప్రోత్సహించాలి. భాస్కర్‌ను అభినందిస్తున్నానని మంత్రి ధర్మాన పేర్కొన్నారు. డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి, గురుగుబెల్లి లోకనాథం, రాజేశ్వరి, నిమ్మ వెంకటరావు, డాక్టర్ చింతాడ భాస్కరరావు, ఆచార్య వెలమల సిమ్మన, ఈ.శివనాగిరెడ్డి, నల్లి ధర్మారావు, అట్టాడ అప్పలనాయుడు, ఆచార్య సిహెచ్ ఎ.రాజేంద్రప్రసాద్, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, అంబటి శ్రీనివాసరావు, మండవిల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరిని కాపాడబోయి మృత్యుఒడిలోకి...



కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త

మండలం శ్రీజగన్నాథపురంపంచాయతీ పొడుగుపాడు గ్రామానికి చెందిన బొడ్డేపల్లి వెంకటరమణ (20) మంగళవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు ఆకతాయిగా వంశధార కాలువలోకి స్నానానికి వెళ్లి మునిగి తేలుతూ కాలువలో కొట్టుకుపోతుండగా గ్రామానికి చెందిన ఓ మహిళ కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వెంకటరమణ పరుగున వచ్చి ఆ ఇరువురిని రక్షించే క్రమంలో ఇద్దరిని భుజాలపై కూర్చోబెట్టుకుని ఒడ్డుకు చేర్చే తరుణంలో తాను మునిగిపోయాడు. అయితే భుజాలపై ఉన్న ఇద్దరు ఆకతాయిలు ఎలాగో ఒడ్డుకు చేరుకున్నారు. అయితే వెంకటరమణ ఎప్పటికీ బయటకు రాకపోవడంతో పిల్లలు, గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు వచ్చి కాలువల్లో గాలించగా వెంకటరమణ కాలుకు తగలడంతో వెలికి తీసారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న వెంకటరమణను నరసన్నపేట ఆసుపత్రికి తరలించగా కాస్త కొన ఊపిరి ఆగిపోవడంతో వెంకటరమణ మృతి చెందినట్లు 108 వాహన సిబ్బంది నిర్ధారించుకుని ఇంటకి తీసుకొచ్చారు. వెంకటరమణ టెక్కలి డిగ్రీ కళాశాలలో బిఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. చేతికి అంది వచ్చిన కొడుకు కళ్లెదుటే మృత్యువాత పడడంతో తండ్రి రామారావు, తల్లి తులసమ్మలతో పాటు బంధువులు, గ్రామస్తులు రోధనలు మిన్నంటాయి. రామారావు, తులసమ్మలకు ఇద్దరు కుమారులు కాగా వెంకటరమణ మొదటి సంతానం. 2వకుమారుడు వేణు కోటబొమ్మాళి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఈ విషయంపై పోలీసులకు ఎటువంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

# ప్రజలు ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త



ప్రజలు ఉచిత వైద్యసేవలు వినియోగించుకోవాలని మండలం కురుడు ఎంపీటీసీ చుక్క లోక నాథం కోరారు. మంగళవారం జెమ్స్ ఆసుపత్రి వారిచే పాకివలస గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉచిత వైద్యం అందివ్వడానికి గ్రామానికి వచ్చిన జెమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందికి ఆయన అభినందించారు. సుమారు 50 మందికి వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సర్పంచ్ కోతి చిన్నారావు, వార్డు సభ్యులు దండాసి కృష్ణవేణి సింహాచలం, ముద్దజయమ్మ, ఆదిలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# బొడ్డేపల్లి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



కోటబొమ్మాళి, జూన్ 6, ప్రభాతవార్త

స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహం ఏర్పాటుకు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పలువురు ప్రజా ప్రతినిధులు మంగళవారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైసీపీ మండలపార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమ సుందరరాజు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహిం చారు. ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావు,పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, గురువెల్లి సూర్యప్రకాష్, బల్లికామరాజు, న్యాయవాది లకినేని శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు జీవీరమణ, ఉపాధ్యాయులు లకినేని కరుణాకర్ ఉన్నారు.

7-6Pg10:Layout 1 6/7/23 12:09 AM Page 1





## ఫైనల్‌కోసం కెప్టెన్ల ఫొటోషూట్

**లండన్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిఫ్ ఫైనల్‌కు అంతా సిద్ధం అయింది. బుధవారం ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియాలు ఫైనల్ ఆడుతున్నాయి. ఇరుజట్లకు చెందిన కెప్టెన్లు ఫొటో సెషన్‌లో పాల్గొన్న ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. కెప్టెన్స్ ఫొటో ఈవెంట్‌లో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్యాట్‌కమిన్స్‌లు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ సూచించే గద (మేస్)తో ఆ ఇద్దరూ ఫొటోలు దిగారు. ఫైనల్ వరకూ చేరేందుకు ఎంతోశ్రమించామని ఇక మేస్‌ను అందుకోవడమే తమ లక్ష్యమని ఆసీస్‌కెప్టెన్ కమిన్స్ అన్నాడు. ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని ఎన్నో విజయాలను దక్కించుకోవాల్సి వచ్చిందని, దేశీయంగానే కాకుండా విదేశీ టూర్లలోను సక్సెస్‌సాధించామని కమ్మిన్స్ అన్నాడు. గత కొన్నాళ్లనుంచి తమ బృందం అద్భుతప్రదర్శనతో ఉందని అన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఫైనల్‌పై మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లనుంచి తమజట్టు నిలకడగా క్రికెట్ ఆడుతున్నట్లు చెప్పాడు. టోర్నమెంట్ చాలా టఫ్‌గా సాగిందని, రెండేళ్లనుంచి నిలకడగా ఆడటంవల్లనే ఈదశకు చేరుకున్నట్లు రోహిత్ అన్నాడు. అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మూడుశాఖల్లోను బలంగా ఉన్నట్లు రోహిత్‌చెప్పాడు. ఫైనల్‌కోసం రోహిత్‌సేన కటోరంగా శ్రమిస్తోంది. ఇరుజట్లకు ఓవల్ తటస్థ వేదిక అవుతోంది. రెండు జట్లకు సొంత అభిమానులు మద్దతులేదు. అయినా ఎక్కడ ఆడినా తమకు కొంత మద్దతుంటుందని రోమిత్ అన్నాడు. న్యూట్రల్ వేదికలపై ఆడటం తమకు అలవాటే అని అన్నాడు. ఆస్ట్రేలియా ఇప్పటివరకూ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలవలేదని ట్రోఫీ సొంతంచేసుకుంటామన్న నమ్మకం ఉందని కెప్టెన్ కమిన్స్ తెలిపాడు.

## ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌కు ఐసిసి నామినీలు



**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలి మేనెలకు గాను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ప్రకటించింది. గడచిన నెలలో వన్డేల్లోప్రదర్శన ఆధారంగానామినీస్ ఎంపిక జరిగి నట్లు ఐసిసి వెల్లడించింది. పురుషులతోపాటు మహిళల క్రికెట్‌నుంచి చెరోముగ్గురిపేర్లను ఐసిసి ప్రకటించింది. పురుషుల విభాగంలో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్, బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హొస్సేన్‌షాంటో, ఐర్లాండ్ ప్లేయర్ హ్యారీ టెక్టార్ రేసులో ఉన్నారు. మహిలల కేటగిరీనుంచి శ్రీలంక ప్లేయర్స్ చమారి ఆటపట్టు, హర్షిత మాధవి, థాయిలాండ్‌క్రికెటర్ థిపోట్చా పుత్తవాంగ్‌నామినీస్‌గా ఉన్నారు. స్వతంత్ర ఐసిసి అకాడమీతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఓట్లువేసి విజేతలనునిర్ణయిస్తారు. వచ్చేవారం విజేతలను ఐసిసి ప్రకటిస్తుంది. బాబర్ ఆజమ్ న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 3,4,5,వన్డేల్లో వరుసగా 54,107, 117 పరుగులుచేసాడు. నజ్ముల్ షాంటో ఐర్లాండక్షతో మూడు మ్యాచ్‌ల వన్డేల సిరీస్‌లో 44,117, 35 పరుగులుచొప్పున చేసాడు. హ్యారీ టెక్టార్ బంగ్లాదేశ్‌లోమూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 21,140, 45పరుగుల రికార్డుసాధించాడు.

# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఆ నలుగురే కీలకం!

**లండన్:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో 24 గంటల్లో ప్రారంభం కానుంది. ఓవల్‌మైదానంలో ఈబ్లాక్‌బస్టర్‌మ్యాచ్‌కు తెరలేస్తోంది. మేటిజట్లు అయిన ఆస్ట్రేలియా, భారత్ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతున్నాయి. పదేళ్లుగా ఐసిసి టైటిల్‌కోఒసం నిరీక్షిస్తున్న టీమిండియాకు ఇదొక మంచి ఛాన్స్. ఈమెగా ఫైనల్‌లో ఆసీస్‌ను ఓడించడం భారత్‌కు అంత సులువేమీ కాదని క్రికెట్ పండితుల అంచనా. భీకరమైన పేస్‌దళం, అనుకూలించే స్థితులు, ఇవే ఆసీస్‌ను ఫేవరేట్‌గా నిలబెడుతున్నాయి. అందువల్లనే రోహిత్‌కు ఈమ్యాచ్ కఠిన పరీక్షే. ఈమ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నలుగురు ఆటగాళ్ల సత్తాచాటాలి. ఈ నలుగురు చెలరేగితే టీమిండియా విజయం సులువే అవుతుంది. వారిలో మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలే. భారత్‌జట్టు బ్యాటింగ్‌కు కోహ్లీ బ్యాక్‌బోన్. ఆతడు సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఐపిఎల్‌లో రెండుసెంచరీలుచేసాడు. ఆస్ట్రేలియాతోజరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలోను విరాట్‌ప్రదర్శన మెరుగుపడింది. నాలుగు మ్యాచ్‌ల్లో 297 పరుగులుచేసాడు. ఆసీస్‌పై కోహ్లీకి మంచి రికార్డు ఉంది. ఇంగ్లండ్ గడ్డపై ఆడిన అనుభవం కూడా ఉంది. ఈ మ్యాచ్‌లోకోహ్లీ మూడంకెల స్కోరు అందుకుంటే టీమిండియా విజేత అవుతుంది. ఇక కెప్టెన్ రోహిత్‌శర్మ మరింతగా రాణించాలి. కొత్తబంతిని ఎదుర్కొనకే రోహిత్‌క్రీజులో నిలిచి శుభారంభం ఇస్తే ఇతర బ్యాటర్లకు సులువవుతుంది. ఐపిఎల్‌లో రాణింపులేని రోహిత్ గవాస్కర్‌ట్రోఫీలో 242 పరుగులుచేసాడు. ఓవల్‌మైదానంలో ఆతడికి ఒక సెంచరీకూడా ఉంది. అదేజోరు కొనసాగించాలి. ఇక టీమిండియా ప్రధానపేసర్ మహ్మద్‌షమీ సత్తా చూపించాలి. ఓవల్‌పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. షమీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలు తప్పవు. ఇంగ్లండ్‌లో షమీకి మంచి రికార్డు ఉంది. 13 మ్యాచ్లల్లో ఆతడు 38 వికెట్లుతీసాడు. ఇక రవీంద్రజడేజా రాణించడంపై టీమిండియా ఛాన్స్‌లు ఆధారపడి ఉన్నాయి. ఐపిఎల్‌లో సంచలనప్రదర్శనతో చెన్నై ఛాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్రపోషించిన జడేజా అదేజోరు డబ్ల్యుటిసి ఫైనల్‌లో కొనసాగించాలి. లోయరార్డర్ బ్యాట్‌తో, ఇటు బౌలింగ్‌లోనూ సత్తాచాటాలి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో జడేజా 22 వికెట్లతో సత్తాచూపించాడు.



## ఫ్రెంచ్‌ఓపెన్‌లో సెమీస్‌కు సబలెంక



**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ 2023 టోర్నీలో బెలారస్ టెన్నిస్ స్టార్‌ప్రపంచ రెండో ర్యాంకర్ ఎరీనా సబలెంక జోరుతో ఉంది. అద్భుత ప్రదర్శనతో సబలెంక సెమీఫైనల్‌కు వెళ్లింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో రెండోసీడ్ సబలెంక 6:4, 6:4 తేడాతో ఉక్రెయిన్‌స్టార్ స్విటోలినాను ఓడించింది. మెరుగైన ఆటతీరుతో చెలరేగిన సబలెంక వరుస సెట్లలో విజయం సాధించి స్విటోలినాను మట్టికరిపించింది. సబలెంక పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో స్విటోలినా కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ముందురోజు అర్థరాత్రి జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రెండోసీడ్ ఎరీనా సబలెంక 7:6, 7:5, 6:4తో అమెరికా సీడెడ్‌క్రీడాకారిణిస్లోణ్ స్టీఫెన్స్‌ను ఓడించింది. అలాగే మహిళల సింగిల్స్ నాలుగో రౌండ్‌లో ఆమె 6:3, 6:1తో అమెరికాకు చెందిన పెరాను చిత్తుచేసింది. ఆరోసీడ్ కోకోగాఫ్ అమెరికా క్రీడాకారిణి కూడా క్వార్టర్స్‌లో చోటుసాధించింది. నాలుగో రౌండ్‌లో ఆమె 7:5, 6:2తో ష్మిడ్లోవా(స్లోవేకియా)పై విజయంసాధించింది. పురుషుల సింగిల్స్‌లో నాలుగోసీడ్ నార్వేకు చెందిన రూడ్ క్వార్టర్స్‌లోకి వచ్చాడు. నాలుగో రౌండ్‌లో ఆతడు 7:6,7:3, 7:5, 7:5తో చిలీకి చెందిన జారీని ఓడించాడు. మ్యాచ్‌లో పది ఏస్‌లు సంధించిన రూడ్ 30 విన్నర్లుకొట్టాడు. జారీ గట్టిపోటీ ఇచ్చినా 678 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. ఆరోసీడ్ డెన్మార్క్ ఆటగాడు సీడ్‌రూన్‌కూడా తది ఎనిమిదిలో చోటు దక్కించుకున్నాడు. హోరాహోరీ మ్యాచ్‌లో ఆతడు 7:6, 7:3, 3:6, 6:4, 7:6, 10:6తో అర్జెంటీనాకు చెందిన సెరుండోలో ను ఓడించాడు. మరోప్రీక్వార్టర్స్‌లో ఐదో సీడ్ గ్రీస్ కు చెందిన సీడ్ సిట్సిపాస్ 7:5, 6:3, 6:0తో ఆస్ట్రియాకు చెందిన ఆఫ్నర్‌ను మట్టికరిపించాడు.

## రోహిత్‌శర్మ కుడివేలికి గాయం

### అయినా మ్యాచ్‌కు వస్తాడని అంచనా

**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌కు ముందే టీమిండియాకు షాక్ తగిలింది. టీమ్‌కెప్టెన్ రోహిత్‌శర్మ వేలికి గాయం అయింది. నెట్స్‌లో రోహిత్ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తుండగా ఆతని ఎడమచేతి బొటనవేలికి గాయమైనట్లు సమాచారం. బౌలర్‌వేసిన బంతి బలంగా తాకడంతో రోహిత్ నొప్పితో విలవిల్లాడినట్లు తెలుస్తోంది. రోహిత్ తన బొటనవేలికి టేపు చుట్టుకుంటున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాయం వార్తలకు ఇవి బలంచేకూరుస్తున్నాయి. ఈ గాయంతో హిట్‌మ్యాన్ ప్రాక్టీస్‌నుంచి తప్పుకుని విశ్రాంతి తీసకున్నట్లు తెలుస్తోంది. చకీలకఫైనల్‌మ్యాచ్‌కు ముందు రోహిత్‌శర్మ గాయపడినట్లు వస్తున్న వార్తలపై అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రోహిత్ గాయం అంత పెద్దదేమీ కాదని మ్యాచ్‌లో పాల్గొంటాడని సిబ్బంది చెప్పారు. బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా రోహిత్ అవసరం జట్టుకు ఎంతో ఉంది. ఈ ఫైనల్‌కు ఆతడుదూరం అయితే టీమ్ మొత్తం బలహీనంగా మారుతుందని అంచనా. అయితే తుది జట్టు ఎంపికపై బుధవారమే నిర్ణయం తీసుకుంటామని, ఆటగాళ్లందరినీ సిద్ధంగా ఉండాలని చెప్పామని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తన సారథ్యంలో టీమిండియాకు రెండుమూడు ఐసిసి ట్రోఫీలు అందించాలని ఉందని రోహిత్‌శర్మ తెలిపాడు. ఆదిశగానే తాను జట్టును నడిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు.

## ఫుట్‌బాలర్ వినియస్‌పై జాతివివక్ష ప్రద్రర్శనలు

### ఏడుగురు నిరసనకారులకు భారీ జరిమానా



**రియోడిజెనీరో:** బ్రెజిల్‌స్టార్ రియల్‌మాడ్రిడ్ ఫుట్‌బాలర్ వినియస్ జూనియర్‌కు ఫ్యాన్స్‌నుంచి చేదు అనుభవం ఎదురైంది. స్పానిష్ లీగ్‌లోభాగంగా గతనెల 21న జరిగిన మ్యాచ్‌లో వినిషియస్‌కు వ్యతిరేకంగా కొందరు దిష్టిబొమ్మను దగ్ధంచేయడంతోపాటు గోబాక్‌టు యువర్ కంట్రీ అంటూ నినాదాలుచేసారు. ఈసంఘటనపై స్పెయిన్ యాంటి వయలెన్స్ కమిషన్ సీరియస్ అయింది. లైవ్‌మ్యాచ్‌సమయంలో ఒక సాకర్‌ప్లేయర్‌పై జాతివిక్ష వ్యాఖ్యలుచేయడంతోపాటు దిష్టిబొమ్మ దహనంచేసినందుకు 60,001 యూరోలు అంటే భారత కరెన్సీలో సుమారు ఐదు లక్షలజరిమానా, రెండేళ్ల నిషేధం విధించింది. నల్లజాతీయుడైన జూనియర్‌కు ఈ వివక్ష కొత్తేమీకాదు. ఐదేళ్లక్రితం బ్రెజిల్‌నుంచి స్పెయిన్‌కు వచ్చినప్పటినుంచి జాతివిక్షను ఎదుర్కొంటున్నాడు. జనవరిలో రియల్‌మాడ్రిడ్, అట్లెటికో మాడ్రిడ్‌మధ్య మ్యాచ్లఓనూ జూనియర్ వివక్షకు గురయ్యాడు. స్పానిష్ క్లబ్ వెలెన్సియా నినాదాలుచేసిన ముగ్గురు అభిమానులకు జరిమానా విధించారు. ఒకేడాదిస్టేడియంలోకి అడుగుపెట్టకుండా నిషేధించింది.


# లక్ష కోట్ల డాలర్లకు ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ

**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ ఆరు రెట్ల వృద్ధితో 2023 నాటికి ఒక లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గూగుల్, టెమాసెక్, బైన్ అండ్ కంపెనీ సంయుక్త నివేదిక మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా ఇ-కామర్స్ రంగం మద్దతుతో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని నివేదిక అభిప్రాయపడింది. 2022 నాటికి దేశ ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ 155-175 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంటర్నెట్ వృద్ధి హై-స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్, పెరిగిన ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ కంటెంట్ వినియోగం ద్వారా వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉందని నివేదిక అంచనా వేస్తున్నట్లు గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా అన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా చాలా వరకు కొనుగోళ్లు డిజిటల్‌గానే జరుగుతాయి. స్టార్టప్‌లు డిజిటల్ వినియోగాన్ని మరింత పెంచనున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, పెద్ద సంస్థలు పోటీ పడి మరీ డిజిటల్ టెక్నాలజీని వినియోగించడం ప్రారంభించాయని సంజయ్ గుప్తా తెలిపారు. నివేదిక ప్రకారం 2022 నాటికి రిటైల్ ఇ-కామర్స్ వ్యాపారం రూ.5.37 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.31.4 లక్షల కోట్లతో 5-6 రెట్లు పెరగనుంది. బి2బి ఇ-కామర్స్ 14 రెట్ల వృద్ధితో రూ.8.8 లక్షల కోట్లకు, సాఫ్ట్‌వేర్ సేవల విభాగం 5-6 రెట్లు పెరిగి రూ.5.37 లక్షల కోట్లకు చేరుకుంటా యని పేర్కొంది.



## న్యూయార్క్ కోర్టుకు స్టార్టప్ బైజూస్

**వాషింగ్టన్, జూన్ 6:** దేశంలోనే అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్ చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకుంది. 1.2 బిలియన్ డాలర్ల టర్మ్ లోన్ బి విషయంలో అమెరికాలోని న్యూయార్క్ కోర్టును ఆశ్రయించింది. రెడ్‌వుడ్ నేతృత్వంలోని రుణ దాతలు ఉపయోగించిన దోపిడీ వ్యూహాలను వ్యతిరేకిస్తూ బైజూస్ తాజా చర్యలకు ఉపక్రమించినట్లు బైజూస్ వెల్లడించింది. రుణదాతలు చట్ట విరుద్ధంగా తమ ఖాతాను వేగవంతం చేసినట్లు స్టార్టప్ ఆరోపిస్తోంది. ఈ చర్యల ద్వారా బైజూస్ యాజమాన్యంలోని బైజూస్ ఆల్ఫాను స్వాధీనపరచుకుని తమ సొంత వ్యక్తులను నియమించుకోవాలని కుట్ర చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఈ క్రమంలో డెలావేర్‌లో బైజూస్‌కి వ్యతిరేకంగా టిఎల్‌బి రుణదాతలు వ్యాజ్యాన్ని ప్రారంభించారు. అయితే డెలావేర్ ప్రొసీడింగ్స్‌లో రుణదాతలు విజయవంతం కాలేకపోయారు. బైజూస్ ఒప్పంద హక్కులను హరించడానికి ప్రయత్నించారు. టిఎల్‌బి రుణదాతలతో పాటు రెడ్‌వుడ్‌పై బైజూస్ తన మనోవేదనలను కలిగి ఉంది. టిఎల్‌బిలో తన వాటాను స్థిరంగా పెంచుకుంటూ వచ్చిన రెడ్‌వుడ్ పరిస్థితి నుంచి లాభం పొందాలనే లక్ష్యంతో ఉందని స్టార్టప్ చెబుతోంది. రెడ్‌వుడ్ ఎంటిటిలను అనర్హులుగా ప్రకటిస్తూ నోటీసు జారీ చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఇది టిఎల్‌బి కింద వారికి ఇష్టమైన హక్కులను వినియోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఇదే క్రమంలో బైజూస్ తన టర్మ్ లోన్ బికి వడ్డీ మొత్తంతో సహా తదుపరి చెల్లింపులను నిలిపివేసింది. కొనసాగుతున్న చట్టపరమైన చర్యలు రుణం వివాదాస్పదంగా మారిందని పేర్కొంది.



## డిజిసిఎ అనుమతి కోరిన గోఫస్ట్ ఎయిర్‌వేస్

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఆర్థిక ఇబ్బందులతో సేవలను అకస్మాత్తుగా నిలిపివేసిన గోఫస్ట్ తన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే కంపెనీకి ఎన్‌సిఎల్‌టిలో సానుకూలంగా తీర్పు వచ్చింది. రానున్న ఐదు నెలల పాటు అంటే నవంబరు వరకు కార్యకలాపాలను పునరుద్ధరించడానికి వాడియా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్‌లైన్ గో ఫస్ట్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు వెల్లడించింది. 22 విమానాలతో సేవలను పునఃప్రారంభించేందుకు తమను అనుమతించాలని కోరింది. మిలిటరీ చార్టర్ విమానాలు, వాణిజ్య విమానాలతో కార్యకలాపాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంపెనీ వద్ద 340 మంది పైలటర్లు, 680 మంది క్యాబిన్ సిబ్బంది, 530 మంది ఇంజినీర్లు ఉన్నట్లు డిజిసిఎకి తెలిపింది. కంపెనీ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి రూ.12 కోట్లు అవసరమని, ఏప్రిల్ చివరి వారంలో ఎయిర్‌లైన్‌లో రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టామని ఎయిర్‌లైన్ తన వ్యాపార ప్రణాళికలో పేర్కొంది. గత నెలలో దివాలా కోసం దాఖలు చేసిన సంస్థ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు రూ.200 కోట్లు అవసరమని పేర్కొంది. కేంద్రం అందించే ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ కింద రూ.400 కోట్ల నిధులు, అన్‌డ్రాడ్ క్రెడిట్‌కు యాక్సెస్ ఉందని గో ఫస్ట్ తెలిపింది. గోఫస్ట్ కూడా 200 కోట్ల రూపాయలు మధ్యంతర నిధులను ఏర్పాటు చేసేందుకు రుణదాతలతో చర్చలు జరుపుతోంది. తాజాగా సమీకరిస్తున్న నిధులను కంపెనీ ఏప్రిల్, మే నెల జీతాల చెల్లింపులకు, వెండార్ పేమెంట్స్ చేసేందుకు ఉపయోగించాలని చూస్తోంది. ఫ్లయింగ్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత స్థిరమైన నగదు ప్రవాహం ఉంటుందని సీనియర్ గోఫస్ట్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించింది.



## ఆర్‌బిఐ ద్రవ్యపరపతి సమీక్ష షురూ

**న్యూఢిల్లీ, జూన్ 6:** రిజర్వ్ బ్యాంకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ద్రవ్యపరపతి సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ క్రమంలో జూన్ 6 నుంచి మూడు రోజుల పాటు సమావేశం జరుగుతోంది. అయితే రేట్లపై కీలక ప్రకటన మాత్రం చివరి రోజున ఉంటుంది. నిపుణుల అంచనా ప్రకారం రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఈ సారి యధాతథ స్థితిని కొనసాగించవచ్చని తెలుస్తోంది. ఇలాంటి నిర్ణయం ద్వారా ఆర్‌బిఐ ద్రవ్యోల్బణంపై ప్రధానంగా దృష్టి కొనసాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. రేట్ల తగ్గింపుకు మరింత కాలం ప్రజలు వేచి ఉండాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఒకవేళ రిజర్వ్ బ్యాంకు తన ఎంపిసి సమావేశంలో వడ్డీరేట్లను పెంచకుండా ఇప్పుడు ఉన్న స్థితిని కొనసాగిస్తే హోమ్ లోన్స్, కార్ లోన్స్, పర్సనల్ లోన్స్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఇప్పటికే పెరిగిన ఇఎంఐల భారంతో సతమతమవుతున్న అనేక మంది రుణగ్రహీతలకు ఇది కచ్చితంగా పెద్ద ఉపశమనాన్ని అందించే అంశంగా చెప్పుకోవచ్చు. దేశ జిడిపి గణాంకాలు, జిఎస్‌టి వసూళ్లు, తయారీ రంగం పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తరుగుదల వంటి కీలక అంశాలను రిజర్వ్‌బ్యాంకు సభ్యులు మంగళవారం నుంచి ప్రారంభయ్యే సమావేశాల్లో ఎంత మేరకు పరిగణనలోకి తీసుకుంటారనే దానిపై మార్కెట్లుఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



# వాణిజ్యం


## ఆదిత్య బిర్లా నుంచి 'నవల జ్యుయెల్స్'!

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఇండియాలో బంగారం అంటే ఇష్టం లేనివారు ఉండరు. అందుకే గోల్డ్ వ్యాపారంలోకి చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపార దిగ్గజాల వరకు అనేక సంస్థలు అడుగు పెట్టాయి. ఈ క్రమంలో తాజాగా ఆదిత్య బిర్లా గ్రూప్ కూడా బ్రాండెడ్ జ్యుయెల్లరీ రిటైల్ వ్యాపారంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం బిర్లాలు దాదాపు రూ.5వేల కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఇందుకోసం ప్రత్యేక రిటైల్ స్టోర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే టాటాలు, అంబానీలు పసిడి వ్యాపారంలోకి ప్రవేశించిన సంగతి విదితమే. ఇందుకోసం కంపెనీ 'నవల జ్యుయెల్స్' పేరుతో కొత్త వ్యాపారాన్ని ప్రారంభిస్తోంది. ప్రత్యేకమైన డిజైన్-లీడ్, బెస్పోక్, అధిక-నాణ్యత ఆభరణాలు, బలమైన ప్రాంతీయ టచ్ ద్వారా కస్టమర్ అనుభవాన్ని మార్చడమే ఈ వెంచర్ లక్ష్యమని కంపెనీ స్పష్టం చేసింది. తాము చేస్తున్న ఈ ప్రయత్నం వ్యూహాత్మక పోర్ట్‌ఫోలియో ఎంపికలో భాగమని ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా వెల్లడించారు. ఇది కొత్త గ్రోత్ ఇంజిన్‌లలోకి ప్రవేశించడానికి, తమ ఉనికిని విస్తరించడానికి దోహద పడుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాపార విభాగంలో టాటా గ్రూప్ తనిష్క్, అంబానీలు రిలయన్స్ జ్యుయెల్లర్స్ పేరుతో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. భారతదేశంలో ఆభరణాల మార్కెట్ 2025నాటికి సుమారు 90 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. అలాగే రత్నాలు, ఆభరణాల మార్కెట్‌దేశ జిడిపికి దాదాపు 7శాతం కాంట్రిబ్యూచ్‌చేస్తోంది. ప్రస్తుతం బిర్లా గ్రూప్ లోహాల నుంచి ఫ్యాషన్ రిటైల్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం స్తబ్దుగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఇంట్రాడేలో భారీనష్టాలతో కనిష్టాలను నమోదు చేశాయి. చివరి అరగంటలో కొనుగోళ్ల అండ లభించినప్పటికీ, బలమైన లాభాలను మాత్రం నమోదుచేయలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.41 పాయింట్ల పెరిగి 62,792.88 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 5.15 పాయింట్ల లాభపడి 18,599.00పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇకియో లైటింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఇష్యూలో ఉన్న షేర్లన్నీ తొలిరోజే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మధ్యాహ్నం 3గంటల సమయానికి రిటైల్ పోర్షన్‌లో 1.2రెట్లస్పందన లభించింది. శ్యామ్ మెటాలిక్స్ మేనెల విక్రయాలు 45 శాతం పుంజుకున్నాయి. దీంతో కంపెనీ షేరు ధర 5.89 శాతం పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.